
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 80, పేజీలు : 10+4 వెల : 6.50


అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శిగా పళనిసామికి ఇసి గుర్తింపు 5లో

ప్రపంచానికి బుద్ధుని బోధనలే మార్గదర్శకం: ప్రధాని

# మెరుగైన అంగన్‌వాడీ కేంద్రాలు

## ● చిన్నారుల భవిష్యత్తుకు దిక్సూచులుగా రూపకల్పన ● ఈ స్కూళ్లనుంచే వారి విద్యకు పునాది ● ప్రతి కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ ఎక్విప్‌మెంట్: సిఎం జగన్



**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామన్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు.సుమారు 45వేల అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతాక్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తి స్థాయి సిబ్బంది కావాలన్నారు.ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పోస్టులను భర్తీ చేయాలన్నారు. మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సిఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచి పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు.వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు ప్లే స్కూళ్లలో చదివే స్టూడెంట్స్ కన్నా మంచి అవగాహన కలిగి వుండాలన్నారు.వారికి తదనుగుణంగా పాఠ్యంశాలు అందుబాటులో ఉంచాలన్నారు.అంగన్‌వాడీలపై అధికారుల, ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పర్యవేక్షణ అనగానే పెత్తనం కాదని,ఆ కేంద్రాల్లో ఎటువంటి అవసరతలు ఉన్నాయో గుర్తించాలన్నారు.ఏయే సదుపాయాలు ఉన్నాయి?, కల్పించాల్సినవి ఏమిటీ? అన్న దానిపై గ్రామ సచివాలయాల ద్వారా సమాచారం తెప్పించుకోవాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు, ఫర్నిచర్, టాయిలెట్లు ఇలాంటి సౌకర్యంపై సమాచారం తెప్పించుకోవాలన్నారు. కీలకంగా మంచినీటి అవసరతలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు.వాటిని తనకు నివేదికగా పంపాలన్నారు.పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించే పరికరాలను అంగన్‌వాడీల్లో ఉంచుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రోత్‌మానిటరింగ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖలో పనితీరుపై పర్యవేక్షణ అవసరమన్నారు.పిల్లల్లో,బాలింతలు, చూలింతల్లో, ఇతర గ్రామీణ శ్రామిక స్త్రీలల్లో విరివిగా ఉండే రక్తహీనత సమస్యను పూర్తిగా నియంత్రించే దిశలో చర్యలుండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్య ≫2



మంత్రివర్గ ఉపసంఘం భేటీలో మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి

# భూ హక్కు పరిరక్షణ 2వేల గ్రామాల్లో పూర్తి

## మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష

పాల్గొన్న మంత్రులు ధర్మాన, బొత్స, పెద్దిరెడ్డి

ఏ రాష్ట్రంలోనూ ఇంత భారీగా భూసర్వే చేపట్టలేదన్న మంత్రులు

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్న శాశ్వత భూ హక్కు పరిరక్షణ మొదటిదశ కార్యక్రమం రెండువేల గ్రామాల్లో పూర్తి కావొచ్చింది.ఈ గ్రామాల్లో సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా మే నెలల్లో హక్కుదారులకు సంబంధిత పత్రాలను అందిస్తారు.జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్షణ అమలుపై మంత్రివర్గ ఉప సంఘం (కేబినేట్ సబ్ కమిటీ) ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ కమిటీలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు,బొత్స సత్యనారాయణ,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సభ్యులుగా ఉన్నారు. సచివాలయంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై ఏర్పాటైన ఈ కమిటీ గురువారం సమావేశమైంది.మంత్రులతో పాటు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు అజేయ్‌కల్లం ఈ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన ఉన్నత ≫2



# ఆర్మీ ట్రక్కుపై గ్రెనేడ్ దాడి

## మంటల్లో చిక్కుకొని ఐదుగురు సైనికులు మృతి

పూంఛ్‌లో ఉగ్ర కుట్ర

**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో హైవేపై వెళుతున్న మిలిటరీ వాహనంపై ఉగ్రవాదులు దాడులుచేయడంతో ఐదుగురు సైనికులు చనిపోయారు. ఉగ్రవాదులు గ్రేనేడ్లువిసిరి వాహనాన్ని దగ్ధంచేయడం వల్లనే ఐదుగురు సైనికులు చనిపోయినట్లు ఆర్మీ అధికారులు చెపుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భీంబర్‌గాలి ప్రాంతంలో ఈ గ్రేనేడ్లు విసిరారని, వెను వెంటనే ఆర్మీట్రక్కు మంటల్లో చిక్కుకున్నది. ఈ మంటల్లోనే ఐదుగురు సైనికులు చనిపోయినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు తెలిపారు. గుర్తుతెలీని మిలిటెంట్లు ఆర్మీవాహనాన్ని దగ్ధంచేసారని, భారీ వర్షం సాకుగా తీసుకుని తక్కువస్థాయిలో వాతావరణం కనిపిస్తున్నందున ఇదే అదునుగా ఉగ్ర మూకలు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. ఉగ్రవాదులు గ్రేనేడ్లు విసరడంవల్లనే ఆర్మీట్రక్కు మంటల్లో దగ్ధం అయిం ≫2

# అధికారంలోకి రాగానే వెలిగొండ పూర్తి చేస్తా



## మార్కాపురం జిల్లా ఇచ్చి పశ్చిమప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతా: టిడిపి అధినేత చంద్రబాబు

**ఒంగోలు, ఏప్రిల్ 20, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధికారంలోకి రాగానే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కరువును పారద్రోలి సస్యశ్యామలం చేస్తామని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. ఎస్‌వీకేపీ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పశ్చిమ ప్రాంత ప్రజలు కరువుకాటకాలతో అల్లాడిపోతున్నారని అటవీశాఖ అనుమతి తీసుకువచ్చి 1996లో వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో 95శాతం పనులు పూర్తయ్యాయని, ఆతరువాతవచ్చినప్రభుత్వాలు వెలుగొండను పట్టించుకోలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్న వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్ల గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఓట్లు దండుకుని హామీ ఇచ్చిన వెలుగొండ ప్రాజెక్టును గాలికొదిలేశారని అన్నారు. ప్రాజెక్టును పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వమని, తాను అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు నీరిచ్చి శాశ్వితంగా కరువు పారద్రోలతామన్నారు. గుక్కెడుమంచినీటి కోసం అల్లాడిపోతున్న పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరప్రదాయిని అని అన్నారు.

నీటిసౌకర్యంఉంటే పరిశ్రమలు వస్తాయని, తద్వారా ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా సంపన్నులు కాగలరని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని ఇక్కడ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం తన కర్తవ్యంగా భావిస్తున్నానని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరుపుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, పశ్చిమప్రాంత ప్రజల రుణం తీర్చుకోలేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. తన హయాంలో 64వేల కోట్లతో 25ప్రాజెక్టులు పూర్తి చేయడం వల్ల ఆంధ్రరాష్ట్రం కొంతమేరకు తాగునీటిసౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. సైకో జగన్‌మోహన్‌రెడ్డి పిచ్చోడిచేతిలో రాయిమాదిరిగా ఉందని, ఆ రాయిని ఎటువిసురుతాడో తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. నాలుగేళ్లుగా రాజధాని మూడు ముక్కలాటతో సరిపెట్టాడని, రాజధాని లేకపోవడం సిగ్గుచేటనిఅన్నారు. తనహయాంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవడం జరిగిందని, పిక్క శంకరయ్య పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పిక్కశంకరయ్యను చిత్తుచిత్తుగా ఓడించి శాశ్వితంగా ఇడుపులపాయకు పంపడం ఖాయమని అన్నారు. బోగాపురం, బందర్ ఏయిర్ ఫోర్టులకు తాను శంకుస్థాపన చేస్తే తిరిగి వాటికి మళ్లీశంకుస్తాపన చేస్తూ ప్రజలను ≫2



సిఎం జగన్‌తో భేటీ అయిన ఉద్యోగ సంఘాల నాయకులు

# డిఎ బకాయిలపై ఈ నెలలోనే జీవో

## ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం జగన్ హామీ


**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల డిఎ బకాయిలపై ఏప్రిల్ నెలలోనే జీవో జారీచేస్తామని సిఎం జగన్ హామీఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ఈ విషయం స్పష్టం చేసారు.ఉద్యోగుల సమస్యలను విన్నవించి పరిష్కరించే దిశలో చర్యలను తీసుకోవాలని సిఎం జగన్ కలుసుకుని అభ్యర్థించామన్నారు. పెండింగ్ డిఎలు విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఉద్యోగుల సాధారణ బదిలీలకు కుడా అనుమతించాలని కోరామని తెలిపారు,ఇప్పటికే ప్రొబేషన్ పూర్తి చేసుకున్న గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు ఇవ్వాల్సింది గా విజప్తి చేసినట్లు స్పష్టం చేసారు. ≫2



# రాహుల్‌కు మరో షాక్

## పరువు నష్టం కేసులో స్టే పిటిషన్ కొట్టివేత

**గాంధీనగర్, ఏప్రిల్ 20:** గుజరాత్ కోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఎదురుదెబ్బ తగిలింది. పరువు నష్టం కేసులో తనకు విధించిన శిక్షను నిలిపివేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సూరత్ సెషన్స్ గురువారం కోర్టు కొట్టివేసింది. దీంతో ఇదే కేసులో రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించనున్నారు. కాగా 2019 కర్ణాటక ఎన్నికలసమయంలో ప్రధాని మోడీ ఇంటిపేరుపైవివాదాస్పద వ్యాఖ్యలు ≫2



# ఒక్క రోజులో 12 వేలు పైగా కొత్త కేసులు

## మరో 40 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** దేశంలో కరోనా కొత్త కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 12,591 మందికి కరోనాసోకినట్లు తేలింది. ఎనిమిదినెలల నాటి గరిష్టస్థాయిలో కేసులు నమోదయ్యాయి. దీనితో కరోనా క్రియాశీలకేసులు 65,286కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది. మరణాలుకూడా 40వరకూ నమోదయ్యాయి. అత్యధికంగా 11 మంది కేరళలో చనిపోయారు. దీనితో మరణాల సంఖ్యకూడా 5,31,230కి పెరిగాయి. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు 4.48 కోట్లకు పెరిగినట్లు ఆరోగ్య ≫2



# పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

## కోర్ అలాన్ తరహాలో 16వ ప్రయోగం

ఇది పరిశోధనాత్మక ఉపయోగ రాకెట్ ప్రయోగం

నేటి మధ్యాహ్నం నుంచి కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రాకెట్ల అనుసంధానంలో సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియ ప్రారంభించిన తర్వాత తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం ఇందుకు వేదికయ్యింది. షార్‌లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ నెల 22న మధ్యాహ్నం 2.19 గంటలకు పిఎస్‌ఎల్‌వి సి-55 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.49 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభించనున్నారు. గురువారం షార్‌లో లాంచ్ రిహార్సల్స్ వంటివి విజయవంతంగా పూర్తి చేశారు. సింగపూర్ ఉపగ్రహాల ప్రయోగం కారణంగా ఆ దేశానికి చెందిన శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు షార్‌లో ఉండి ఈ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. శ్రీహరికోట నుంచి పదేపదే రాకెట్లు ప్రయోగించుకోవడానికి సమాంతర ఇంటిగ్రేషన్ ప్రక్రియను ప్రస్తుతం మొదలుపెట్టారు.

మునుపటి ప్రయోగాల మాదిరి కాకుండా పిఎస్ఎల్వి రాకెట్‌లోని వివిధ దశలను అనుసంధానం చేసి ఏకీకృతం చేయడానికి ఉపయోగించిన ప్యారలల్ ఇంటిగ్రేషన్ ప్రాసెస్ పిఎస్‌ఎల్‌వి సి-55 నుంచే కొనసాగుతోంది. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి అనే నూతన అనుసంధాన భవనాన్ని షార్‌లో నిర్మించారు. అక్కడ రాకెట్‌లోని మొదటి మరియు రెండవ దశలను అనుసంధానం చేశారు. గతంలో ఈరాకెట్‌లోని నాలుగు ≫2

# హాత్యా! గుండెపోటా?

## వివేకా హత్యకేసును గుండెపోటుగా చిత్రించిందెవరని ప్రశ్నించిన సిబిఐ

అవినాష్‌రెడ్డిని మళ్లీ 8 గంటలపాటు ప్రశ్నించిన అధికారులు

అతడికి ముందస్తు బెయిలు వద్దంటూ 'సుప్రీం'ను ఆశ్రయించిన సునీత

కొనసాగిన భాస్కరరెడ్డి, ఉదయ్ రెడ్డి విచారణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఏప్రిల్20:** వివేకానందరెడ్డి హత్యకేసును గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరు అంటూ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని గురువారంనాడు సిబిఐ 8 గంటల పాటు విచారించినట్లు సమాచారం.సిబిఐ అధికారులు హైదరాబాద్‌లో అవినాశ్‌రెడ్డిని రెండు రోజు కూడా విచారించారు. ఎంపీ నుంచి ఏయే విషయాలు రాబట్టాలన్న దానిపై సిబిఐ అధికారులు ఇప్పటికే ప్రశ్నావళిని రూపొందించుకున్నారు. బుధవారం కొన్ని ప్రశ్నలు అడగ్గా, గురువారం వాటికి కొనసాగింపుగా మరిన్ని ప్రశ్నలు సంధించింది. అందులో వివేకా హత్య కేసును గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరు అనే ప్రశ్నను ప్రధానంగా సంధించినట్లు తెలుస్తోంది. ఓవైపు సిబిఐ కస్టడీలో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి విచారణ... మరోవైపు దస్తగిరిని అప్రూవర్‌గా అనుమతించొద్దని సహ నిందితులు... ఎర్రగంగిరెడ్డి బెయిల్ పిటీషన్ రద్దుపై సిబిఐ దాఖలు చేసిన పిటీషన్లపై తెలంగాణ హైకోర్టులో ఇరు వర్గాల వాదన... ఇంకో వైపు అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైఎస్ వివేకానంద కూతురు సునీత... ఇలా వివేకా హత్యకేసులో అనుహ్య పరిణామాలు గురువారం మరింత వేగంగా చోటు చేసుకున్నాయి. వివేకా హత్య కేసును త్వరగా ముగించాలన్న సిబిఐ సిట్... తనదైన శైలిలో దూకుడు ప్రదర్శిస్తోంది. దస్తగిరిని అప్రూవర్‌గా మార్చవద్దని భాస్కర్‌రెడ్డి,కృష్ణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. పిటీషన్‌పై విచారణ జూన్ మూడోవారానికి వాయిదావేసిన న్యాయ మూర్తి.... కౌంటర్ దాఖలుచేయాలని దస్తగిరికి నోటీ సులు ఇచ్చింది. ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలన్న సిబిఐ పిటీషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు ఈనెల 25కి వాయిదా వేసింది. వివేకా హత్య కేసులో గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ పిటీషన్ దాఖలు చేయగా, సిబిఐ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నాగేంద్ర,అనిల్ వాదనలు వినిపించారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టును కోరిన సిబిఐ... వివేకా హత్య కేసులో గంగిరెడ్డి కీలకం అని తెలిపింది. హత్యకు కుట్ర చేయడంతో పాటు హత మార్చడంలో గంగిరెడ్డిది కీలక పాత్ర అని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ చార్జిషీట్ వేయనందునే గంగిరెడ్డికి బెయిల్ వచ్చిందని సిబిఐ తరఫు న్యాయవాదులు వాదించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని కోర్టును కోరారు. హత్య వెనుక దాగి ఉన్న భారీ కుట్రను ఛేదించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇక... గంగిరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడు తన వాదనలు వినిపిస్తూ అన్నీ పరిశీలించాకే ఏపి హైకోర్టు బెయిల్ రద్దుకు నిరాకరించిందని అన్నారు. సాక్షులను ప్రభావితంచేసే అవకాశాలు ఉన్నాయన్న అనుమానంతో బయిల్ రద్దు చేయడం తగదని అన్నారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు ≫2



గురువారం న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ బౌద్ధ సమ్మేళనంలో ఆచార్యులకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# 2వేల గ్రామాల్లో పూర్తి

>> స్థాయి సమీక్షలో దేశంలో ఏ రాష్ట్రంలో కుడా ఇంత పెద్దస్థాయిలో సర్వే చేపట్టడం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. సిఎం జగన్ ఆదేశాలకు తమ ప్రభుత్వం ఈ పథకానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎవ్వరు టాంపర్ చేయలేని విధంగా పత్రాలు అందిస్తున్నామన్నారు.ఇది ఇప్పటి వారికే కాకుండా భవిష్యత్తు తరాల వారికి కుడా చాలా ఉపయోగపడుతుందన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలమేరకు సర్వే ప్రక్రియను పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జాప్యానికి తావులేకుండా కావాల్సిన సాంకేతిక పరికరాలు తెప్పించుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.రెవెన్యూ శాఖ పరిధిలో తొలి దశలో చేపట్టిన 2000 గ్రామాల సర్వే ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే చాలా వరకు పత్రాల పంపిణీ జరుగుతోందని అధికారులు వివరించారు.మే 20 నాటికి సర్వే రాళ్లు వేసే పనితో పాటు అన్ని రకాలు సర్వే ప్రక్రియ పూర్తిచేయాలని మంత్రులు ఆదేశించారు.సర్వే పూర్తయిన తరువాత సరిహద్దుల వద్ద వేసేందుకు 31 లక్షల సర్వే రాళ్ళను సిద్ధం చేసామన్నారు. తరువాత జరిగే సర్వేకి రాళ్ల కొరత లేకుండా జాగ్రత్తలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైనంతమేర రోవర్లును ఆర్డర్‌చేయాలని సూచించారు. దీనివల్ల అనుకున్న సమయానికే సర్వే ప్రకియ పూర్తయ్యే విధంగా చర్యలుండాలన్నారు..భూహక్కుదారుల తరతరాలు పాటు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఈ పథకం సహకరిస్తుందన్నారు.

## వివేకా హత్యకేసులో అప్రూవర్
# దస్తగిరికి భద్రత పెంపు

**కడప, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో :** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరికి భద్రత పెంచారు. ప్రస్తుతం ఉన్న వన్ ప్లస్ టూ భద్రత స్థానంలో వన్ ప్లస్ ఫైవ్ రక్షణ కల్పించారు. తనకు ప్రాణహాని ఉందని దస్తగిరి బుధవారం ఎస్పీ అన్బురాజన్‌ను కలసి భద్రత పెంచాలని కోరారు. ఇందుకు స్పందించిన పోలీసు యంత్రాంగం దస్తగిరికి భద్రత పెంచారు. కడప ఎంపి వై.ఎస్.అవినాష్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ ఇటీవల మీడియా ఎదుట చెప్పడంతో పాటు భద్రత పెంచాలని అటు సిబిఐని ఇటు జిల్లా ఎస్పీని కోరిన నేపథ్యంలో దస్తగిరికి అదనపు భద్రత కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకొంది. సిఎం, ఎంపిపై ఆరోపణలు చేయడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# మెరుగైన అంగన్‌వాడీ కేంద్రాలు

>> క్రమం జరగాలన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్ధవంతమైన ఎస్‌ఓపీ రూపొందించాలని సిఎం జగన్ ఆదేశించారు.పెన్షన్లు ఎంత పకడ్బందిగా పంపిణీ చేస్తున్నామో,సంపూర్ణ పోషణ్ పంపిణీ కుడా అంతే సమర్ధవంతంగా చేయాలన్నారు.క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తూ అక్కడి పరిస్థితులను మెరుగుపర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మెరుగైన పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. కేంద్రాల పనితీరుపై వారికి ఒక అవగాహన ఉండాలన్నారు.పనితీరుపై కచ్చితమైన పర్యవేక్షణ, అక్కడి పిల్లలు ఎలా స్పందిస్తున్నారనే అంశాలపై దృష్టిని పెట్టాలన్నారు. సూపర్‌వైజర్లుపైన కుడా పర్యవేక్షణ అవసరమన్నారు. అధికారులు వారి పనివిధానం, ప్రగతిపై ఆరా తీయడంతో పాటుగా,అంగన్‌వాడీలపై నివేదికలు తెప్పించుకోవాలన్నారు. అంగన్‌వాడీల్లో నాడు,నేడు పనులు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి కావాలన్నారు. బాల్య వివాహాలను పూర్తి స్థాయిలో నియంత్రించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత,నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించేస్థితిలో పటిష్టంగా ఉంటాయన్నారు. అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకితభావంతో వ్యవహరించాలన్నారు.రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా 47,287 అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనసం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారుఅంగన్‌వాడీల్లో కొత్తగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో నాణ్యత,పౌష్టికతల విషయంలో కచ్చితంగాఉండాలని సిఎం జగన్ అధికారులకుఆదేశించారు.ఈ సమావేశంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాకిరణ్, మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ కమిషనర్(మౌలిక సదుపాయాలు) కాటమనేని భాస్కర్ ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ లిమిటెడ విసి అండ్ ఎండీ వీరపాండియన్, ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ ఎండీ అహమ్మద్‌బాబు,మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం.విజయ సునీత ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రెనేడ్ దాడి

>> దని ఆర్మీ ఉత్తరకమాండ్ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదలచేసింది.
రాష్ట్రీయ రైఫిల్స్‌దళానికి చెందిన ఐదుగురు సిబ్బంది ఉగ్రవాదుల ఏరివేతకు నియమితులైన దళంలో ఉన్న సభ్యులు స్పాట్‌లోనే చనిపోయారని ఆర్మీ ప్రకటించింది. మరోసైనికుడు తీవ్ర గాయాలతో బయటపడ్డాడని, వెనువెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలుచేపట్టారు. పూంచ్‌లో జరిగిన ఈ ఘోర దుశ్చర్యలో భారత సైనికులు దుర్మరణం పాలుకావడం దురదృష్ట కరమని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్‌లు ప్రస్తుతం అక్కడి పరిస్థితిపై సమీక్షనిర్వహించారు.

## ఈ నెలలోనే జీవో

>> సాధారణ బదిలీల్లో భాగంగా గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులకు కుడా అవకాశం కల్పిస్తామని సీఎం జగన్ వాగ్దానం చేసారన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలరీతిలో స్పందించిన ముఖ్యమంత్రికి వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 183265
2nd Prize Rs.7000/- 89025
3rd Prize Rs.3500/-
13616 29084 37571 54412 55245
61533 67419 80201 91876 92893
4th Prize Rs.200/-
0512 0746 0942 1463 2934 4911 5241
7436 8300 9005
5th Prize Rs.100/-
0211 2064 3741 4231 4858 6058 6325
7349 8058 8271
6th Prize Rs.50/-
0024 2050 3264 4501 5969 7689 9471
0350 2163 3294 4531 6098 7852 9529
0565 2208 3382 4572 6153 8006 9554
0813 2236 3421 4809 6270 8055 9649
0814 2317 3471 4841 6285 8111 9651
0835 2543 3516 5062 6300 8228 9817
1187 2560 3620 5084 6472 8295 9821
1284 2697 3780 5151 6730 8337 9854
1361 2767 3914 5153 6837 8634 9943
1414 2786 3947 5191 6862 8685 9997
1422 2791 4100 5352 6942 8980
1620 2833 4109 5366 7064 9108
1670 2912 4317 5393 7210 9120
1762 3054 4319 5537 7405 9157
1847 3185 4337 5808 7530 9296

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 554454
2nd Prize Rs.7000/- 59805
3rd Prize Rs.3500/-
09581 11974 27856 33963 51115
72234 75627 92280 94259 99922
4th Prize Rs.200/-
0465 0509 0518 1177 2833 2917 2986
3435 4707 5720
5th Prize Rs.100/-
0634 0905 2087 2944 4889 4893 5914
7287 7790 8854
6th Prize Rs.50/-
0914 2877 4364 5143 6224 7653 9083
0928 2905 4431 5263 6276 7678 9087
1108 3021 4556 5318 6335 7691 9161
1579 3037 4562 5323 6369 7743 9340
1599 3085 4639 5337 6627 8038 9597
1954 3135 4788 5381 6746 8079 9712
2276 3201 4792 5406 6850 8084 9757
2343 3226 4925 5694 6866 8130 9820
2348 3322 4934 5945 7014 8622 9951
2403 3374 4941 5986 7040 8644 9961
2441 3730 4982 6026 7151 8737
2563 3782 5021 6030 7325 8764
2564 3813 5087 6122 7466 8945
2640 4222 5107 6141 7503 9016
2809 4226 5124 6180 7574 9068

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:20/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 721396
2nd Prize Rs.7000/- 04015
3rd Prize Rs.3500/-
06633 19070 54767 54983 62249
64111 64378 65693 93745 99011
4th Prize Rs.200/-
1566 2944 4041 5858 6724 7012 7056
7411 8007 9439
5th Prize Rs.100/-
0475 1220 1757 3203 4768 5031 5569
6266 7134 8232
6th Prize Rs.50/-
0031 2186 3706 4618 6238 7391 8911
0068 2212 3894 4863 6254 7400 8926
0193 2335 3968 5082 6317 7424 9019
0237 2345 3980 5140 6359 7438 9219
0312 2366 3981 5259 6397 7474 9221
0464 2506 4005 5526 6557 7813 9343
0565 2648 4120 5535 6630 7900 9398
0622 2831 4121 5609 6719 8021 9516
1224 2935 4200 5774 6869 8205 9541
1299 2972 4363 5779 6872 8222 9884
1327 3216 4387 5820 7067 8664
1376 3443 4422 5879 7085 8685
1989 3451 4450 6014 7100 8698
2118 3595 4600 6052 7137 8763
2151 3606 4617 6211 7150 8811

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 239249
2nd Prize Rs.7000/- 00207
3rd Prize Rs.3500/-
07281 31432 42562 46790 50209
50610 85853 89536 91107 97961
4th Prize Rs.200/-
0332 1243 2179 2199 3668 3746 5596
6268 6764 7436
5th Prize Rs.100/-
0119 0196 0541 0821 2620 2691 3144
4073 5763 6913
6th Prize Rs.50/-
0045 1274 2342 3707 5191 7356 9076
0189 1284 2359 3708 5195 7679 9138
0327 1418 2535 3725 5256 7927 9368
0399 1421 2629 3750 5471 7940 9477
0594 1547 2731 3908 6197 8008 9478
0608 1612 2917 4015 6214 8107 9800
0652 1686 2995 4182 6237 8193 9866
0657 1691 3034 4226 6455 8207 9893
0662 1809 3049 4324 6486 8219 9952
0743 1941 3170 4927 6527 8351 9954
0829 2020 3202 5005 6634 8557
0866 2021 3350 5088 6747 8743
0916 2070 3389 5175 6757 8860
1028 2225 3610 5180 7284 8902
1053 2334 3662 5183 7299 9029

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 596942
2nd Prize Rs.7000/- 65237
3rd Prize Rs.3500/-
05011 08023 20332 29784 30049
43551 47632 49625 63974 76582
4th Prize Rs.200/-
0518 0623 2603 2720 5063 5098 6883
7561 8156 9830
5th Prize Rs.100/-
0145 2903 3301 3405 3871 5340 6376
6849 7537 9352
6th Prize Rs.50/-
0001 2277 3253 5037 6059 7364 9032
0025 2365 3256 5046 6115 7424 9059
0252 2447 3292 5148 6263 7437 9389
0530 2500 3304 5186 6280 7659 9396
0685 2537 3356 5212 6327 7795 9464
0758 2613 3414 5288 6332 7933 9467
1079 2656 3422 5292 6407 8045 9538
1097 2832 3469 5335 6608 8180 9687
1228 2921 3729 5404 6880 8287 9846
1240 3008 4143 5720 6910 8499 9973
1261 3055 4159 5872 6972 8655
1798 3121 4282 5907 7021 8659
2083 3135 4824 5983 7111 8872
2188 3138 4840 5991 7286 8873
2261 3220 4937 6048 7354 9008

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 629583
2nd Prize Rs.7000/- 59541
3rd Prize Rs.3500/-
03040 15202 18018 32312 38008
46158 48959 68205 69106 76067
4th Prize Rs.200/-
0038 0293 0530 1325 4819 5468 7586
8695 9732 9992
5th Prize Rs.100/-
0935 1317 1398 1868 2873 4888 9593
9651 9800 9834
6th Prize Rs.50/-
0301 1730 3144 4570 5856 7048 8891
0349 1751 3183 4574 5960 7050 8916
0378 1756 3583 4588 5975 7195 8917
0662 1833 3723 4635 6009 7226 8930
0772 1882 3752 4748 6022 7459 8935
0834 2051 3777 4902 6068 7559 9221
1047 2126 3969 4988 6204 7649 9620
1181 2137 3988 5134 6209 7663 9752
1297 2389 4062 5184 6517 7689 9901
1323 2406 4281 5467 6618 7755 9994
1340 2626 4293 5478 6701 7986
1440 2639 4354 5540 6718 8049
1447 2660 4428 5650 6828 8374
1458 2922 4452 5658 6842 8670
1546 2961 4548 5661 6895 8677

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 954110
2nd Prize Rs.7000/- 44913
3rd Prize Rs.3500/-
06911 38443 42910 47794 64772
67329 67572 71432 86523 87773
4th Prize Rs.200/-
0147 0853 2145 3602 5602 5980 6864
7783 7996 8613
5th Prize Rs.100/-
0973 3451 4179 5243 5716 6817 7178
7368 7871 9127
6th Prize Rs.50/-
0076 1504 3034 4327 6333 7334 9024
0222 1538 3447 4359 6372 7478 9033
0231 1717 3526 4540 6385 7508 9465
0263 1803 3622 4763 6435 7597 9493
0316 2090 3660 4890 6649 7631 9554
0497 2269 3662 5010 6719 7695 9593
0500 2327 3724 5465 6761 7749 9634
0580 2405 3794 5539 6875 7760 9643
0658 2438 3880 5678 7040 7775 9663
0804 2451 3910 5715 7052 7916 9879
0905 2482 4068 5813 7125 8036
0916 2774 4111 5899 7137 8308
1106 2775 4176 6016 7227 8322
1231 2819 4227 6069 7246 8632
1384 2902 4301 6195 7290 8969

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 234713
2nd Prize Rs.7000/- 26343
3rd Prize Rs.3500/-
09460 15692 24887 35092 41709
52823 62695 65542 75243 83477
4th Prize Rs.200/-
0553 1263 1296 1994 2370 2634 5253
6822 8913 8944
5th Prize Rs.100/-
1603 2240 2774 3522 4073 6599 7463
8858 9830 9905
6th Prize Rs.50/-
0077 1405 2694 4878 6220 7721 9002
0081 1425 2866 4992 6258 7890 9428
0168 1449 2935 5034 6353 7938 9471
0627 1467 3032 5048 6442 7975 9472
0651 1831 3209 5124 6593 8160 9520
0728 2297 3385 5130 6725 8217 9588
0730 2302 3419 5397 7000 8297 9682
0817 2373 3599 5665 7077 8330 9758
0943 2432 3815 5734 7150 8390 9908
0944 2499 4080 5766 7166 8453 9914
1038 2534 4103 5825 7274 8595
1043 2588 4189 5851 7319 8733
1156 2602 4322 5979 7322 8790
1273 2654 4621 5981 7355 8892
1388 2692 4681 6038 7611 8932

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 463819
2nd Prize Rs.7000/- 54310
3rd Prize Rs.3500/-
07974 12630 15736 27445 27668
54894 57679 60630 65366 74866
4th Prize Rs.200/-
0287 0722 3984 5511 5914 6346 7267
7292 8255 9847
5th Prize Rs.100/-
1271 1666 2472 4002 5522 6198 6265
6391 7866 9226
6th Prize Rs.50/-
0007 0647 1818 3810 5952 7645 8787
0114 0688 1882 3890 6380 7680 9004
0222 0912 2081 4005 6510 7790 9289
0224 0928 2194 4027 6539 7799 9347
0285 1001 2253 4098 6566 7975 9488
0288 1073 2349 4185 6626 7982 9507
0295 1125 2506 4605 6707 8009 9524
0358 1379 2623 4842 6720 8083 9600
0457 1402 2770 4904 6977 8115 9644
0460 1446 2800 5004 6981 8325 9820
0499 1542 2915 5133 7360 8410
0571 1559 3101 5251 7375 8495
0580 1637 3117 5347 7386 8596
0615 1695 3622 5708 7530 8644
0618 1784 3633 5737 7568 8758

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 542754
2nd Prize Rs.7000/- 63795
3rd Prize Rs.3500/-
29079 42905 46889 52241 57871
58869 61908 72477 99590 99698
4th Prize Rs.200/-
0969 1144 1571 1808 1855 2327 2972
3774 7434 8719
5th Prize Rs.100/-
0408 1230 2275 2960 3389 5066 6175
8304 8445 9198
6th Prize Rs.50/-
0088 2043 3371 4753 6466 7541 8906
0353 2106 3505 4885 6608 7554 9247
0459 2269 3725 5005 6641 7608 9391
0574 2450 3777 5026 6772 7767 9496
0698 2455 3860 5029 6807 7796 9510
0715 2604 3878 5084 6808 7805 9616
0721 2681 3929 5088 6874 7950 9737
0936 2758 4189 5093 6917 7991 9780
1023 2802 4329 5111 7010 8016 9832
1385 2869 4469 5668 7209 8055 9947
1493 2876 4483 5831 7372 8104
1508 2930 4535 5845 7392 8137
1812 3076 4547 5936 7405 8162
1873 3119 4627 6171 7417 8376
1947 3261 4678 6296 7471 8591

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 913448
2nd Prize Rs.7000/- 46839
3rd Prize Rs.3500/-
13309 13787 24632 35845 46135
57563 68410 79906 81749 92210
4th Prize Rs.200/-
0572 1652 2090 3468 4259 4488 4618
6443 8362 9972
5th Prize Rs.100/-
0336 0654 1437 1524 2693 5416 5539
6112 7469 9893
6th Prize Rs.50/-
0004 1822 3675 5248 7364 8015 9274
0789 1897 4020 5355 7374 8066 9358
0968 2006 4124 5611 7399 8161 9422
1040 2384 4129 5728 7439 8256 9645
1186 2615 4156 5818 7517 8325 9675
1290 2633 4215 5912 7656 8391 9703
1332 2733 4400 5931 7691 8411 9835
1356 2845 4433 6203 7695 8494 9880
1408 2875 4598 6213 7762 8631 9936
1433 2941 4678 6449 7764 8837 9982
1551 3012 4679 6484 7776 8843
1614 3062 4828 6667 7809 8970
1730 3108 4939 6705 7888 9037
1787 3244 4993 7047 7985 9085
1794 3385 5001 7137 7991 9246

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 389386
2nd Prize Rs.7000/- 91543
3rd Prize Rs.3500/-
12383 23210 23746 34288 45978
56611 67705 78192 78717 89841
4th Prize Rs.200/-
1974 2319 2915 4568 5501 5712 5782
6338 7514 9801
5th Prize Rs.100/-
1365 1898 3446 4809 7472 8512 8901
9063 9568 9949
6th Prize Rs.50/-
0004 1683 3467 5112 6399 7716 8865
0082 1704 3496 5188 6496 7741 8949
0146 2005 3722 5308 6516 7766 9024
0369 2045 3733 5353 6740 7791 9027
0414 2094 3801 5438 6787 7845 9093
0609 2110 3850 5439 6809 8060 9250
0870 2279 3914 5627 6837 8090 9675
0938 2783 3935 5637 6850 8295 9827
1053 2928 3981 5745 6913 8336 9854
1186 2991 4262 5759 6997 8493 9919
1199 3095 4282 5916 7111 8529
1261 3162 4345 5967 7158 8600
1272 3298 4680 6194 7513 8718
1340 3366 4700 6207 7579 8785
1673 3385 4801 6277 7600 8823



తన పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలకు ప్రసాదం వడ్డిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వెలిగొండ పూర్తి చేస్తా

>> మభ్యపెడుతున్నారనిఅన్నారు. మానవత్వం, వక్తిత్వ విలువలు లేని జగన్‌మోహన్‌రెడ్డిపై తాను పోరాటం సాగిస్తున్నాని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 108 నియోజకవర్గాల్లోని పట్టభద్రులు టిడిపి అభ్యర్థులను గెలిపించి టిడిపి జెండాను ఎగురవేశారని అన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం తాను నిరంతరం కష్టపడుతున్నానని స్పష్టం చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అరాచక పాలనసాగిస్తూ టిడిపి నాయకులను భయ భ్రాంతులకు గురిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. వెలుగొండ ప్రాజెక్టు పనులను టిడిపి హయాంలోనే చేపట్టడం జరిగిందని, తరువాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపు పూర్తిచేస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగేళ్లుగా పశ్చిమ ప్రాంత ప్రజలను మభ్యపెడు తుందని, టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు నీరివ్వడం ఖాయమని అన్నారు. వెలుగొండ, జిల్లా ఏర్పాటుతో పాటు పలు అంశాలపై చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు.

# హత్యా! గుండెపోటా?

>> చేయాలన్న సిబిఐ వాదనను సునీత తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ సమర్థించారు. తెలంగాణ హైకోర్టులో ఈనెల 25న వాదనలు కొనసాగనున్నాయి.

**రెండో రోజు ముగిసిన విచారణ**

వైఎస్ వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి రెండో రోజు కస్టడీ ముగిసింది. చంచల్‌గూడ జైలు నుంచి తమ కార్యాలయానికి తరలించిన సిబిఐ అధికారులు... సుమారు ఆరు గంటల పాటు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం భాస్కర్‌రెడ్డి,ఉదయ్‌రెడ్డిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈనెల 19 నుంచి 24 వరకు సిబిఐ అధికారులు ఈ ఇద్దరు నిందితులను తమ అదుపులోనే ఉంచుకోవచ్చు. అంటే కోఠీ సిబిఐ కార్యాలయంలో నిందితులను ఉంచ సెల్‌లో ఉంచవచ్చు.కస్టడీ ముగిసిన తర్వాత అంటే 24వ తేదీన న్యాయస్థానంలో హాజరుపరిచి జైలుకు తరలించాల్సి ఉంటుంది. కానీ అనారోగ్యంతో ఉన్న భాస్కర్‌రెడ్డిని తమ వద్ద ఉంచుకోవడం శ్రేయస్కరం కాదన్న ఉద్దేశంతో ఏరోజుకారోజు జైలుకు తరలించి మళ్లీ మర్నాడు ఉదయం విచారణ కోసం సిబిఐ కార్యాలయానికి తీసుకొని రావాలని అధికారులు నిర్ణయించారు.

**సుప్రీంలో సవాలు చేసిన సునీత...**

వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయద్దంటూ తెలంగాణ హైకోర్టు సిబిఐని ఆదేశించడం విషయం తెలిసిందే. ఈనెల 25న తుది తీర్పు ఇవ్వనున్నట్లు వెల్లడించగా... హైకోర్టు నిర్ణయాన్ని సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అనినాష్‌రెడ్డిని ఈనెల 25 వరకు అరెస్ట్ చేయవద్దన్న తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ వివేకా కూతురు సునీత సుప్రీంలో పిటీషన్ దాఖలు చేశారు. అవినాష్ ముందస్తు బెయిల్ వ్యవహారంపై సుప్రీం ధర్మాసనం ముందు సునీత తరఫు న్యాయవాదులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పిటీషన్‌పై ఈనెల 21న విచారణ చేపడతామని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వెల్లడించింది.

# కొట్టివేత

>> చేసిన కేసులో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం విదితమే. ట్రయల్ కోర్టు ఈ కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టకుండా కఠినంగా వ్యవహరించిందని, రెండేళ్ల జైలు శిక్ష విధించాల్సిన కేసు కాదంటూ రాహుల్ గాంధీ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. శిక్షను నిలిపివేయకపోతే తన ప్రతిష్టకు నష్టంకలుగుతుందని పేర్కొన్నారు. రాహుల్ పిటిషన్‌పై గత గురువారం వాదనలు విన్న అదనపు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్‌పి మొగేరా తీర్పును గురువారానికి రిజర్వు చేశారు. తాజాగా రెండేళ్ల జైలు శిక్షను రద్దు చేయాలన్న రాహుల్ అభ్యర్థనను సెషన్స్ కోర్టు తోసిపుచ్చింది.

# 12 వేలు పైగా కొత్త కేసులు

>> శాఖ బులిటెన్‌లో వివరించింది. రోజువారి పాజిటివిటీరేటు 5.46శాతంగా ఉంది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.67శాతంగా ఉంది. ఇక కరోనా రికవరీలు కూడా ఆశాజనకంగాపెరుగుతున్నాయి. దేశంలో ఇప్పటివరకూ 4,42,61,476వరకూ పెరిగాయి. మరణాలు 1.18శాతంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశం మొత్తంగా 220.66 కోట్లమందికి కరోనా టీకాలు వేసినట్లు ఆరోగ్యశాఖ బులిటెన్‌లో వెల్లడించింది. అలాగే గడచిన 24 గంటల్లో 2,30,419 మందికి పరీక్షలునిర్వహిస్తే వారిలో 12వేలమందికిపైగా వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కరోనా ప్రభలడానికి కారణం ఒమిక్రాన్ ఉపవేరియంట్ ఎక్స్‌బిబి.1.16అని నిపుణులు చెపుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పాజిటివిటీరేటు సుమారు 29శాతంగా ఉంది. గత 24 గంటల్లో ఢిల్లీలో 6127 మందికి పరీక్షలునిర్వహిస్తే 1767 మందికి వైరస్ పాజిటివ్ వచ్చింది. అలాగే వైరస్‌కారణంగా ఆరుగురుచనిపోయారు. మంగళవారం నాటికి 26.5శాతం ఉన్న పాజిటివిటీరేటు బుధవారానికి మరింతపెరిగింది.

# ప్రయోగానికి సర్వం సిద్ధం

>> దశలు రాకెట్ ప్రయోగ వేదిక మీదే మొబైల్ సర్వీస్ టవర్ సహాయంతో అనుసంధానం చేసేవారు. ఇప్పుడు రెండు దశలు వేరేచోట అమర్చి మొబైల్ లాంచ్ ఫెడస్టల్‌పై ఏకీకృతం చేశారు. పిఐఎఫ్‌లో తొలి రెండు దశలు అనుసంధానింపబడే సమయాన మొదటి ప్రయోగ వేదికపై ఇతర సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించుకొని రాకెట్‌ను వడివడిగా సిద్ధం చేశారు. ఈ దశలను పిఐఎఫ్ నుంచి రైలుపట్టాలపై మొదటి ప్రయోగ వేదికకు చేర్చారు. అనంతరం మూడు, నాలుగు దశల మాడ్యూల్‌ను అమర్చి చివరిగా హీట్ షీల్డ్‌ను బిగించారు. ఈ కారణంగా రాకెట్ అనుసంధానం సమయం బాగా తగ్గింది. ఈ తరహా ప్రయోగాలు పిఎస్ఎల్‌వి రాకెట్ల ప్రయోగాల సంఖ్య పెరగడానికి మార్గం చూపించింది.

**ఉపగ్రహాలు ఇవే**

సింగపూర్ దేశానికి చెందిన టెలియోస్-2 ఉపగ్రహం సింగపూర్ ప్రభుత్వ విభాగం డిఫెన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజన్సీ మరియు సింగపూర్ టెక్నాలజీస్ ఇంజనీరింగ్ లిమిటెడ్‌ల సమష్టి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. సింగపూర్ ప్రభుత్వంలోని వివిధ విభాగాల యొక్క ఉపగ్రహ చిత్రాల అవసరాలను టెలియోస్-2 తీరుస్తుంది. ఈ ఉపగ్రహంలో ఒక సింథటిక్ ఎపార్చర్ రాడార్ (ఎస్ఎఆర్) అనే ఉపకరణాన్ని అమర్చారు. అన్ని వాతావరణ స్థితులలో పగలు రాత్రి తేడాలేకుండా ఈ ఉపగ్రహం సేవలను అందిస్తుందని అక్కడి శాస్త్రవేత్తలు తెలిపారు. ఒక మీటరు పూర్తి పోలార్ రిమెట్రిక్ రిజల్యూషన్‌లో ఛాయాచిత్రాలను ఈ ఉపగ్రహం అందించే సామర్ధ్యం కలిగి ఉంది. ఈ ఉపగ్రహం బరువు 741 కిలోలు. లుమిలైట్-4 అనే ఉపగ్రహం సింగపూర్‌కు చెందిన ఏజన్సీ ఫర్ సైన్స్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ మరియు నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ శాటిలైట్ టెక్నాలజీ మరియు రీసెర్చ్ సెంటర్‌ల సమష్టి భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడింది. హై పర్‌ఫార్మెన్స్ సాంకేతిక ప్రదర్శన కోసం ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. సింగపూర్‌లోని ఈ-నావిగేషన్ సముద్ర భద్రతలను పెంపొందించడం మరియు ప్రపంచ షిప్పింగ్ కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చడం లక్ష్యంగా ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. ఇది 16 కిలోల బరువు ఉన్న ఉపగ్రహం. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఇస్రో జరుపుతున్న వాణిజ్య రాకెట్ ప్రయోగం కావడంతో పిఎస్ఎల్‌వి సి-55ను కమర్షియల్ ప్రయోగంగా చెప్తున్నారు. ఈ రెండు వాణిజ్య ఉపగ్రహాలతో పాటు పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ (పిఓఇఎం)ను కూడా ఈ రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. ఇది అంతరిక్షంలోని ఒక పరిశోధనాత్మక ఉపకరణంగా శాస్త్రవేత్తలు పరీక్షించే అవకాశం ఉంది. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఈ ప్రయోగం 57వది కాగా, స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో రూపొందించిన 16వ ప్రయోగంగా శాస్త్రవేత్తలు తెలిపారు. తక్కువ బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లేటప్పుడు కోర్ అలాన్ తరహా పిఎస్ఎల్‌విలను ఇస్రో తయారు చేస్తోంది.

## వారం - వర్జ్యం

21-4-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
పాడ్యమి ఉ.08-36; భరణి రా.11-19
వర్జ్యం ఉ.08-56 ల 10-31
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ధన లాభం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**మిథునం:** శుభ యోగం. పాత బాకీలు తీర్చి ఊరట పొందుతారు.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** విద్యార్థులకు అధిక శ్రమ. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కన్య:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** ఉద్యోగులకు స్థానచలనం/పదోన్నతి. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** మనస్పర్ధలకు ఆస్కారం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** ప్రతికూలతలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**మీనం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నన్నయలో పిహెచ్‌డి పూర్తి చేసిన నైనా జైస్వాల్


గవర్నర్ చేతులమీదుగా పిహెచ్‌డి అవార్డును అందుకుంటున్న నైనా

**● గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందనలు ● పిన్న వయస్సులోనే పిహెచ్‌డి పూర్తి చేయడం ఆనందం: నైనా జైస్వాల్**

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త):** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం నుండి అంతర్జాతీయ టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ 22 సంవత్సరాల వయస్సులో పిహెచ్‌డి డీగ్రీ పూర్తి చేసి భారతదేశంలోనే మొదటి వ్యక్తిగా నిలిచారు. గవర్నర్ కార్యాలయంలో పిహెచ్‌డి అవార్డును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ అందజేసి నైనా జైస్వాల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నైనా జైస్వాల్ మాట్లాడారు. భారతదేశంలో 22 సంవత్సరాల వయస్సులో డాక్టరల్ డీగ్రీ, పిహెచ్‌డి పొందిన అతి పిన్న వయస్కురాలిగా మొట్ట మొదటి అమ్మాయిని అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. 'తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్‌జిల్లాకు సంబంధించి మహిళా సాధికారతలో మైక్రో ఫైనాన్స్ పాత్రపై అధ్యయనం' అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు మార్గదర్శకంలో విజయవంతంగా పరిశోధనను పూర్తి చేసానని అన్నారు.

పిహెచ్‌డి అవార్డుకు సహకరించిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్ర రెడ్డి, నన్నయ విసి ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు, గైడ్ ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు, కోగైడ్ ఆచార్య ఎస్ టేకి, రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్ నన్నయ విశ్వవిద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి విజయ ప్రస్థానం తనకు 8 సంవత్స రాల వయస్సులో ప్రారంభమైందన్నారు. లండన్ లోని కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుండి 8 సంవత్సరాల వయస్సులో 10వ తరగతి పూర్తి చేసిన ఆసియాలో అతి పిన్న వయస్కురాలుగా, 10 సంవత్సరాల వయస్సులో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, 13 సంవత్సరాల వయస్సులో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి భారతదేశంలో పిన్న వయస్సులో పట్టభద్రుడయ్యానని తెలిపారు. ఆ తర్వాత ఏంఏ పూర్తి చేసి ఆసియాలోనే అతి పిన్న వయస్కురాలిని అయ్యానని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పరిశోధన చేశానని, స్వయం సహాయక బృందాలు మరియు మైక్రోఫైనాన్స్‌కు సంబంధించిన అంశా లపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు. చిన్నప్పటి నుంచి మంచి పౌరుడిని కావాలని కోరుకునే దాన్ని, చదువు పరంగా ఇప్పుడు పిహెచ్‌డి పూర్తి చేసినందున సివిల్ సర్వీసెస్‌కి వెళ్లాలన్నది నా తదుపరి ఆశయమని అన్నారు.

క్రీడలకు సంబంధించి, నేను ప్రస్తుతం నా క్రీడా కెరీర్‌పై ఎక్కువ దృష్టి సారిస్తున్నాను. నేను అనేక అంతర్జాతీయ టోర్నమెంట్‌లు మరియు కామన్వెల్త్ గేమ్స్‌లో కూడా పాల్గొనాలను కుంటున్నానని తెలియజేశారు. నైనా జైస్వాల్ పిహెచ్‌డికి గైడ్ పూర్వ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా పని చేస్తున్నప్పుడు ఒక మీటింగ్‌లో నైనా జైస్వాల్‌ని కలిశానని, అప్పటికే ఆమె చాలా చిన్న వయస్సులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిందని ఆమె చెప్పినప్పుడు ఆశ్చర్య పోయానన్నారు. ఆమె ఇంకా పరిశోధన చేయాలనే ఆశక్తిని వ్యక్తం చేసిందని వెంటనే ఆమెకు నన్నయ యూనివర్సిటీలో చేరమని ప్రతిపాదన చేశాను. పరిశోధనకు గైడ్ మరియు సూపర్‌వైజర్‌గా ఉండి దాదాపు నాలుగు లేదా ఐదు సంవత్సరాలు ఆమెకు మార్గనిర్దేశం చేసానని చెప్పారు. తన మార్గ దర్శకంలో భారతదేశంలోనే అతిపిన్న వయస్సులో పరిశోధన పూర్తి చేసిన తొలి అమ్మాయి నైనా జైస్వాల్ కావడం, ఆమెకు తాను గైడ్‌గా ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కేంద్రమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్20, ప్రభాతవార్త:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను గురువారం యూనియన్ మినిస్టర్ ఫర్ సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెంట్ మంత్రి వీరేంద్రకుమార్ దంపతులు మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఎఇఒలు హరిదాసు, మోహన్‌లు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వాచనాలు పల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు. తదుపరి ఆలయ ఏఈఓ హరిదాసు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో మూడేళ్లు జైలు రూ.5వేలు జరిమానా

**కడప క్రైం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రిమ్స్ పోలీసు స్టేషన్ పరిధిలో 13 ఏళ్ల మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నేరం నిర్ధారణ కావడంతో ముద్దాయి బండారు చంద్రమోహన్‌రావు (38)కి మూడేళ్ల జైలు శిక్ష, రూ.5వేలు జరిమానా విధిస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు ఇన్‌ఛార్జి జడ్జీ ఫస్ట్ ఏడిజె కోర్టు జడ్జీ సి.ఎస్.మూర్తి గురువారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా మరో మూడు నెలలు శిక్ష అనుభవించాలని జడ్జీ తీర్పులో పేర్కొన్నారు. కేసువివరాలు.. ప్రకాశం జిల్లా వేటపాలెంకు చెందిన బండారు చంద్రమోహన్‌రావు రిమ్స్ పీఎస్ పరిధిలో తైక్వాండో కోచ్‌గా ఓ స్కూలులో పని చేసేవాడు. 2019 మార్చి 21న స్కూలుకు చెందిన ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాధిత బాలిక ఫిర్యాదు మేరకు అప్పటి రిమ్స్ పీఎస్ ఎస్సై ఎ.విద్యాసాగర్ కేసు నమోదు చేశారు.

## 'మేము చదవడానికి ఇష్టపడతాం'

### వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే దిశలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. విద్యార్థులో సృజనాత్మక శక్తిని పెంచేందుకు మే 1 నుంచి 40 రోజులకు పైగా ఈ కార్యక్రమం జరుగుతుంది, 'మేము చదవడానికి ఇష్టపడతాం' పేరిట ఈ కార్యమ్రాన్ని ఎపి విద్యాశాఖ అమలు చేస్తోంది. ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 1 నుంచి జూన్ 10వ తేది వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించింది. ఉపాధ్యాయులు, అధికారులు భాగస్వాములు కావాలని ఆదేశించింది. పాఠశాలలోని విద్యార్థులను బృందాలుగా విభజించి ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి రోజు వారికథలను ఈ గ్రూపుల్లో పోస్ట్ చేయాల్సి వుంటుంది. ఆ కథలు చదివాక విద్యార్థుల అభిప్రాయాలను ఉపాధ్యాయులు సేకరించాల్సి ఉంటుంది. తరగతుల వారిగా గ్రంథాలయం పుస్తకాలను విభజించి, ప్రదర్శించాలని వెల్లడించింది. పుస్తకాలు చదవడం, కథలు రాయడంపై పోటీలను నిర్వహిస్తారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు కథ చదువుతూ రికార్డు చేసి పంపించాలి. 6నుంచి 8తరగతులవారు స్వయంగా కథలు రాసి, పంపించాలి. 9నుంచి 12 తరగతులు, డైట్ విద్యార్థులు రెండుకథలు రాసి ఈ-మెయిల్ చేయాలి.

# క్షేత్ర పాలకునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తి అంటారు. ఎవరైనా సరే శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెట్టడానికి వచ్చినపుడు కంచుగడప ఎదురుగా చిన్మయ ముద్రతో దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి. చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు, అభిషేకాలతో అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో నాలుగైదు రోజులుగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

## కిటకిటలాడిన ఆలయం

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్య క్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చ కులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుపఠిస్తూ హోమాలు నిర్వహించారు. తరువాత స్వామికి కలశ స్థాపన జరిపారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వతహారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్‌ఓ శ్రీనాథ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.


# గుండెమార్పిడి శస్త్రచికిత్సకోసం ముగ్గురు చిన్నారుల ఎదురుచూపు



## అవయదానంపై అవగాహనకు నిర్ణయం

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రిలో మరో ముగ్గురు చిన్నారులు గుండెమార్పిడి శస్త్రచికిత్సలకోసం వేచివున్నారు. వీరికి గుండెను అమర్చి వారి జీవితాల్లో నిండునూరేళ్ల ఆయుష్షుతో జీవించేందుకు వీలు కల్పించేందుకు పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇద్దరు చిన్నారులకు గుండెమార్పిడి శస్త్రచికిత్సలను పద్మావది హృదయాలయం వైద్యులు విజయవంతం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తిరుపతిలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం, జిల్లా అధికారయంత్రాంగంతో కలసి అవయదానం చేయడంపై అవగాహన కల్పించేందుకు టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇదే విషయంపై గురువారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి, బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, ఇన్‌ఛార్జి చీఫ్‌మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మదలతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ అవయవదానంపై టిటిడి ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుపతిలోని ప్రైవేటుఆస్పత్రుల యాజమాన్యాలతో త్వరలోనే సమావేశం నిర్వహించి తగిన సహకారం అందించేందుకు చూస్తామన్నారు. తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల గుండెశస్త్రచికిత్సల ఆస్పత్రిలో అడ్మిషన్‌లో ఉన్న ముగ్గురు చిన్నారులకు గుండె అవసరమని, ఎక్కడైనా ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి గుండె సేకరించగలిగే అవకాశం లభిస్తే భవిష్యత్తులో ఎక్కువమంది చిన్నారులకు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయవచ్చని ఇఒ తెలిపారు.

# ఐసర్‌కు కొత్త డైరెక్టర్ నియామకం


కొత్తగా నియమితులైన ఐసర్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐసర్ విద్యాసంస్థలకు కొత్త డైరెక్టర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ రిసర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సంతాను భట్టాచార్యను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసారు. భట్టాచార్య ఇక్కడ ఐసర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు గతంలో ఇక్కడ పని చేసిన ఇప్పటి వరకు ఇక్కడ పని చేసినడైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్.గణేష్ నుంచి బాధ్యతలు చేపట్టారు. భట్టాచార్య బెంగుళూరు, కలకత్తాలో లోనిరెండు పేరు మోసిన ఐఐఎస్‌సి, ఐఏసిఎస్‌లలో పని చేసారు.

**పుణ్యక్షేత్రం విద్యాక్షేత్రం:**

శ్రీకాళహస్తి ఓ వైపు ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో కేంద్ర విద్యాసంస్థలు రాణిస్తున్నాయి. శ్రీకాళహస్తికి సుమారు 15కిలో మీటర్ల దూరంలో ఓ వైపు ఐఐటి, మరో వైపు ఐసర్ విద్యాసంస్థలు ఏర్పడి ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేస్తున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రం సమీపంలో 2016లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రెండు విద్యాసంస్థలను మంజూరు చేసింది, వీటిని అప్పటి మంత్రులు, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, స్థానిక నాయకుడు మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో ప్రారంభించారు. ఐఐటి, ఐసర్ విద్యాసంస్థలను ప్రారంభించారు. అయితే భవనాల నిర్మాణాల పరిస్థితి ఆలస్యం కావటంతో ఐఐటిని తిరుపతిమార్గంలోని ఓ కార్పొరేట్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. అలాగే ఐసర్‌ను తిరుపతికి సమీపంలోని మంగళంలో ప్రారంభించారు. అక్కడ తరగతులు నిర్వహిస్తూ భవనాలనిర్మాణాలను చేపట్టారు. అయితే నిర్మాణాలు ఆలస్యం కావటంతో తరగతులను ఇతర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఐసర్‌భవనాల నిర్మాణాలు పూర్తి కావస్తున్నాయి. కీలక దశలో భట్టాచార్య బాధ్యతలు చేపట్టారు. రాబోవురోజుల్లో మంగళంలోని విద్యాసంస్థను కూడా ఇక్కడకు తరలింపు చేయాల్సి ఉంది.

**భట్టాచార్య గమనం:**

ఐసర్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భట్టాచార్య 1958లో జన్మించారు. ఇండియన్‌బయో ఆర్గనిక్ కెమిస్ట్రీను మలకూలర్‌డిజైన్‌లో నిష్ణాతులు. ఆయన 2000 సంవత్సరం ఇండియన్ ఆకాడమి ఆఫ్‌సైన్స్‌లో ఫేలోషిఫ్ తీసుకున్నారు. 2007లో ఇండియన్ నేషనల్ సైన్సు అకాడమి2012లో ప్రపంచ అకాడమి సైన్స్‌లో పని చేసారు. ఆయన సిఎస్ఐఆర్ నుంచి శాంతి స్వరూప్ భట్‌నాగర్ అవార్డును సైన్స్ అండ్ టెక్నాలజీ (2003), టావాస్ కెమికల్ సైన్సు అవార్డును 2009లో అందుకున్నారు. ఆయన బియస్‌సి హానర్స్‌ను కలకత్తా యూనివర్శిటిలో చేసారు. గ్రాడ్యుయేట్ కెమిస్ట్రీ చేసారు. మాస్టర్‌డిగ్రీని రాజబజార్ సైన్స్ కాలేజ్ యూనివర్శిటి నుంచి తీసుకున్నారు. కాగా 1988లో బయో ఆర్గానిక్ కెమిస్ట్రీలో పిహెచ్‌డి తీసుకున్నారు. ఆయన 1991-96 మధ్య ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో అసిస్టెంట్ ప్రొఫేసర్‌గా, 1996- 2001లో అసోసియేట్ ప్రొఫేసర్‌గా 2001లో ప్రొఫేసర్‌గా పనిచేసారు. 2012- 15 మధ్య జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ అడ్వాన్సుడ్ సైంటిఫిక్ రిసెర్చ్‌ను గౌరవ ప్రొఫేసర్‌గా రాణించారు.

ఆయన 2015-2021 వరకు ఐఏసిఎస్‌లో పని చేసారు. ఆయన సారధ్యంలో ఐసర్ సంస్థ ప్రతిష్టాత్మక పరిశోధనలతో తిరుపతి ఐసర్ పేరు ప్రఖ్యాతులను ఇనుమడింపజేస్తారని సుమారు 7 సంవత్సరాల పాటు డైరెక్టర్‌గా పని చేసిన ప్రొఫేసర్ గణేష్, ఐసర్ ఆఫీసర్ అన్ స్పెషల్‌డ్యూటి డాక్టర్ సిపి మోహన్ కుమార్‌లు అభిప్రాయపడ్డారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంకె శ్రీహరిసాయి ప్రసాద్

# క్లాస్‌రూమ్‌లో విద్యార్థిపై మరో విద్యార్థి కత్తితో దాడి

## గాయాలపాలైన విద్యార్థి ఆసుపత్రికి తరలింపు

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 20, (ప్రభాత వార్త):** ప్రేమ వ్యవహారంలో తొమ్మిదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిపై అదే తరగతి చదువుతున్న మరో విద్యార్థి క్లాస్ రూమ్‌లోనే ఉపాధ్యాయుడు, విద్యార్థులు చూస్తుండగానే కత్తితో దాడి చేసిన సంఘటన సంచలనం కలిగించింది. రాజానగరం జిల్లా పరిషత్‌హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న పెంకె శ్రీహరి సాయి ప్రసాద్ గురువారం పరీక్ష రాసేందుకు క్లాస్ రూమ్‌కి వెళ్లాడు. తరగతి గదిలో పరీక్ష రాస్తున్న శ్రీహరి సాయి ప్రసాద్‌పై 9వ తరగతి చదువుతున్న ఉదయ శంకర్ తనతో తెచ్చుకున్న చాకుతో తరగతిగదిలో అందరూ చూస్తుండగానే దాడికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు, క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు అడ్డుకుంటున్నప్పటికీ వారిపైకూడా దాడి చేసేందుకు శంకర్ ప్రయత్నించాడని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ దాడిలో గాయాలు పాలైన శ్రీ హరి సాయి ప్రసాద్‌ను చికిత్స నిమిత్తం రాజానగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరానికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు విద్యార్థికి వైద్య సేవలు అందిస్తున్నారు. విద్యార్థి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.

విద్యార్థి దాడిలో గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెంకె శ్రీహరిసాయి ప్రసాద్‌ను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిజేసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి వైద్యులకు సూచించారు. తన కుమారుడు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆదేశాల మేరకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి ప్రసాద్‌ను పరామర్శించేందుకు వచ్చానని తెలిపారు. బాలుడు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరం

## ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎన్టీఆర్‌రాజు కుటుంబం మొక్కులు

**తిరుమల,ఏప్రిల్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధివైపు నడిపించే నాయకుడు టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు ఎన్టీఆర్‌రాజు కుటుంబం. చంద్రబాబు జన్మదినం సందర్భంగా గురువారం తిరుమలలో తెలుగుయువత నాయకుడు, టిడిపి రాష్ట్రమీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ, భాస్కర్‌వర్మ, రూపేష్‌వర్మ, మధు, వెంకటస్వామి, సుబ్బు, గౌతం తదితరులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ముందు అఖిలాండం వద్ద 74కొబ్బరికాయలు కొట్టారు. 7.40కిలోల కర్పూరంవెలిగించారు. చంద్రబాబు జన్మదినంసందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధిచేయడంతోబాటు సంక్షేమ పథకాలు అందించే శక్తిని చంద్రబాబుకు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు శ్రీధర్‌వర్మ తెలిపారు.

# చంద్రబాబుకు బర్త్‌డే శుభాకాంక్షలు చెప్పిన విజయసాయి

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఏప్రిల్ 20 నిత్యం విమర్శలు చేస్తూ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడుపై ధ్వజమెత్తు తుంటారు. వైఎస్సార్సీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అయితే అనూహ్యంగా ఆయన చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలపడం సర్వతా ఆసక్తి నెలకొంది. టిడిపి అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడుకు శుభాకాంక్షలు తెలపడం సర్వత్రా ఆసక్తినెలకొంది. టిడిపి అధ్యక్షుడు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్యుతో మరెన్నో ఆనందకరమైన పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నా అని విజయసాయి ట్వీట్ చేశారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాకు విజయసాయి దూరంగా ఉంటున్నారనే చెప్పాలి ముఖ్యంగా చంద్రబాబు టిడిపికి వ్యతిరేకంగా ఆయన ట్వీట్లు చేయడాన్ని దాదాపుగా ఆపేశారు. ఈ తరుణంలో చంద్రబాబుకు ఆయన శుభాకాంక్షలు తెలపడం అందరినీ ఆకట్టుకుంటోంది.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జూన్ 30 వరకు గ్రామ స్థాయి అవగాహనా సదస్సులు: జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, ఏప్రిల్20 (ప్రభాత వార్త) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం.సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హైరిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారంబ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పిఎం జీవన్‌జ్యోతి పథకం క్రింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలిగినవారు సంవత్సరానికి 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సు రెన్సు వస్తుందని తెలిపారు. అదేవిధంగా పిఎం సురక్షా బీమా క్రింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా క్రింద 2 లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందని పథకం వివరాలను వెల్లడించారు. ఈ పథకాలలో నమోదు చేయడానికి ఈ నెల 1 నుండి జూన్ 30 వరకు ప్రతి గ్రామంలో ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. లక్ష్యాలతో సంబంధం లేకుండా జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలను, ఆటో డ్రైవర్లను, డ్వాక్రా మహిళలను, కల్లు గీత కార్మికులను, భవన కార్మికులను హైరిస్క్ ఉన్న రంగాల్లో పని చేస్తున్న వారందరిని ఈ పథకం క్రింద నమోదు చేయాలనీ సూచించారు. పథకంలో చేరడానికి కావలసిన డాక్యుమెంట్ల వివరాలు, ఫోటోలు, అర్హతలు తదితర అంశాల గురించి ముందు రోజే గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని, మరుసటి రోజు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలస్థాయిలో ముందుగానే ఒకషెడ్యూల్ తాయారు చేసుకోవాలని, సచివాలయాల్లో, బ్యాంకులలో ఈ షెడ్యూల్‌ను ప్రదర్శించాలని తెలిపారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి పూర్తిగా అవగాహన కలిగించాలని, తర్వాత గ్రామ స్థాయిలో క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వారం ఈ నమోదు వివరాల నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్యాంకర్లే కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దీనితో పాటు బ్యాంకు అధికారులు జగనన్న తోడు, పంట రుణాల మంజూరు, పరిశ్రమలకు ప్రోత్సహించే రుణాల లక్ష్యాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎల్.డి.ఎం.శ్రీనివాసరావు, నాబార్డ్ డిడి నాగార్జున, డి.ఆర్.డి.ఎ పిడి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సిఈఓ డాక్టర్ అశోక్ కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజు, డిఎల్‌డిఓ నిర్మలా కుమారి, పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయవాడలో మే 12 నుంచి చండీ రుద్ర మహాయజ్ఞం

**విజయవాడ,ఏప్రిల్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మే నెలల్లో చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తోంది. ఈ యజ్ఞం నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానంలో జరుగుతుంది. యజ్ఞం ఏర్పాట్లు పర్యవేక్షణకు 13 కమిటీలను నియమించింది. వచ్చే నెల 12 నుంచి 17 వరకు ఈ యజ్ఞం జరుగనున్నది, ఆ మేరకు దేవాదాయశాఖా కమీషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసారు. రిసెప్షన్ కమిటీ, యజ్ఞవాటిక, ఇతర నిర్మాణాలు, ద్రవ్యాల కొనుగోళ్ళు, బోజనాల ఏర్పాట్లుకు కొనుగోళ్ళు, యజ్ఞశాల పర్యవేక్షణ, రుత్వికులు, పరిచారకులు, సహాయకుల డిప్యుటేషన్, రవాణా, భోజన ఏర్పాట్లు. వివిధ పరిపాలన అనుమతులు, ఇతర సిబ్బంది డిప్యుటేషన్. రోజు పూజ సామాగ్రి పంపిణీ, ప్రచార కార్యక్రమాలకు కమిటీలను ఏర్పాటు చేసారు. మహాయజ్ఞానికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లును ఈ కమిటీలు పర్యవేక్షిస్తాయి. వివిధ పీఠాధిపతులను ఆహ్వానించడం, ఏడు నదుల జలాలు, మూడు సము ద్రాల జలాలు తీసుకుని రావడం, అయిదు ప్రధాన ఆలయాల తరపున ఒక్కో రోజు, ఒక్కో ఆలయం ద్వారా కల్యాణోత్సవం నిర్వహిస్తారు. అయిదు రోజుల పాటు సంప్రదాయక సాంస్కృతిక కార్యక్రమాలు తదితరాలను ఈ కమిటీలు సమన్వయం చేస్తాయి. ఈ కమిటీలతో దేవాదాయశాఖా కమీషనర్ సమన్వయం చేసుకుంటూ పరిస్థితులపై ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తారు. ప్రజాసంక్షేమం కోసం విజయవాడలో చండీ రుద్ర రాజశ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహి స్తున్నట్లు దేవాదాయ మంత్రిత వ్శాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ నిన్న వెల్లడించారు. ప్రజా సంక్షేమం, అభ్యున్నతిని ఆశించి చండీ రుద్ర రాజ శ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం నిర్వహిస్తున్న విషయం ఆయన తెలిపారు.

వార్త

చాలా మందికి పొగడటం అంటే తెలుసు
కానీ, ప్రశంసించడం మాత్రం తెలియదు.
-వెండెల్ ఫిలిప్స్

## ఇంకెన్నాళ్లీ కాకిలెక్కలు?

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్నిఅడ్డంకులు వచ్చినా ఎదుర్కొంటారు. అదేవిశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవజీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశంలో లక్షలాది మంది తమను ఆదుకునేవారు లేరని నిరాశా నిస్పృహాలతోతమలో తాము కృంగికృశించిపోతున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా రైతుల జీవనం ఏమాత్రం మెరుగుపడడం లేదు. భారత దేశంలో రైతుల్లో అధికశాతం వర్షాధారంపైనే ఆధారపడి సాగు చేస్తున్న విషయం తెలియందికాదు.కానీ ఆ వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఏమేరకు కురుస్తాయో సరైన సమాచారం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పక తప్పదు. వాతావరణశాఖ అధికారులను ఇందుకు నిందించి ప్రయోజనం లేదు. ఎంతో అనుభవజ్ఞులైన నిపుణులు మరెంతో సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకుంటూ ఎందుకు సరైన సమాచారాన్ని ఇవ్వలేకపోతున్నారని రైతులనే కాదు అందరిని వేధిస్తున్న ప్రశ్న. తాజాగా ప్రస్తుతం రాష్ట్రంలో గత రెండు, మూడు నెలలుగా వదల కుండా కురుస్తున్న వర్షాలు ఎంతటి భారీనష్టాన్ని తెస్తున్నాయో,అందువల్ల రైతులు పడుతున్న కష్టనష్టాలు గూర్చి వర్ణించలేం.చేతికందిన పంట నీటిపాలుకావడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. కొందరు గుండెపగిలి కన్నుమూస్తున్నారు. ఎందుకోఏమోకానీ ప్రకృతి పచ్చగా ఉన్న రైతుపై పగబట్టి పిచ్చిబట్టి వ్యవహరిస్తున్నదేమోన పిస్తున్నది. రుతువులతో సంబంధం లేకుండా ఎప్పుడు బడితే అప్పుడు ఎక్కడపడితే అక్కడ కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరి నుంచే వర్షాలు ఆరంభమయ్యాయి. వదలకుండా కురుస్తున్న ఈ వర్షాలతో పత్తి, మిర్చి లాంటి మెట్టపంటలకే కాదు వరి పంటకు కూడా భారీగానే దెబ్బతగిలింది. పండ్లతోటలు ముఖ్యంగా మామిడి పంటరైతులకు భారీగానే నష్టం వాటిల్లింది. వర్షాల కంటే వడగండ్ల వానలు రైతులను మరింత కృంగదీస్తున్నాయి. ఈ రుతుపవనాల గమనం కానీ, వర్షపాతం విషయంలో భారత వాతావరణ విభాగం ఖచ్చితమైన అంచనాలు అందించలేకపోతున్నది. కేంద్రమంత్రులు కూడా పలుసార్లు సాక్ష్యాత్తు పార్లమెంటులో అంగీకరించారు. మొన్న ఉగాది నాడు పంచాగ కర్తలు, మరికొందరు వేద పండితులు సకాలంలో వర్షాలు కురుస్తాయని వారు యధావిధిగానే చెప్పున్నారు. ప్రభుత్వం, పార్టీలు ఏర్పాటు చేసే పంచాగశ్రవణ కార్యక్రమాల్లో పోటీలు పడి నేతలను పొగడ్తలతో ఆకాశానికి ఎత్తడమే కాదు వారి నాయకత్వంలో నెలకు మూడు వర్షాలు కురుస్తాయని సెల వివ్వడం ఆనవాయితీగా మారిపోతున్నది. పంచాగాలపై చాలా మందికి విశ్వాసం ఉండకపోవచ్చు. సాంకేతికంగా అభివృద్ధిచెందామని చెప్పుకుంటున్న దశలోవర్షాలు సృష్టించి కురిపించకపోతే పోయారు కానీ ఎప్పుడు వస్తాయో అటు,ఇటుగా అంచనాలు వేయలేని పరిస్థితుల్లో ఉన్నట్లు ఎన్నోసార్లు రుజువు అయింది. 1988 నుంచి మొన్నటి వరకు వాతావరణశాఖ అంచనాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తే సగం శాతం కూడా సరైన సమాచారం ఇవ్వలేకపోయారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం మూడురకాల వాతావరణ పద్ధతులు అనుసరిస్తున్నారు. సంగ్రహ, సంఖ్యాత్మక గణాంకాల విధానాల్లో జోష్యాలు చెప్తున్నారు. సంగ్రహ విధానం 1950 నాటిది. కొన్నివేల వాతావరణ కేంద్రాల నుంచి విశ్లేషణ సేకరించి క్రోడీకరించి వాతావరణాన్ని అంచనా వేసే పద్ధతి ఇది. గణితశాస్త్రం ఆధారంగా ప్రస్తుత వాతావరణాన్ని బట్టి భవిష్యత్ వాతావరణాన్ని అంచనావేసే సంఖ్యాత్మక పద్ధతిని 1940నుంచి అమలు చేస్తున్నారు. అయితే ఈ విధానాన్ని అనుసరించడానికి ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా ఫలితాలు తారుమారు అవుతాయి. గణాంకాల పద్ధతిలోనే సంఖ్యాత్మక పద్ధతిని అనుసంధానించి ఉపయోగించడం ద్వారా దీర్ఘకాలిక వాతావరణ పరిస్థితులను అంచనావేయడంతో మంచి ఫలితాలు వస్తాయనేది నిపుణుల వాదన. ఈ పద్ధతిని అనుసరించి అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలను ఉపయోగిస్తూ అమెరికా లాంటి దేశాలు చాలావరకు ఖచ్చితమైన అంచనాలు అందించడంలో ముందుకు దూసుకువెళుతుంటే భారత్ కాలంచెల్లిన పరికరాలతో కాలం వెళ్లబుచ్చుతుందనే విమర్శలను తోచిపుచ్చలేం. ఆ దేశాలు వాస్తవానికి అత్యంత చేరువగా వాతావరణాన్ని అంచనా వేయగలుగుతున్నాయి. మన దేశానికి సంబంధించి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పరికరాలు సమకూర్చడంలో పాలకులు శ్రద్ధచూపకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తుందని కొందరు శాస్త్రజ్ఞుల ఆవేదన. అభివృద్ధిచెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తూ ప్రజల విశ్వాసాన్నిపెంచుకుంటూ ఆయా దేశాలు పురోగమిస్తుంటే మనదేశంలో కాలంచెల్లిన పరికరాలతో తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. వ్యవసాయానికి మూలాధారమైన ఈ వాతావరణ పరిశోధన, పరిశీలనపై ఇప్పటికైనా పాలకులు దృష్టిపెట్టాలి. రుతుపవనాల గమనాన్ని,వర్షపాతాలను ఎంతోముందుగా అంచనా వేయగలిగే సాంకేతిక పరిజ్ఞానపరికరాలను శాస్త్రజ్ఞులకు అందుబాటులోకి తేవాలి. పాలకుల మెప్పుకోసం కొందరు పంచాంగ పండితుల చిలుకజోస్యం,మరికొందరు శాస్త్రజ్ఞుల కాకిలెక్కలతో రైతుల జీవితాలతో ఆటలాడుకోవడం ధర్మంకాదు.

# పుడమి ఒడికి దూరమవుతున్న పచ్చని ప్రకృతి

**సైన్స్ సమస్యలకు కారణం కారాదు. ఆధునిక జీవనం పేరుతో మన పూర్వీకులు అపారమైన అనుభవ అందించిన అపారమైన అలనాటి జీవన సారాంశాన్ని జీవన విధానాన్ని హేళన చేసి,అనేక కష్టాలను కొనితెచ్చుకొన్నాం. ఇకనైనా సహజ సిద్ధమైన జీవనానికి అలవాటుపడాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నాగాలాండ్, మిజోరం,మేఘాలయ వంటిప్రాంతాల్లో జీవవైవిధ్యం ఇంకా పరిరక్షించబడుతున్నది. ప్రకృతి సిద్ధమైన జీవన విధానం వలన గిరిజనులు ఇతర కొండప్రాంత ప్రజలు జీవించేచోట పలు జీవరాశుల మనుగడ కొనసాగుతున్నది. జీవవైవిధ్యమే ప్రకృతిలో చోటుచేసుకుంటున్న పలుసమస్యలకు పరిష్కారం. తాత్కాలిక ఉపశమన మార్గాలు శాశ్వత పరిష్కారం కాజాలవు. పర్యావరణ సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు కనుగొనాలి.**


సుంకవల్లి సత్తిరాజు

ఇతర గ్రహాల్లో జీవం ఉందో లేదో ఈనాటికీ శాస్త్రీయంగా నిరూపణకాలేదు. ఇప్పటివరకు మనకు తెలిసిన గ్రహాల్లో భూగ్రహమొక్కటే జీవరాశుల మనుగడకు అనుకూలమైన గ్రహం. భూమికున్న ప్రత్యేక లక్షణాలు జీవజాలం వృద్ధి చెందడానికి తోడ్పడిన మాట వాస్తవం. ఇప్పటివరకు ఎన్నో జీవరాశులు భూమిపై అవతరించాయి. అనుకూల పరిస్థితుల నేపథ్యంలో మరికొన్ని అంతరించిపోయాయి. ప్రస్తుతం భూమిపై ఉన్న జీవరాశుల్లో సుమారు 800 కోట్ల మంది మానవులే.వీరి మనుగడ భూవాతావరణంపై, భూమిపైన, భూమిలోపల నిక్షిప్తమైన వనరులమీద ఆధారపడి ఉంది. భూమిపై నివసిస్తున్న మనకు భూమితో గల సన్నిహిత సంబంధాన్ని కాదనలేం. అలాంటి భూమిని, భూమికోసం పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనపై ఉంది. మొక్కలను నాటడం, పర్యావరణాన్ని రక్షించడం హానికరమైన వ్యర్థాలను తగ్గించడం, పునరుత్పాదకేతర శక్తి వనరులపై ఆధారపడే పరిస్థితులను అధిగమించి,కాలుష్యానికి అడ్డుకట్ట వేయడం తక్షణ కర్తవ్యం.ధరిత్రి పరిరక్షణ కోసం ప్రపంచస్థాయిలో అవగాహన కలిగించడం, ప్రపంచ భూ పరిరక్షణ దినోత్సవం ప్రధాన ధ్యేయం. పరిశ్రమల వలన, మోటారు వాహనాల వలన వాయు కాలుష్యం పెరిగి పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి ఉందని అంతర్జాతీయ సమాజం ఏనాడో గుర్తించింది. పర్యావరణ సమస్యల వలన భూగ్రహానికి ఎదురయ్యే ప్రమాదాన్ని నివారించడానికి అనేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 1969వ సంవత్సరంలో శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన యునెస్కో సమావేశంలో భూమి ప్రాధాన్యతను గుర్తించి, భూమి కోసం ఒక ప్రత్యేక దినోత్సవం కేటాయించాలని ప్రతిపాదించడం జరిగింది. తర్వాత జరిగిన అనేక చర్చల అనంతరం భూసంరక్షణ కోసం 1970వ సంవత్సరం నుండి ప్రతియేటా ఏప్రిల్ 22వ తేదీన 'ప్రపంచ ధరిత్రీ' దినోత్సవం జరుగుతున్నది. గతంలో జరిగిన ప్రపంచ ధరిత్రీ దినోత్సవాలకు కొనసాగింపుగా జరుగుతున్న ఈ సంవత్సరంపు వరల్డ్ ఎర్త్‌డే ఇన్వెస్ట్ ఇన్ అవర్ ప్లానెట్ అనే అంశంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అడవులను నరికివేయడం,శిలాజ ఇంధనాల వినియోగం ముఖ్యంగా బొగ్గు వినియోగం పెరగడం, గృహాల్లో వినియోగించే ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం వలన భూతాపం పెరుగుతున్నది. భూగోళంలో వాతావరణ మార్పులు సంభవిస్తున్నాయి. గ్రీన్‌హౌస్ వాయువుల వలన భూగోళం వేడెక్కుతున్నది. కార్బన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ క్లోరోఫ్లోరో కార్బన్లు, హైడ్రోకార్బన్లు, మిథేన్ తదితర వాయువులను గ్రీన్‌హౌస్ వాయువులు అంటారు. పరిశ్రమల వలన రసాయనాల వ్యర్థాల వలన ప్లాస్టిక్ వినియోగం వలన భూగోళం పెను ముప్పు ఎదుర్కోవడం జరుగుతున్నది. భూతాపం వలన భారత్‌వంటి దేశాలతోపాటు చైనా, బంగ్లాదేశ్ వంటి పలు దేశాలు పలు సమస్యలను ఎదుర్కోబోతున్నాయి. న్యూయార్క్ లండన్ బ్యాంకాక్, ముంబై వంటి అనేక సముద్రతీర నగరాలకు పెను ముప్పు ఏర్పడబోతున్నది. కోట్లాది సంవత్సరాల క్రితం మహా విస్ఫోటనం ఫలితంగా భూమి ఏర్పడిందనే వాదన ప్రచారంలో ఉంది. భూమి ముందు ఏర్పడిందా, ఇతర గ్రహాలు ముందు ఏర్పడ్డాయా అనే సందేహానికి ఈనాటికీ స్పష్టమైన సమాధానం దొరకలేదు. భూమికి సంబంధించిన ఎన్నో ప్రశ్నలను ఛేదించడానికి శాస్త్రవేత్తలు నిరంతరం తపిస్తున్నారు. భూమి ఏర్పడినతర్వాత భూమిపై జీవించడానికి అనేక వనరులు ఏర్పడ్డాయి. దీనితో జీవజాలం ఏర్పడింది. మానవులతోపాటు వివిధ రకాల జీవరాశులు ఉద్భవించి మనుగడ సాగిస్తున్నాయి. ఇతర జీవరాశుల కంటే మానవ జాతి అత్యంత శక్తివంతమైనదిగా రూపాంతరం చెందింది. మానవుని తెలివితేటల నుంచి ఆలోచనా జ్ఞానం నుంచి సైన్స్ ఆవిర్భవించింది. శాస్త్రీయ ఆలోచనల ఫలితంగా ఎన్నో మార్పులు



రేపు ప్రపంచ 'భూ'సంరక్షణ దినోత్సవం

భూగోళంపై సంభవించాయి. కాలక్రమంలో మానవ జాతిలో ఇతర జీవరాశులపై ఆధికృత, ఆధిపత్యం పెరిగింది.మానవుల్లో దూరదృష్టి, విచక్షణ నశించి, స్వార్థం పెరగడం వలన సువిశాలమైన భూగ్రహం ప్రమాదంలో పడింది. ఒకప్పుడు అందమైన ప్రకృతిలో ఆరోగ్యకరమైన పర్యావరణంలో జీవించే పరిస్థితులు నేడు తలకిందులైనాయి.జనాభా విపరీతంగా పెరిగింది. అవసరం లేకపోయినా ఇబ్బడిముబ్బడిగా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. పెరిగిన విలాసవంతమైన జీవన విధానం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నది. నగర జీవనం అస్తవ్యస్తంగా మారింది. అడవులు నశించిపోతున్నాయి. పచ్చదనంతో వికసించిన ప్రకృతి నేడు దీనావస్థను చవిచూస్తున్నది.మానవ జీవన విధానంలో సహజ సిద్ధమైన పద్ధతులు నశించి పోయాయి. విషవాయువుల వలన వాతావరణం కలుషితమైపోయింది. గాలి,నీరు, ఆహారం కలుషితంగా మారింది. మానవ అవసరాల కోసం సృష్టించుకున్న అనేక విధానాలు మానవ విధ్వంసానికి దారితీస్తున్నాయి. పెరిగిన అవసరాలు భూమిపై సహజసిద్ధమైన వాతావరణాన్ని విచ్ఛిన్నం చేశాయి. పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం, వ్యవసాయరంగంలో వినియోగిస్తున్న రసాయనాలు,పెరిగిన అభివృద్ధి మానవమనుగడకు ముప్పుగా మారింది. ప్లాస్టిక్ వినియోగం నిత్య జీవితంలో పెనవేసుకుపోయింది. వందల కోట్ల టన్నుల ప్లాస్టిక్ భూమిలోను, సముద్రాల్లోను పేరుకుపోయింది. ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వేలాది సంవత్సరాల కాలం పడుతుంది. ప్లాస్టిక్ తగలబెట్టడం వలన కాలుష్యం మరింత పెరుగుతున్నది. స్వల్పస్థాయిలో జరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వలన పెద్దగా ప్రయోజనం లేదు. ప్లాస్టిక్ తయారీ యూనిట్లను మూసివేయకుండా ప్లాస్టిక్ వాడుతున్న ప్రజలపైన, వ్యాపార సంస్థలపైన కొరడా ఝుళిపించడం వలన ప్రయోజనం లేదు.ప్లాస్టిక్ వినియోగం ఇలాగే కొనసాగితే భూగోళం ప్లాస్టిక్ నిలయంగా మారి, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. బొగ్గు, పెట్రోలు, సహజ వాయువు వంటివి శిలాజ ఇంధనాలు. కార్బన్ డై ఆక్సైడ్ ప్రధానంగా ఉండే ఇంధనాల వాడకం వలన పర్యావరణం దెబ్బతింటున్నది. వాహనాల్లో వినియోగించే ఇంధనాలు వాతావరణాన్ని నాశనం చేస్తున్నాయి. సహజమైన వనరుల ద్వారా లభ్యమయ్యే ఇంధన వనరులను వినియోగంలోకి తీసుకురావాలి. పునరుత్పాదక ఇంధన శక్తి వినియోగం పెరగాలి. బయోఎనర్జీ సూర్యరశ్మి, గాలి వలన లభించే శక్తి వనరులను శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా వినియోగించాలి. భూమిపై అనేక జీవరాశులు నివసిస్తున్నాయి.అయితే వాటిలో చాలా జీవరాశులు అంతరించిపోతున్నాయి. పంటపొలాల్లో ఉండే సహజమైన జీవజాతి మనం వినియోగించే పురుగు మందులు, ఇతర రసాయనాల వలన నశించిపోతున్నది. కాలుష్య కారకాల వలన మనతో మమేకమై జీవించే జీవజాతులు అంతర్ధానమై పర్యావరణానికి శాపంగా మారుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భూ ఉపరితలం వేడెక్కిపోవడం, సముద్రజలాలు కలుషితం కావడం వలన జరుగుతున్న పరిణామాలు భయంకరంగా ఉండబోతున్నాయి. ప్రపంచ జనాభా 8 బిలియన్లకు చేరుకుందని కొన్ని గణాంకాలు సూచిస్తున్నాయి. భారత జనాభా 140 కోట్లకు పెరిగిందనే అంచనాలున్నాయి. జనాభా విస్ఫోటనం ప్రకృతిపైన, పర్యావరణంపైన పెను ప్రభావం చూపుతున్నది. జనావాసాల కోసం అడవులను నరికివేస్తున్నాం. రవాణా సౌకర్యాల కోసం పచ్చని భూములు హరించుకుపోతున్నాయి. ఆధునిక నాగరికత పేరుతో మానవ ప్రేరిత కాలుష్యాలు పెరిగిపోతున్నాయి. మనం వినియోగించే ప్రతీ వస్తువు కాలుష్యానికి కారణమవుతున్నది. ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోతున్నది. కేవలం రీసైక్లింగ్ ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు పరిష్కారం కాదు.ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, కాలుష్యరహితమైన వస్తువుల వినియోగానికి దోహదం చేయాలి. ప్రజలను సహజసిద్ధమైన జీవనశైలికి సంసిద్ధం చేయాలి. భోగాలు పెరిగితే రోగాలు పెరుగుతాయన్న నానుడి అక్షరసత్యం. మానవ సుఖసౌఖ్యాల కోసం ఏర్పడిన సైన్స్‌పరిశోధనల ద్వారా అనేక ఆవిష్కరణలు వెలువడ్డాయి. విచక్షణతో సైన్స్‌ను వినియోగించుకోవడమే ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు మూలకారణం. సైన్స్ సమస్యలకు కారణం కారాదు. ఆధునిక జీవనం పేరుతో మన పూర్వీకులు అపారమైన అనుభవ అందించిన అపారమైన అలనాటి జీవన సారాంశాన్ని జీవన విధానాన్ని హేళన చేసి,అనేక కష్టాలను కొనితెచ్చుకొన్నాం. ఇకనైనా సహజ సిద్ధమైన జీవనానికి అలవాటుపడాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నాగాలాండ్, మిజోరం,మేఘాలయ వంటిప్రాంతాల్లో జీవవైవిధ్యం ఇంకా పరిరక్షించబడుతున్నది. ప్రకృతి సిద్ధమైన జీవన విధానం వలన గిరిజనులు ఇతర కొండప్రాంత ప్రజలు జీవించేచోట పలు జీవరాశుల మనుగడ కొనసాగుతున్నది. జీవవైవిధ్యమే ప్రకృతిలో చోటుచేసుకుంటున్న పలుసమస్యలకు పరిష్కారం. తాత్కాలిక ఉపశమన మార్గాలు శాశ్వత పరిష్కారం కాజాలవు. పర్యావరణ సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు కనుగొనాలి. ●

మానవుని చొరవను, స్వేచ్ఛను హరించడం ద్వారా అతని ప్రవర్తనను, నడవడిని తీర్చిదిద్దలేం.


అబ్రహాం లింకన్

మనపట్ల ఎదుటివారు మంచిగా ప్రవర్తించేదీ లేనిదీ మన వైఖరిపై ఆధారపడి ఉంటుంది.


నెహ్రూ

## ప్రజావాక్కు



### గోప్యత అవసరమా?

ఒక ప్రత్యేక విమానంలో వచ్చిమరీ ముఖ్యమంత్రి గారికి ఆశీస్సులు ఇచ్చిన స్వామీజీ వ్యవహారంపై టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి గారి వివరణ మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఈ స్వామీజీ గారినేపథ్యం చూస్తేవారికి లాబీయింగ్ తప్పితే ప్రత్యేక అద్భుత శక్తులేమీ లేనట్లు అర్థమవుతున్నది. అసలు వారిని టిటిడిప్రత్యేక ఆహ్వానితునిగా నియమించడానికి ఎవరు సిఫార్సు చేశారు.ఇప్పుడు వారికి ఆహోదా లేకపోయినావారు తిరుమలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రముఖులతోపాటు స్వామి వారి దర్శనం కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటున్నారు. వారు విజయవాడ ఎందుకు వచ్చారు. ముఖ్యమంత్రి గారిని ఆరు గంటలపాటు ఆశీర్వదించారంటే నమ్మశక్యంగా లేవు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం సవివరంగా ఒకప్రకటన చేయాలి. లేకుంటే లాబీయింగ్ కోసమే వచ్చారని ప్రజలు భావిస్తారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది.ముఖ్యమంత్రి ఇప్పటికేవారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు.అయితే పలువురు మంత్రులు, అధికారపార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికారపార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేదిసుస్పష్టం.అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి ఎలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి?వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అసత్యప్రచారం

**ఇటీవలకాలంలో** మనదేశంలో ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి. కారణం ఏదైనా మనిషి మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది పిరికివాళ్లు చేసేపని. మనం పుట్టినప్పుడు ఏమి తెచ్చుకోలేదు. పోయేటప్పుడు ఏదిరాదు. అటువంటప్పుడు ఉన్నప్పుడు అహంకారపడరాదు. లేనప్పుడు బాధపడరాదు. అన్నవస్త్రాలకు లోటులేకుండా ఉంటే చాలు. ప్రభుత్వాలు కూడా పేదలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నాయి. మరి ఆత్మహత్యలెందుకు?

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### వేడిమి తీవ్రం

**ఈయేడు** వేసవి తీవ్రత దేశమంతా ఎక్కువగా ఉంది. అత్యధిక వేడిమి నమోదవుతుంది. మహారాష్ట్రలో జరిగిన ఒక భారీ బహిరంగ సభలో 13 మంది మరణించడం, మరో ఎనిమిది మంది ఆసుపత్రిపాలవ్వడం వేసవి తీవ్రతను తెలియబరుస్తోంది. నడి వేసవిలో పూర్తిస్థాయి జాగ్రత్తలుతీసుకోకుండా మిట్టమధ్యాహ్నం లక్షలాది మందితో సభనిర్వహించడం అనుచితం అయినప్పటికీ ఈ నివారింపదగ్గ మరణాలు అందరికీ కనువిప్పుకావాలి. ముఖ్యంగా ఉదయం11గంటల నుండి మధ్యాహ్నం మూడుగంటల వరకూ ఎండలో తిరగరాదు. వీలైనంత మేరకు నీడపట్టున ఉండాలి. అధికార వర్గాలు, రాజకీయ పార్టీలు ఆ సమయంలో సభలు,ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండాలి. తప్పనిసరిఅయితే మంచినీళ్ల అందుబాటు,నీడ,గాలి వీచే ఏర్పాట్లు, ప్రాథమికచికిత్స అందుబాటులో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి.

-డా.డి.వి.జి శంకరరావు, పార్వతీపురం

### బలవుతున్న సామాన్యులు

**ప్రభుత్వం** పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమంపేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తునుముందే ఖాయం చేసుకుంటున్నారు.అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగా వేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజా బలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

### పెరుగుతున్న కొవిడ్ కేసులు!

**రాష్ట్రంలో** కొవిడ్‌కేసులు, మరణాలు క్రమంగా పెరుగుతున్నాయి. అయినా రాష్ట్ర ప్రభుత్వం కావలసిన జాగ్రత్త చర్యలు చేపట్టినదాఖలాలు మృగ్యం.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్లు పనిచేయడం లేదు. మెడికల్ కిట్లు లేని పరిస్థితి. మందులు, సిబ్బంది కొరత చెప్పనవసరంలేదు. 108అంబులెన్స్ వాహనాలు మొరాయిస్తున్నాయి. మహాప్రస్థానం అంబులెన్స్ సేవలు ఎప్పుడో నిలిపివేశారు.కేంద్రం నిధులు ఇచ్చినా కొవిడ్ వైరస్‌తో మరణించిన వారి కుటుంబాలకు ఇంకా పూర్తిస్థాయిలో చెల్లింపు జరగలేదు.వేతనాలు,పెండింగ్ బిల్లుల చెల్లింపులు అస్తవ్యసం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# హింసకు చరమగీతం ఎప్పుడు?


ఐ.పి.రావు

చరిత్ర పుటల్లో అనేక చీకటి అధ్యాయాలు, కన్నీటి గాథలు, అంధకార సంఘటనలు మనం అందరం ఏదో సమయంలో అధ్యయనం చేసిన వాళ్లమే. ముఖ్యంగా మత మారణహోమాలు క్రూసేడులు, జాత్యహంకారంతో హిట్లర్ చేసిన మారణకాండ, దక్షిణ ఆఫ్రికా, అమెరికా వంటి దేశాల్లో జాతివివక్షత, భారత్‌లో అగ్రకులాల దాడులు, పేదలపై ధనికుల దాడులు, గోద్రా అల్లర్లు, స్వేచ్ఛ కోసం పోరాడితే మరణశిక్షలు, ప్రశ్నిస్తే ప్రాణాలు తీసేయడం, వలసపాలకుల దౌర్జన్యాలు, జలియన్ వాలాబాగ్ ఉదంతం ఇలాఒకటేమిటి అనేక చీకటికోణాలు. అందుకే శ్రీశ్రీ ' ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం, నరజాతి సమస్తం పరపీడన పరాయత్వం' అన్నారు. దీనికంతటికి కారణం మానవుని స్వార్థం, ఆధిపత్యమే. ఒక వ్యక్తిపై లేక సమూహంపైన కొందరి ఆర్థిక,రాజకీయ, సామాజిక ఆధిపత్యమే అని సూక్ష్మంగా గ్రహించవచ్చు. సాటి మానవులను తోటి వారిగా (అందరూ సమానమే) అనుకోలేనంత కాలం ఈ అమానుష సంఘటనలు జరుగుతూ చీకటి చరిత్రకి పునాదులు వేస్తూనే ఉంటారు. ఇక ఇటీవల కాలంలో మయన్మార్‌లో జుంటా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశమైన 100 మందిపై ఆకాశమార్గాన వారిపై బాంబులు కురిపించి హాతం చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంఘటన మనం చూశాం. దక్షిణ సూడాన్‌లో దాడులు, నిత్యం అట్టుడుకుతున్న ఇజ్రాయెల్, పాలస్తీనా గొడవలు, ఆఫ్రికా, అఫ్ఘనిస్థాన్, పాక్ వంటి ప్రదేశాల్లో తరచూ జరుగుతున్న దాడులు.మానవ మారణకాండకు నిలువెత్తు నిదర్శనంగా మన అందరినీ ప్రశ్నిస్తున్న సంఘటనలు. మానవత్వమా నీవెక్కడ? అనే ప్రశ్న. ఈ పరిణామాలు పూర్తిగా కాలగర్భంలో కలిసిపోవాలంటే ముందుగా పాలకుల విధానాలు, స్వభావాలు మారాలి. కుల,మత, జాతి లింగ ప్రాంతీయ భాషా వంటి ఆధారంగా చేసే పాలనకు చరమగీతం పాడాలి. ముఖ్యంగా మనలాంటి దేశంలో రాజకీయాలను మతానికి ముడిపెట్టే ధోరణికి స్వస్తిపలకాలి. లౌకిక విధానాన్నిఅమలు చేయాలి. మతమౌఢ్యంతోనే దాదాపు ఈ ప్రపంచంలో జరుగుతున్న దాడులు అధికంగా నమోదు అవుతున్నాయి. మనదేశంలో కూడా వివిధ మైనారిటీ వర్గాల వారి మీద, అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల మీద జరిగిన దాడులు కోకొల్లలు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఐదు సంవత్సరాలు పూర్తయినా భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 72 సంవత్సరాలు అయినా, అందరికీ సమానమైన హక్కులు లభించకపోవడం గమనార్హం. అనేక మంది పాలకులు పార్టీలు రాజ్యాంగ బద్ధంగా ప్రమాణం చేసినా, పరిపాలనలో మాత్రం కొన్నిఉన్నత వర్గాల ప్రజలకు అనుకూలంగా పాలన అందించడం జరుగుతుంది. ఇది వాస్తవం. ఇకనైనా పాలకుల విధానాలు, స్వభావాలు మారాలి. ముఖ్యంగా యువత నేటి పాలకుల విధానాలపై విశ్లేషణ చేయాలి. ముఖ్యంగా ఈ ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో ముందుకు సాగాలి. మధ్యయుగాల సంకుచిత భావాలకు స్వస్తిపలకాలి.శాంతియుతంగా సామ్యవాద భావాలతో కదలాలి. అమెరికా వంటి దేశాల్లో గన్‌కల్చర్ పెరుగుతూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన పెరగాలి. ముఖ్యంగా అమెరికా తన ఆధిపత్య ధోరణులకు స్వస్తిపలకాలి. ప్రపంచం అంతానా గుప్పిట్లో ఉండాలనే తపననుంచి బయటపడాలి. పరోక్షంగాయుద్ధాన్ని ప్రోత్సాహిస్తున్న 'నాటో' తన ఆలోచనలను సమీక్షించుకోవాలి. ఐక్యరాజ్యసమితి పనితీరు మెరుగుపరుచుకోవాలి. వివిధ దేశాల మధ్య సమస్యలను చర్చల ద్వారానే పరిష్కారం అందివ్వాలి. శరణార్థులు, వలసలు అరికట్టేందుకు చర్యలు చేపట్టాలి. ప్రతీ దేశం ప్రజాస్వామ్య పాలన పాటించడం ద్వారానే ఈఅమానుష మానవ మారణకాండకు స్వస్తిచెప్పగలరు. ప్రపంచంలోనే మొట్ట మొదటి మానవ హక్కులను ప్రకటించి మాగ్నాకార్ట్ ప్రస్తుతం ఉన్న ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన, వివిధ దేశాల రాజ్యాంగాలు ఆయా దేశాల ప్రజలకు ఇచ్చిన హక్కులు, భద్రత ఈ యావత్ ప్రపంచంలో ఉన్న మానవాళికి అందించిన సమానంగా జీవించే హక్కుకు రక్షణగా ఉంటాయి. అన్నిటికంటే ముఖ్యంగా అందరికీ విద్యఅందించుటకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడు మాత్రమే ప్రతీ ఒక్కరూ కులం,మతం,ప్రాంతం, వర్గం భాష లింగ వంటి సంకుచిత భావాలకు స్వస్తిచెప్పి సర్వేజనా సుఖినోభవంతు అనే భావనతో ఈ ధరణిపై విరాజిల్లుతారు. ●

# పాలనాయంత్రాంగానికి వెన్నెముక పౌర సేవలు

రామ కిష్టయ్య సంగనభట్ల

జాతీయ పౌర సేవల దినోత్సవం ఏప్రిల్ 21న దేశ వ్యాప్తంగా ప్రతియేటా నిర్వహిస్తారు. భారత పౌర సేవలు, (సివిల్ సర్వీసెస్) అంటే ప్రభుత్వ అధికారులు దేశానికి, ప్రజలకు చేసే సేవలు. భారత పరిపాలనా వ్యవస్థలో ఈ భారత పౌర సేవలు అతిముఖ్యరంగం. భారతీయ పార్లమెంటరీ ప్రజాతంత్ర వ్యవస్థలో పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించే గురుతర బాధ్యత ఈ రంగానిది. ప్రజాస్వామ్యంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు ప్రభుత్వంలో ఉంటూ మంత్రులుగా వ్యవహరిస్తారు. అలా కొద్దిమంది ప్రజాప్రతినిధులు పరిపాలన సాగించడం సాధ్యం కాని విషయం. సేవారంగంలో గల సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే బాధ్యతను పౌరసేవల అధికారులు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రతినిధులుగా శాసనకర్తలుగా, మంత్రులు పాలసీలను తయారు చేస్తే, సేవారంగం వాటిని అమలుపరుస్తుంది. పౌర సేవల వ్యవస్థ పరిపాలన యంత్రాంగానికి వెన్నుముక లాంటిది. ఇది రిపబ్లిక్ ఆఫ్ఇండియా శాశ్వత కార్యనిర్వాహక శాఖ.ప్రభుత్వం రూపొందించిన విధానాలను, పథకాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు జరిపే బాధ్యత పౌర సేవకులదే. పౌర సేవల విభాగాలు మూడుగా విభజింపబడ్డాయి. ఇవి రాజ్యాంగ అధికారాలచే ఏర్పాటు చేయబడ్డాయి. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లతోపాటు సెంట్రల్ గ్రూప్ ఏ అండ్ గ్రూప్‌బి తదితర సర్వీసులు. ప్రస్తుతం అమలులో ఉన్న భారత పౌరసేవారంగం (ఇండియన్ సివిల్‌సర్వీసెస్) పూర్వ బ్రిటిష్ ఇండియా భారత ప్రజాసేవ విధానాలపై ఆధారపడి భారత విభజన జరిగిన 1947 తరువాత నుండి అమలులోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రజలు వారి వారి ప్రాథమిక హక్కులను పొందేలా చూడాలన్న ఉద్దేశ్యంతో జాతీయపౌర సేవల సంస్థ 2016 ఏప్రిల్ 21ఈ పౌర సేవల దినోత్సవాన్ని ప్రారంభించింది. పౌర సేవల అధికారుల పనుల కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, ప్రశంసించేందుకు పౌర సేవల దినోత్సవాన్ని ప్రతియేడాది నిర్వహిస్తున్నారు. బ్రిటిష్ కాలంలోనే పౌర సేవలు అనే పదం పుట్టింది. వారన్ హెస్టింగ్స్, చార్లెస్ కార్న్ వాలిస్, ఈ సేవలకు పునాదులు వేశారు. బ్రిటిష్ రాజ్ నుంచి పూర్తిగా స్వేచ్ఛ విముక్తులై తర్వాత




అడ్మినిస్ట్రేటివ్ విధానాన్ని పరిపాలనా విభాగం చూసుకునేది. భారతీయుల పౌర సేవల స్థానంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులను తీసుకొచ్చారు. బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియన్ సివిల్ సర్వీస్ భారత స్వతంత్ర ప్రతిపత్తి అనంతరం ఆల్ ఇండియా సివిల్ సర్వీస్‌గా మారింది. ఏప్రిల్ 21, 1947న స్వదేశీ పార్లమెంటు సభ్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖిల భారత సేవలను ప్రారంభించారు.1947లో ఢిల్లీలోని మెట్‌కాల్ఫ్ హౌస్‌లో స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ ఆఫీసర్ల ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించిన రోజు జ్ఞాపకార్థం ఈ తేదీని ఎంచుకున్నారు. అతను సివిల్ సర్వెంట్లను స్టీల్ ఫ్రేం (ఉక్కు చట్టం) ఆఫ్ ఇండియాగా పేర్కొన్నాడు. అటువంటి మొదటి కార్యక్రమం 21 ఏప్రిల్ 2006న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. పౌర సేవల అధికారులు కేంద్రప్రభుత్వం, రాష్ట్రాలు, పబ్లిక్ రంగసంస్థలలో పట్టున్న, వ్యూహాత్మక స్థానాలున్నవారు. ఈ అధికారులు ప్రభుత్వ విధానాలను అమలు పరచి పర్యవేక్షిస్తారు. ప్రభుత్వం వారు చేపట్టే పనులకు, విధానాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉన్నతమైన సేవలందించిన వ్యక్తులకు బృందాలకు పురస్కారాలను ప్రదానం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన చాలా మంది అధికారులకు వారి అసాధారణమైన సేవలకు గుర్తింపుగా ప్రధానమంత్రి పురస్కారాన్ని ఇస్తారు. అత్యుత్తమ సేవలను అందించిన వారికి 'ప్రధాన మంత్రి' అవార్డును ఇస్తారు. పౌర సేవల విషయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి భవిష్యత్తులో ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలోనన్న అంశంపై పౌరసేవల ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పౌరసేవల గురించి, పౌరుల హక్కుల గురించి గ్రామస్థాయిలో గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కలిపిస్తారు. విశ్వవిద్యాలయ పట్టభద్రులు, ఫైబడి విద్యగల వారిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఒక ప్రత్యేక పరీక్షా విధానం ద్వారా సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహించి అర్హత పొందినవారిని ఆయా సేవా రంగాలలో నియమిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలకు వినూత్న ఆవిష్కరణలకు చెందిన కేటగిరిలలో పురస్కారాలను ఇస్తుంటారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, దీన్‌దయాల్ ఉపాధ్యాయ కౌసల్ యోజన, నమామిగంగే యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్, డిజిటల్ చెల్లింపుల వంటి కీలక కార్యక్రమాల అమలు ప్రాతిపదికన అవార్డుల ప్రదానం చేస్తారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నవీన భారతానికి ఎంతో కీలకంగా ఉంటున్నాయి. నూతన భారత కలలను సాకారం చేసేందుకు ఈ అవార్డులను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అతిక్‌సోదరుల హత్య క్రైమ్ సీన్ చూపించిన హంతకులు!



**ప్రయాగరాజ్, ఏప్రిల్ 20:** గ్యాంగ్‌స్టర్, రాజకీయ నేత మాజీఎంపి ఆతిక్ అహ్మద్ ఆతని సోదరుడిని హత్యచేసిన హంతకులను అరెస్టుచేసిన పోలీసులు ప్రస్తుతం వారితో సీన్‌రిక్రియేషన్ చేయించారు. ఇందుకు సంబంధించి ముగ్గురు హంతకులను హత్యజరిని ప్రాంతానికి తీసుకువచ్చి వారితో సీన్ ఎలా జరిగిందీ చేసి విడియో చిత్రించారు. ఆతిక్‌సోదరులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సందర్భంలో రిపోర్టర్లుగా వచ్చిన ముగ్గురు కిల్లర్లు పాయింట్ బ్లాంక్‌రేంజిలో కాల్చి చంపారు. యుపి పోలీస్ ప్రత్యేక దర్యాప్తుబృందం సిట్ ఇందుకు సంబంధించి క్రైమ్‌సీన్ పునర్నిర్మాణంకోసం ఇద్దరు వ్యక్తులను రప్పించింది. పోలీసులు ముగ్గురు హంతకులను అదే స్పాట్‌కు తీసుకువెళ్లారు. ఏ ఆసుపత్రికి అయితే తీసుకువెళ్లారో అక్కడికే సరిగ్గా అదే ప్రాంతానికే తీసుకునివెళ్లారు. క్రైమ్‌సీన్‌లో ఇద్దరు వ్యక్తులు మెల్లిగా నడుస్తుండగా రిపోర్టర్ల గుంపులో నెమ్మదిగా అడుగులువేస్తుండటం, పోలీసులు వారిని అనుసరిస్తుండటం వంటివి కొనసాగించారు. తర్వాత ఒక వ్యక్తి ఆతిక్ అహ్మద్ తలపైకి గురిపెట్టి పాయింట్ బ్లాంక్‌లో కాల్చినట్లుగానే అక్కడకూడా క్రైమ్‌సీన్ చిత్రించారు. మరో ఇద్దరు అనేకపర్యాయాలు గ్యాంగ్‌స్టర్ సోదరుడిపైనా కాల్పులుజరిపారు. కొద్దిసెకన్లలోనే పోలీసులు ఈ ముగ్గురినీ నేలమీదికి వొంచి పట్టుకున్నారు. హత్యజరిగిన రోజు ఎలా జరిగిందో అదేసీన్‌ను మళ్లీ చిత్రించారు. యుపి ప్రభుత్వం నియమించిన న్యాయవిచారణకమిటీ కూడా ఈ క్రైమ్‌సీన్‌ను చూసింది. అంతకుముందు హంతకుల్లో ఒకడయిన లవ్లీష్ తివారికి చెందిన ముగ్గురు స్నేహితులను యుపిలోని బండా రైల్వేస్టేషన్‌లో ఉండగా అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు సన్నిసింగ్, అరుణమౌర్యలను కూడా సీన్‌కు రప్పించారు. వీరిలో సన్నిసింగ్ నాయకత్వంలోనే ఈషూటౌట్‌నిర్వహించినట్లు తేలింది. జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయి తరహాలో పాపులర్ కావాలన్న లక్ష్యంతోనే ఈ భారీ హత్యకు కుట్రపన్నినట్లు చెపుతుండటం విస్తుపోయే అంశం. అందరూ 20 ఏళ్లలోపే ఉన్నారు. పోలీసులు పట్టుకునేంతవరకూ వారు జైశ్రీరాం అంటూ నినాదాలుచేసారు.

# ప్రపంచానికి బుద్ధుని బోధనలే మార్గదర్శకం



## బౌద్ధసదస్సులో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** శతాబ్దాలుగా భారత దేశం బుద్ధుడి బోధనలను పాటిస్తోందని ప్రధానిమోడీ తెలిపారు. గ్లోబల్ బుద్ధిస్ట్ సదస్సు సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ భారత్ అమృత్‌కాల్‌లో అభివృద్ధిచెందిన దేశంగా మారేందుకు అడుగులువేస్తున్నదన్నారు. భారత్ తన సంక్షేమం కోసమే కాకుండా యావత్‌ప్రపంచ సంక్షేమం కోసం ఇపుడు పనిచేస్తోందని పేర్కొన్నారు. గెలుపు ఓటములు పోరాటాలు యుద్ధాల సాక్షాత్కారలను త్యజిస్తేనే ఆనందంగా జీవించగలమన్న మోడీ వీటిని అధిగమించే మార్గం బుద్ధభగవానుడు బోధించాడని చెప్పారు. శతృత్వాన్ని శతృత్వంతో నాశనం చేయలేం కానీ ప్రేమతో జయించగలమన్నారు. అసలైన ఆనందం శాంతితో కలిసి ప్రశాంతంగా జీవించడంలోనే ఉందన్నారు. బుద్ధుడి బోధనలను అనుసరిస్తే ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ప్రధాని అన్నారు. భారత్‌ప్రపంచాన్ని గౌతమబుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదన్నారు. ప్రపంచం యుద్ధం అశాంతితో ఇబ్బందిపడుతున్నదన్నమోడీ శతాబ్దాలక్రితమే బుద్ధుడు ఈ సమస్యకుపరిష్కారంచూపించాడన్నారు. బుద్ధుడు చూపించిన మార్గంలో నడిస్తే భవిష్యత్తు ఉంటుందని సుస్థిరత చేకూరుతుందన్నారు. బౌద్ధ సదస్సు సందర్భంగా బుద్ధ ఎగ్జిబిషన్‌ను ప్రధానిమోడీ సందర్శించారు. బుద్ధుడి బోధనలను శతాబ్దాలుగా ఎంతోమందిని ప్రభావితంచేసాయన్నారు.

దేశప్రజలు తమ ప్రయోజనాలతోపాటుప్రపంచ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం అన్నారు. గురువారం ప్రారంభం అయిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సును భారత సాంస్కృతికశాఖ, ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 30దేశాలకు చెందిన సాధువులు హాజరయ్యారు. బుద్ధిజంపై అపారమైన విజ్ఞానం ఉన్న అమెరికా నిపుణులు ప్రొఫెసర్ రాబర్ట్‌థురమన్ కీలక ప్రసంగం చేయనున్నారు.

భారత దేశంలోప్రాచీన బౌద్ధ వారసత్వాన్ని వెలికితీసేందుకు థుర్‌మన్‌చేసిన కృషికిగాను 2020లో ఆయనకు పద్మశ్రీ అవార్డులభించింది.

# రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కరోనా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** దేశంలో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. దేశంలో పాజిటివ్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కరోనా బారినపడ్డారు. గురువారం ఆయనకు కొవిడ్ పరీక్ష నిర్వహించగా, టెస్టుల్లో పాజిటివ్‌గా తేలింది. దీంతో రాజ్‌నాథ్‌సింగ్ హోం క్వారంటైన్‌లో ఉన్నారు. అయితే రాజ్‌నాథ్‌సింగ్ గురువారం వైమానిక దళం కమాండర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి ఉంది. కాగా కొవిడ్ టెస్టులో పాజిటివ్‌గా తేలడంతో ఆయన ఆ ఈవెంట్‌కు దూరం అయినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. స్వల్పంగా కరోనా లక్షణాలతో రాజ్‌నాథ్ బాధపడుతున్నారని, డాక్టర్ల బృందం ఆయన్ను పరీక్షించిందని, వారి సూచన మేరకు రెస్టు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# కర్ణాటక అత్యంత సంపన్న అభ్యర్థిపై ఐటి దాడులు

## గదినిండా దుస్తులు, చెక్కులు, గృహ సామగ్రి లభ్యం

**బెంగళూరు, ఏప్రిల్ 20:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అత్యంత సంపన్నుడయిన అభ్యర్థి ఇంటిపై ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహించారు. దాడుల్లో ఒక గదినిండా చీరెలు, స్యూట్లు, చెక్కులు నిండి ఉన్నట్లు గుర్తించారు. గదిలో వేలకొద్దీ చీరెలు, స్యూట్లు ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటన్నింటినీ గుర్తించారు. కాంగ్రెస్‌నుంచి ఇటీవలే సస్పెండ్ అయిన నాయకుడు యూసుఫ్ షరీఫ్ అలియాస్ కెజిఎఫ్ బాబు ఇంల్లు కార్యాలయాలు అన్నింటిపైనా దదాడులు సోదాలునిర్వహించారు. కవరప్ప లేఔట్‌లో ఉన్న రుక్సానా పేలస్ పేరిట ఉన్న బాబునివాసంఆనికి ఉదయం 5.30 గంటలనుంచే ఈ సోదాలు ప్రారంభించారు. బాబు ఆదాయపు పన్ను ఎగవేసినట్లు అధికారులు అనుమానించి వీటిపై సోదాలు నిర్వహించారు. కెజిఎఫ్ స్వస్థలం అయిన బాబు రైల్వే స్క్రాప్ అమ్మకాలతో భారీ ఎత్తున సొమ్ములు కూడబెట్టు కున్నారు. 13.43 కోట్ల పన్నులు చెల్లించాలన్న ఐటిశాఖ నోటీసులపై బాబు అప్పీలు చేసారు. 1105 రూపాయల చొప్పున వేలాది చెక్కులకు కూడా గుర్తించి వాటిని స్వాధీనంచేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసేందుకు బాబు ప్రయత్నించి విఫలం అయ్యారు. చిక్‌పేట్‌ఖంచి ఆయన భార్య షాజియా తరన్నుమ్ ఇపుడు స్వతంత్ర అభ్యర్థిగాపోటీలో ఉన్నారు. ఎన్నికల ఉచితాలకోసం పంపిణీచేసేందుకు వీటిని సిద్ధంచేసినట్లు ఆదాయపు పన్నుశాఖ అధికారులు అనుమానిస్తున్నారు. బెంగళూరు ప్రాంతీయ ఐటి కమిషనర్ అమ్లన్ ఆదిత్య బిస్వాస్, బిబిఎంపి స్పెషల్‌కమిషనర్ హరీష్‌కుమార్ డిప్యూటి కమిషనర్ పోలీస్ ఆర్‌శ్రీనివాసగౌడ దాడుల సమయంలో అక్కడే ఉన్నారు. ఓటర్లను ప్రసన్నంచేసుకునేందుకే వీటన్నింటినీ నిల్వచేసారని అనుమానిస్తున్నారు. ఇప్పటికీ వాటిని లెక్కిస్తున్నట్లు ఐటి అధికారులు పేర్కొంటున్నారు. గదినిండా కూడా చీరెలు, ప్యాంట్లు, షర్టులతో నిండి ఉన్నాయని, వాటిలో కొన్ని చెక్కులు కూడా ఉన్నాయని అన్నీ కూడా 1105 రూపాయల వంతున ఉన్నట్లు వెల్లడించారు. ఈ దాడులతో లభించిన సొమ్మును స్వాధీనంచేసుకుని పోలీసులకు అప్పగించిన ఐటిశాఖ బాబు వ్యవహారాలపై ప్రత్యేక దర్యాప్తుచేస్తోంది. వీటన్నింటినీ కూడా తాను సామాజిక సేవలకు వినియోగిస్తానని, నగదు పంపిణీ, చెక్కులు, కిచెన్ పనిముట్లు వంటి వాటిని చిక్‌పేట్ నివాసులకు పంపిణీ చేస్తామని, మురికి వాడల్లో ఉన్న వారికి విశాలమైన ఫ్లాట్లను కూడా ఇస్తామని ఆయన అన్నారు.




కెజిఎఫ్ బాబు సతీమణి తన అఫిడవిట్‌లో తాను గృహిణి అని తనకు ఆదాయవనరులు అంటూ ప్రత్యేకంగా లేవని, చరాస్తులు సుమారు 40.59 లక్షలు మాత్రమే ఉన్నట్లు అఫిడవిట్ దాఖలుచేసారు. మరోవైపు బాబు గత ఏడాదిలోనే 46 కోట్ల రాబడులు సాధించారు.

ఆయన తన స్థిరాస్తులు 1538 కోట్లుగాను, 83 కోట్లు చరాస్తులుగాను ఉన్నాయని వివరించారు.

చరాస్తుల్లో రోల్‌సరాయిస్‌కారు రెండుకోట్లతో 2017లో కొనుగోలుచేసామని, తనకు అప్పులు కూడా 63 కోట్లవరకూ ఉన్నట్లు వివరించారు. గత ఏడాది బాబు ఆతని సతీమణిని మనీలాండరింగ్‌కేసుకింద ఇడి అధికారులు ప్రశ్నించారు. 2021 డిసెంబరులోనే బాబు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ టికెట్‌పై ఆయన ఎమ్మెల్సీగా పోటీచేసినా గెలవలేకపోయారు. ఆసమయంలో కెజిఎఫ్ బాబు తన ఆస్తులు 1743 కోట్లుగాప్రకటించారు.

# అదృశ్యమైన భారతీయ పర్వతారోహకుడి ఆచూకీ లభ్యం



**ఖాట్మండ్, ఏప్రిల్ 20:** నేపాల్‌లోని అన్నపూర్ణ పర్వతారోహణకు వెళ్లి అదృశ్యమైన భారతీయ పర్వతారోహకుడు అనురాగ్ మాలు ఆచూకీ లభ్యమైంది. కనిపించకుండా పోయిన మూడు రోజుల అనంతరం ప్రాణాలతో కనుగొన్నారు. అనురాగ్ మాలును సజీవంగా గుర్తించామని అతని సోదరుడు సుధీర్ తెలిపారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని, మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. కాగా రాజస్థాన్‌లోని కిషన్‌గఢ్‌కు చెందిన 34యేళ్ల అనురాగ్ మాల్ గత వారం కొంత మంది పర్వతారోహకులతో కలిసి నేపాల్‌లోని అన్నపూర్ణ పర్వతం అధిరోహించడానికి వెళ్లాడు. అయితే ఏప్రిల్ 170 క్యాంప్ నుంచి దిగుతుండగా 600 మీటర్ల ఎత్తులో నుంచి కిందపడిపోయాడు. అప్పటి నుంచి అతని కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని సెవెన్ సమ్మిట్ ట్రెక్స్ ఛైర్మన్ మింగ్మా షెర్పా తెలిపారు. ఈ క్రమంలో తాజాగా అతన్ని సజీవంగా గుర్తించారు. ఐక్యరాజ్యసమి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచవ్యాప్తంగా 8 వేల మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న 14 శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఉన్నారు. కాగా అనురాగ్ రెక్స్ కరమ్ వీర్ చక్ర అవార్డును పొందటమే కాకుండా భారత్ నుంచి 2041 అంటార్కిటిక్ యూత్ అంబాసిడర్‌గా ఎంపికయ్యాడు. ఇక అన్నపూర్ణ ప్రపంచంలోని పదవ ఎత్తైన పర్వతం. ఇది సముద్ర మట్టానికి 8,091 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ పర్వతం ప్రమాదానికి ప్రసిద్ధి చెందింది.

# లైసెన్స్ పునరుద్ధరణ కోసం విదేశీ సంస్థల ద్వారా ఆక్స్‌ఫాం ఒత్తిడి

## ఆ సంస్థపై కేసు నమోదు చేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** విదేశీ విరాళాల నియంత్రణ చట్టం(ఎఫ్‌సిఆర్‌ఎ) కింద లైసెన్స్ పునరుద్ధరణ కోసం విదేశీ సంస్థల ద్వారా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆక్స్‌ఫాం ఇండియా ప్రయత్నిస్తోందని సిబిఐ ఆరోపించింది. ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్స్ పునరుద్ధరణ కోసం ఆక్స్‌ఫాం చేసుకున్న దరఖాస్తు 2022 జనవరిలో తిరస్కరణకు గురైంది. ప్రభుత్వేతర సంస్థ ఆక్స్‌ఫాం నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపిస్తూ సిబిఐ కేసు నమోదు చేసింది. ఎఫ్‌సిఆర్‌ఎ లైసెన్స్ పునరుద్ధరణ కోసం యూరోపియన్ యూనియన్, అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్, ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆక్స్‌ఫాం ప్రయత్నించిందని సిబిఐ పేర్కొంది. ఈ సంస్థకు విదేశాల నుంచి అందుతున్న నిధులతో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలకు మద్దతు ఇస్తోందని సిబిఐ ఆరోపించింది. విదేశాల నుంచి వచ్చిన నిధుల్లో 20 శాతం మాత్రమే అడ్మినిస్ట్రేషన్ ప్రయోజనాల కోసం వినియోగించాల్సి ఉండగా, నిబంధనలను ఉల్లంఘించి 33 శాతం నిధులను వినియోగిస్తోందని సిబిఐ ఆరోపించింది. ఆదాయం పన్నుశాఖ గతేడాది సెప్టెంబర్‌లో ఆక్స్‌ఫాం ఇండియా, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థల్లో సర్వే నిర్వహించింది. ఆక్స్‌ఫాం ఆఫీస్ బేరర్ల స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఆదాయం పన్నుశాఖ అందించిన వివరాల ఆధారంగా నిధుల మళ్లింపుపై దర్యాప్తు జరపాలని సిబిఐని కేంద్ర హోంశాఖ ఈ నెల 5న ఆదేశించింది. మనీలాండరింగ్ జరిగిందేమో పరిశీలించడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు దర్యాప్తు నివేదికను అందించాలని హోంశాఖ సూచించింది. ఆదాయం పన్నుశాఖ అందించిన వివరాల ఆధారంగా ఆక్స్‌ఫాంపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.

# అమృత్‌పాల్ సింగ్ భార్య కిరణ్‌దీప్‌ను అరెస్ట్ చేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు



**అమృత్‌సర్, ఏప్రిల్ 20:** ఖలిస్థానీ సానుభూతిపరుడు, వారిస్ పంజాబ్ డె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ భార్య కిరణ్‌దీప్‌కౌర్(28) విదేశాలకు వెళ్లకుండా ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. బ్రిటన్ విమానం ఎక్కేందుకుగాను గురువారం ఆమె అమృత్‌సర్‌లోని శ్రీగురురామ్‌దాస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం గురువారం మధ్యాహ్నం 1..30కి లండన్‌కు విమానం బయలుదేరాల్సి ఉండగా..ఆ సమయానికి కాస్త ముందుగానే కిరణ్‌దీప్ అక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆమెను గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. లండన్‌కు ఎందుకు వెళ్తున్నారని ఆమెను ప్రశ్నిస్తున్నారు. కిరణ్‌కౌర్ బ్రిటీష్ పౌరురాలు. ఆమెపై పంజాబ్‌లోగానీ, దేశంలోగానీ ఎలాంటి కేసులు లేవు. అయితే, ఆమె యుకెలో ఉంటూ బబ్బర్‌ఖల్సా ఇంటర్నేషనల్‌లో క్రియాశీలక సభ్యురాలిగా పని చేస్తున్నారు. అయితే, ఆమె భర్త అమృత్‌పాల్ మార్చి 18న పోలీసులకు చిక్కినట్లే చిక్కి తప్పించుకున్నాడు. వేషాలు మారుస్తూ తిరుగుతున్నాడు. దాంతో, కిరణ్‌కౌర్‌తోపాటు అతని సన్నిహితులపై పంజాబ్ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే కిరణ్‌కౌర్‌ను ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు అమృత్‌పాల్‌కు విదేశీ నిధులు సమకూరుస్తున్నట్లు కిరణ్‌దీప్‌కౌర్‌పై ఆరోపణలున్నాయి. కిరణ్‌దీప్ లండన్ వెళ్లేందుకు ప్రయత్నించడంతో..అమృత్‌పాల్ కూడా లండన్ వెళ్లేందుకు ఏదైనా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడా..? అన్న దిశగా నిఘావర్గాలు ఆరా తీస్తున్నాయి.

# ప్రపంచదేశాల్లో 68.60 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.44 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచదేశాల్లో గురువారం నాటికి 68.60 కోట్లమందికి వైరస్‌సోకి 68.44 లక్షలమందిచనిపోయారు. మరో 39,564 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.86 కోట్లకుపైగా ఉంటే మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.35 లక్షలమంది చనిపోయారు. మరో 6420 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.72 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.60 కోట్ల మందిక ఇకరోనాసోకి వారిలో 16.26 లక్షలమందిచనిపోయారు. మరో 6725 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.17 కోట్లకుపైగా ఉంటే మరో 26.77లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.61 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,636 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 20.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా ఉంటే 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,164 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,15,183 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,693 మంది చనిపోయారు. మరో 4,75,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,191 మందిపరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.41 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 26,971 మంది చనిపోయారు. రికవరీలు 1.39 కోట్లవరకూ ఉంటే మరో 1,59,065 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు వెల్లడి అయింది.



# త్వరలోనే గూఢచర్య ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం

## ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్‌ఉన్

**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 20:** త్వరలోనే తాము గూఢచర్య ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ ప్రకటించారు. కొన్ని దేశాల దుందుడుకు, రెచ్చగొట్టే చర్యలను అడ్డుకోవడం కోసం అలాంటి ఉపగ్రహం అత్యవసరమని ఉన్ అన్నారు. ఇటీవల అమెరికా, దక్షిణకొరియా నిర్వహించిన సంయుక్త సైనిక విన్యాసాలను ఉద్దేశించి ఉన్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్పై శాటిలైట్ తయారీ ఇప్పటికే పూర్తయిందని, దానిని ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలకు అనుమతి ఇచ్చినట్లు కిమ్ తెలిపారు. నిఘా సమాచార సేకరణ కోసం మరికొన్నింటిని కూడా ప్రయోగిస్తావని ఆయన పేర్కొన్నారు. అయితే, అలాంటి ఉపగ్రహాలను ప్రయోగించేందుకు దీర్ఘశ్రేణి రాకెట్లు అవసరమవుతాయి. వాటిని ఉత్తర కొరియా ప్రయోగించకుండా ఇప్పటికే ఐక్యారాజ్యసమితి నిషేధం విధించింది. కిమ్ తాజా నిర్ణయం కొరియా ద్వీపకల్పంలో శాంతికి పెను విఘాతం కలిగిస్తుందని దక్షిణకొరియా ఆందోళన వ్యక్తం చేసింది.

# యుపి ఫైనాన్స్ సెక్రటరీలకు కోర్టు కస్టడీ




## మాజీ న్యాయమూర్తులకు వసతుల కల్పనలో వైఫల్యం

## గతంలో ఇచ్చిన ఆదేశాల ధిక్కరణపై హైకోర్టు సీరియస్

**లక్నో, ఏప్రిల్ 20:** మాజీ చీఫ్‌జస్టిస్, అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయ మూర్తులకు మౌలికవసతులు కల్పించడంలో విఫలం అయినందుకుగాను ఉత్తరప్రదేశ్ ఆర్థిక కార్యదర్శి, ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీలను కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అంతేకాకుండా కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకుగాను వారిపై క్రిమినల్ కంటెప్ట్ అభియోగాలుకూడా నమోదయ్యాయి. అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులను అమలుచేయడంలో కావాలనే జాప్యంచేసారని ఇందుకుగాను వీరిని కోర్టు కస్టడీలోకి తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. ఈ అధికారులు వారిపై ఎందుకు అభియోగాలు నమోదుచేయాదో సంజాయిషీ ఇచ్చుకోవాలనికూడ ఆకోర్టు ఆదేశాలు జారీచేసింది. గతంలోనే జారీచేసిన ఉత్తర్వులను ఎందుకు అమలుచేయలేదన్న అంశంపైనా హైకోర్టు వీరిపై సీరియస్ అయింది. యుపి ఫైనాన్స్ కార్యదర్శి షాహిద్ మంజూర్ అబ్బాస్ రిజ్వీ, ప్రత్యేకకార్యదర్శి సర్యూప్రసాద్ మిశ్రాలను కస్టడీలోకి తీసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు డివిజన్‌బెంచ్ జస్టిస్ సునీత్‌కుమార్, జస్టిస్ రాజేంద్రకుమార్‌లతో కూడిన బెంచ్ ఈ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఇద్దరు అధికారులను కోర్టు వ్యవధిముగిసేలోపు కోర్టుముందు హాజరుపరచాలనికూడా ఆదేశించింది. వారిపై అభియోగాలు నమోదు చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొంది. అంతేకాకుండాయుపి చీఫ్ సెక్రటరీ, అదనపు చీఫ్‌సెక్రటరీ ఫైనాన్స్ డా.ప్రశాంత్ త్రివేదిలకు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌ద్వారా బెయిలబుల్ వారంట్‌ను జారీచేసింది. తక్షణమే వారు కోర్టులో హాజరుకావాలని సూచించింది. కస్టడీలోకి తీసుకున్న అధికారులను బెయిల్‌పై వదిలిపెట్టాలని వారి తరపు వాదించిన సీనియర్ న్యాయవాది కోరారు. విచారణ తేదీన ఈ అంశాన్ని పరిగణనలోనికి తీసుకుంటామని కోర్టు వెల్లడించింది.

# ఉక్రెయిన్ ఆకాశంలో ఫ్లాష్ లైట్..

## ఆందోళన చెందిన ప్రజలు



**కీవ్, ఏప్రిల్ 20:** ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో భారీ కాంతి పుంజం దర్శనమిచ్చింది. రష్యా దాడులు కొనసాగిస్తున్న వేళ ఈ ఘటన ప్రజల్లో ఆందోళన రేకెత్తించింది. వైమానిక దాడి అయి ఉండొచ్చని పలువురు భయాందోళనకు గురయ్యారు. అయితే నాసాకు చెందిన ఉపగ్రహం భూవాతావరణంలోకి ప్రవేశించడం వల్లే ఇలా జరిగినట్లు అధికారులు తెలిపారు. కీవ్ గగనతలంలో బుధవారం రాత్రి 10 గంటల సమయంలో ప్రకాశవంతమైన వెలుగు కనిపించింది. వైమానిక దాడి జరుగుతోందేమోనని హెచ్చరికలు జారీఅయ్యాయి. మరోవైపు గగనతల రక్షణ వ్యవస్థ పనిచేయడంలేదు. కానీ ఆ వెలుగు నాసాకు చెందిన ఉపగ్రహం భూమిపై కూలిపోయే సమయంలో వచ్చిందని వాయుసేన తెలిపింది అని కీవ్ సైనిక పరిపాలన అధికారి ఒకరు తెలిపారు. ఈ దృశ్యాలను పలు ఛానళ్ల ప్రసారం చేయడంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మీమ్స్‌లో వైమానిక దళం గుర్తులను వినియోగించకూడదని ఎయిర్‌ఫోర్స్ హెచ్చరికలు జారీచేసింది. కాలం చెల్లిన ఓ ఉపగ్రహం భూవాతావరణంలోకి ప్రవేశించనుందని నాసా వారం క్రితమే తెలిపింది. ఇది వాతావరణంలోకి ప్రవేశించగానే కాలిపోతుందని పేర్కొంది. కొన్ని భాగాలు మాత్రం వాతావరణ ఘర్షణను తట్టుకోగలవని తెలిపింది. భూమిపై ఎవరికీ ప్రమాదం ఉండదని పేర్కొంది.

# యెమెన్‌లో ఆర్థికసాయం కోసం ఎగబడ్డ జనం

## తొక్కిసలాటలో 85 మంది మృతి



**సనా, ఏప్రిల్ 20:** పశ్చిమాసియా దేశం యెమెన్‌లో ఘోర విషాదం జరిగింది. ఆ దేశ రాజధాని సనాలోని ఓల్డ్‌సిటీలో తొక్కిసలాట జరిగి 85మంది చనిపోగా, 322మంది గాయపడ్డారు. ఓ సంస్థ నుంచి ఆర్థిక సాయం అందుకోవడం కోసం వందలాదిగా తరలివచ్చిన జనం..ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాటకు దారితీసింది. సరైన జాగ్రత్తలు తీసుకోనందువల్లే తొక్కిసలాట జరిగిందని భావించిన అధికారులు..ఇద్దరు నిర్వాహకుల్ని అరెస్ట్ చేశారు. రంజాన్ నెల చివరి రోజుల సందర్భంగా ఓ దాతృత్వ సంస్థ ఆర్థిక సాయం చేయడానికి నిర్ణయించింది. సహాయం అవసరమైన పేద కుటుంబాలను ఓ పాఠశాల భవనానికి ఆహ్వానించింది. ఒక్కొక్కరికి 5000 యెమెన్ రియాల్స్(సుమారు 9 డాలర్లు) చొప్పున సాయం చేయాలన్నది నిర్వాహకుల ప్రణాళికగా స్థానిక మీడియా పేర్కొంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 12,580, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,57,992

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12,580కేసులు నమోదయ్యాయి. మృతి 29 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,57,992కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,61,476మంది కోలుకోగా 65,286మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,230కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,58,393కి చేరగా, 80,03,802మంది వరకు కోలుకున్నారు. 1,48,489మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,75,656కి చేరింది. అందులో 67,84,540మంది కోలుకున్నారు.

# అన్నాడిఎంకె కార్యదర్శిగా పళనిస్వామికి ఇసి గుర్తింపు



**చెన్నై, ఏప్రిల్ 20:** తమిళనాడులోని ఎఐఎడిఎంకె పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఎడప్పాడి కె పళనిస్వామిని గుర్తించినటున లకేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పార్టీ నియమావళి, ఎన్నికలసంఘం నిబంధనలను అనుసరించి పార్టీ కార్యవర్గం, కీలక వ్యక్తుల మార్పులపై ఎన్నికల సంఘం ఎఐఎడిఎంకెపరంగా పళనిస్వామినే గుర్తిస్తున్నట్లుప్రకటించింది. ఇసి కార్యదర్శి జయదేబ్ లాహిరినుంచి పళనిస్వామికి ఈమేరకు వర్తమానం పంపించారు. పళనిస్వామి గతనెల 28 వ తేదీ తిరిగి ఏప్రిల్ 13వ తేదీ కూడా కమిషన్‌కు తనను ఎన్నుకున్న వివరాలను పంపించారు. పార్టీ బైలాల ప్రకారం ఎన్నిక జరిగిందని, మద్రాసు హైకోర్టు గతనెల 28వ తేదీ ఇచ్చిన తరీఫు ఆధారంగాను, ఢిల్లీ హైకోర్టు ఈనెల 12వ తేదీ ఇచ్చిన తీర్పు, సుప్రీంకోర్టు ఫిబ్రవరిలో ఇచ్చిన తీర్పులను అనుసరించి తనను ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు పళనిస్వామిఎన్నికలసంఘానికి నివేదించారు.

అలాగే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఎఐఎడిఎంకె అభ్యర్థులకు రెండాకుల గుర్తును కేటాయించాలని కర్ణాటక చీఫ్ ఎలక్టోరల్ అధికారికి ఈసీ ఉత్తర్వుల జారీచేసింది. ఈక్రమంలో ఓ పన్నీర్‌సెల్వం వర్గంనుంచి పోటీకి దిగిన అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులుగా మాత్రమే పోటీచేయాల్సి ఉంటుంది

# రేపటి నుంచి గంగా పుష్కరాలు

**వారణాసి, ఏప్రిల్ 20:** ఈ యేడాది గంగా పుష్కరాలు ఏప్రిల్ 22 నుంచి ప్రారంభమై మే 3 వరకు 12 రోజులపాటు సాగనున్నాయి. దాంతో, గంగానది తీరప్రాంతం భక్తులతో కళకళలాడనున్నది. పన్నేండేళ్లకోసారి వచ్చే పుష్కరాల కోసం గంగోత్రి, గంగాసాగర్, హరిద్వార్, బద్రీనాథ్, కేదార్‌నాథ్, వారణాసి, అలహాబాద్ క్షేత్రాల్లో ఘాట్లు సిద్ధమయ్యాయి. ఈసారి గంగా పుష్కరాల కోసం వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి. వారణాసి వెళ్లే భక్తులకు కాటేజీలు అందుబాటులో లేకపోతే టెంట్‌సిటీలో గదులు బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. గంగానది తీరంలో 100 హెక్టార్లలో ఏర్పాటు చేసిన ఈ టెంట్‌సిటీని కొన్ని నెలల క్రితమే ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు. భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఈ ఏర్పాట్లు చేశారు. కాశీకి వెళ్లినవారు కాటేజీ లభించలేదన్న దిగులు లేకుండా ఈ టెంట్‌సిటీని ఏర్పాటు చేశారు.

# మంగళగిరి నుంచే సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే పోటీ

## లోకేష్‌కు సరిజోడి ఆర్కేనే : రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

**మంగళగిరి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** సీఎం జగన్మోహనరెడ్డి ఆలోచనే ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఆలోచన అని, మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలన్నదే ఎమ్మెల్యే ఆర్కే ధ్యేయమని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగర పర్యటనకు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఆర్కే మామూల వాడు కాదని..సూపర్..డూపర్ హిట్ అని, ఆయనకు డబ్బులు అవసరం లేదన్నారు. నియోజకవర్గ ప్రజలే ఆయనకు ఆయుధమని, వారే ఎమ్మెల్యే ఆర్కేకు అండగా నిలుస్తారని చెప్పడంలో తనకు ఎటువంటి సందేహం లేదన్నారు. తన సోదరుడు, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రజలకు అండగా నిలిచే మనిషి అన్నారు. నీతి, నిజాయితీ, ముక్కుసూటి తనంతో వైఎస్సార్‌సీపికి మా నాయకుడికి అండగా నిలిచిన వ్యక్తి ఆర్కే అన్నారు. 2014అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్కే పోటీ చేసినప్పుడు కొన్ని అనివార్య కారణాల వల్ల అండగా నిలబడలేకపోయామని, ఈ సారి ఎమ్మెల్యే ఆర్కే కు ఖచ్చితంగా తాను, తన కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కే ఎంతో కష్టపడి పని చేస్తున్నాడని, మంచిపేరు



తీసుకొంటున్నాడని చెప్పారు. రానున్న ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్కేనే మంగళగిరిలో ఖచ్చితంగా పోటీ చేస్తాడన్నారు. అయినా సీట్లు కేటాయింపు అనేది పార్టీ వ్యవస్థాగత నిర్ణయమన్నారు. పేదవారికి, కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండాలనే ఆలోచన కమ్యూనిస్టు భావమని, అలాంటి భావన సీఎం జగన్మోహనరెడ్డికి ఎమ్మెల్యే ఆర్కేకు ఉన్నాయన్నారు. సీఎం విద్య, వైద్య రంగాలపై ఫోకస్ పెట్టారని గుర్తుచేశారు. పేదలకు కడుపు నింపి సంక్షేమ కార్యక్రమాలు...కాళ్ళమీద నిలబడే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. పేదల ఫిజికల్ ఎసర్ట్స్ పై దృష్టి సారించారని, అందులో భాగంగా జగనన్న కాలనీలను నిర్మించారన్నారు. రానున్న 5-10ఏళ్ళల్లో జగనన్న కాలనీలు విప్లవాత్మకమైన ఆస్తులను క్రియేట్ చేయనున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పేదలకు 34లక్షల పట్టాలు మంజూరు చేయడంతోపాటు కొన్ని లక్షల ఇళ్ళు నిర్మిస్తే ప్రతిపక్షాలు ప్రభుత్వం రెండు మూడు లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించడం సరికాదన్నారు. రానున్న 5-10సంవత్సరాల కాలంలో జగనన్న కాలనీ ఆస్తులే రూ.25లక్షల కోట్ల నుంచి రూ.30లక్షల కోట్లకు చేరుకోనున్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజలకు ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులను కూడబెట్టే ప్రయత్నంతోపాటు పారదర్శక పరిపాలన చేస్తూ పేద, మధ్య, తరగతి ప్రజలకు అండగా నిలబడిన సీఎం జగన్మోహనరెడ్డి కి రానున్న ఎన్నికల్లో ప్రజలు కూడా అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# పొలంలోకి అడుగు పెట్టిన ప్రతిసారి రైతు ఆదాయం పొందాలి

## - కలెక్టర్ఎం.గౌతమి - రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి - రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్



**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవర్తా బ్యూరో:** రైతులు పొలంలోకి దిగిన ప్రతిసారీ ఆదాయం అందించే ఏటిఎం మోడల్‌ను రైతులందరూ అవలంభించేలా రోజులు రావాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆకాంక్షించారు. అతి తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలో, కృత్రిమ రసాయనాలు అవసరం లేకుండానే వివిధ రకాల పంటలు ఏక కాలంలో పండిస్తూ సొమ్ము చేసుకునే విధానం రైతులకు లాభసాటిగా ఉండటంతోపాటు ఆరోగ్య కరమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించేందుకు దోహదపడుతున్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్, ఏటిఎం మోడల్ రూపకర్త, ఏపిసిఎస్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్‌లు కళ్యాణదుర్గం మండలం, మల్లాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రకృతి వ్యవసాయం ఆధారంగా రూపొందించిన ఏటిఎం మోడల్ ద్వారా రైతు ఎవరి దగ్గరా చేయి చాచాల్సిన అవసరం ఉండదని, నేలతల్లిని అడిగితే డబ్బులు చేతికి అందుతాయనాన్రు. విజయ్‌కుమార్ రూపొందించిన ఏటిఎం మోడల్ రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేస్తుందని జోష్యం చెప్పారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బి.రాజశేఖర్ మాట్లాడుతూ.. రానున్న రెండేళ్లలో మల్లాపురంగ్రామంలో రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మహిళా సంఘాలను స్థానికంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఏటిఎం మోడల్‌ను రైతుల్లోకి తీసుకెళ్లాలని స్వయం సేవా సంఘాల మహిళలకు ఏపిసిఎస్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్, డిపిఎం లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ నోటి ఆరోగ్య అవగాహన సదస్సులు



వైద్యశిబిరం ముగింపులో పాల్గొన్న దంతవైద్యులు

**సంగారెడ్డి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** ప్రపంచ నోటి ఆరోగ్య అవగాన నెల(మార్చి 20-ఏప్రిల్ 20) సందర్భంగా పిల్లల దంతవైద్యవిభాగం, సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ డెంటల్ కళాశాల ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో అవగాహన సదస్సు నిర్వహించఆరు. మార్చి 20న సెయింట్ ఆంథోని స్కూల్లో ప్రారంభించి ఏప్రిల్ 20న ఎంఎన్ఆర్ పాఠశాలలోవేడుకలను ముగించారు. ఈవేడుకల్లో భాగంగా సంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నోటి ఆరోగ్యం మరియు దంతాలపై ఉన్న అపోహాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు దంతపరీక్షలు, డెంటల్ క్విజ్, డ్రాయింగ్‌పోటీలు, నోటి పరిశుభ్రతపై ఆరోగ్య చర్చలు నిర్వహించారు. గెలిచిన వారికి బహుమతులును అందించారు. కరోనా వంటివ్యాధుల బారిన పడకుండా మనం చేతులు ఎలా శుభ్రపరచుకోవాలి, మాస్కులు ఎలా ధరించాలన్న అంశాలను విద్యార్థులచేత వివరించారు. కార్యక్రమంలో 4826మంది పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా బ్రష్‌లు, పేస్టులను పంపిణీచేశారు. కార్యక్రమంలో దంత వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ నసీమూన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ స్నేహిక మరియు పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

# బెయిల్‌పై ఉన్న జగన్ ప్రజలకు ఏ విధంగా భవిష్యత్తు అవుతారు

## - బిజెపి, వైఎస్సార్సీ ఓటమే లక్ష్యంగా కూటమి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** బెయిల్ రద్దయితే ఏ జైలుకెళతారో ఆయనకే తెలియనప్పుడు..ఏవిధంగా రాష్ట్ర ప్రజలకు ఆయన భవిష్యత్తు అవుతారని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రశ్నించారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలందరూ విసిగి పోయారని, తమపై వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి ఈ విధంగా ప్రజలకు నచ్చకపోయినా వారి ఇంటి గోడలకు 'మా భవిష్యత్తు నువ్వే జగన్' / 'మా నమ్మకం నువ్వే జగన్' అన్న స్టిక్కర్లను అతికించడం సిగ్గుచేటన్నారు. జగన్ జైలుకెళితే తమ భవిష్యత్తు ఏంటనేది ఆ స్టిక్కర్లు అంటిస్తున్న ఎమ్మెల్యేలు తెలుసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో వ్యవసాయం, పరిశ్రమలు, ఐటి, ఇరిగేషన్ వంటి రంగాలలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, కనీసం ఈ నాలుగేళ్లలో కొత్తగా ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాకపోవడం జగన్ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏ అభివృద్ధి చేసిందన్న విషయంపై బహిరంగ చర్చకు జగన్ రావాలని సవాల్ విసిరారు. దేశంలో ఉద్యోగాలు రాని పట్టభద్రులు 17 శాతముంటే..మన రాష్ట్రంలో 35 శాతమున్నారని తెలిపారు. తాము ఇస్తున్న సంక్షేమ పథకాలు తీసుకున్న 80 శాతం మంది ప్రజలు తమ వైపే ఉన్నారని చంకలు గుద్దుకునే జగన్‌రెడ్డి, ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయని పదే పదే చెప్పడం చూస్తుంటే ఆయనకు ఓటమి




భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపిని ఓడించడమే లక్ష్యంగా విపక్షాలన్నీ కలిసి పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో దొంగే..దొంగ అన్నట్లుంది జగన్‌రెడ్డి పాలన చూస్తుంటే అని మండిపడ్డారు. వివేకా హత్య కేసు, కోడికత్తి కేసులను పక్కదారి పట్టించడానికే పరిపాలనంతా సెప్టెంబర్ నుండి విశాఖకు వెళుతున్నట్లు జగన్ ప్రకటించారని దుయ్యబట్టారు. కోర్టులన్నా, చట్టాలన్నా ఏమాత్రం లెక్కలేని తనంతో సిఎం జగన్ వ్యవహరిస్తున్నారని, ఇది మంచి విధానం కాదన్నారు. విశాఖలో 40 వేల కోట్ల భూముల కుంభకోణంకు వైసిపి నాయకులు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు.

# ముస్లింలకు అండగా నిలిచింది వైఎస్సార్సీనే

## శ్రీకాళహస్తి శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ముస్లిం మహిళలకు ఇఫ్తార్ విందు

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** రాష్ట్రంలో మైనారిటీ ముస్లింలకు అండగా నిలిచింది, నిలిచేది వైకాపా ప్రభుత్వమేఅని శ్రీకాళహస్తి శాసనసభ్యుడుబియ్యపు మధుసూధనరెడ్డి ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మైనారిటీ అభివృద్ధి ఒక్క శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో చొరవ తీసుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బియ్యపుమదుసూధనరెడ్డి మాట్లాడుతూ మైనారిటీ ముస్లింలకు నాడు డాక్టర్‌వైయస్‌రాజశేఖర్‌రెడ్డి విద్యా, ఉపాధి రంగాల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించి ఉన్నత విద్యకుఅవకాశం కల్పించారన్నారు. అలాగే ఉపాధి రంగంలో రిజర్వేషన్ కల్పించి ఉద్యోగవకాశాలు కల్పించారన్నారు. కాగా శ్రీకాళహస్తిలో శాసనసభ్యులు



బియ్యపు మధుసూధనరెడ్డి తోపుడు బండ్లుఅందించి వందలాదిమందికి వ్యాపారాభివృద్ధికి అవకాశంకల్పించారన్నారు. కరోనాకాలంలో మైనారిటీ ముస్లింలను ఆదుకొని ఎన్నో సహాయాలు అందించామన్నారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో మైనారిటీ ముస్లిం మహిళలకు 'ఇఫ్తార్' విందు అందించటం మైనారిటీలతో సన్నిహిత్వానికి నిదర్శనం అన్నారు. కాగా శ్రీకాళహస్తి పరిధిలో నిరుపేదలైన ముస్లిం యువతులు నిరుపేదల వివాహాలకు మేనమామ సాంగ్యంగా పెళ్ళి కుమార్తెకు అందించే మంచం, బెడ్, బీరువా అత్యవసర వస్తువులు అందిస్తున్నామన్నారు.

అంతేకాక మైనారిటీ ముస్లింలు ఏది కోరినా లేదనకుండావరాలు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమాల్లో బియ్యపు పవిత్రారెడ్డి ప్రతి మహిళను పలకరిస్తూ 'ఈద్‌ముబారక్' చెబుతూ రాబోవు రంజాన్ ముస్లిం అందరికి మంచి ఫలితాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఇక్కడ ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో పట్టణం మరియు మండలంలోని నాయకులు పాల్గొన్నారు.



# పోలవరం ప్రాజెక్టు నేవిగేషన్ పనులను పరిశీలించిన కేంద్ర జలశక్తి బృందం

**పోలవరం ప్రభాతవార్త 20** పోలవరం ప్రాజెక్టులో గురువారం జలశక్తి శాఖ బృందం అండర్ సెక్రెటరీ సతీష్ కుమార్ ,సీడబ్యూసి అధికారులు ఎడమ కాల్వ నేషనల్ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టులో జల రవాణా కు వీలుగా నిర్మాణం 12 మీటర్ల ఎత్తు, వెడల్పు ఉన్న టన్నల్ నేవిగేషకు సధ్యపడుతుందా అనే విషయం చూశారు. ఈ విషయంపై ప్రాజెక్టు సిఈవో సుధకార్ బాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులు 2005 లో నిబంధనలకు అనుగుణంగా నేవిగేషన్ పనులు 65,66,67 ప్యాకేజీ లగా పనులు చేపట్టామన్నారు. 2014లో జాతీయ ప్రాజెక్టు గా చేయడం జరిగిందన్నారు. 2016 నుండి 2019 వరుకు ఇక్కడ పనులు చేశామన్నారు. 2021 తరువాత నేవిగేషన్ వెడల్పు పనులు మొదలు పెడతామని రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రాని లెటర్ రాశామని అన్నారు.

# పల్నాట ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుక

**చిలకలూరిపేట,ఏప్రిల్20,ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఐటిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను ప్రత్తిపాటి కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకై నిరంతరం తపించే నిత్య కృషీవలుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలిపారు. ఈ రాష్ట్ర పురోభివృద్ధికోసం మరలా ఈ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా



చిలకలూరిపేట టిడిపి కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

నడిపించేందుకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్ల వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నానని ప్రత్తిపాటి వివరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలన చూసిన తరువాత చంద్రబాబు నాయుడు పాలన కావాలని ఇప్పటివరకు సైకిల్‌కు ఓటు వేయని వారుకూడా కోరుకుంటున్నారని ప్రత్తిపాటి అన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఒక్క ఇటుక బిళ్ల కూడా పెట్టి కట్టడం చేతకాని ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతానంటే ప్రజలు నమ్ముతారని ప్రశ్నించారు. పరిపాలనా రాజధాని విశాఖపట్నం మారుస్తానని చెప్పినా అక్కడి ప్రజలు జగన్‌మాటలు నమ్మటంలేదన్నారు. అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆ ప్రాంతంలో టిడిపి అభ్యర్థి చిరంజీవిని భారీ మెజారిటీతో గెలిపించడమే అందుకు నిదర్శనం అన్నారు. అయినా ఆగస్టునాటికి విశాఖపట్నాన్ని పరిపాలనా రాజధానిగా మారుస్తానంటూ జగన్ ప్రకటించి అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, మూడు మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, మహిళా నాయకులు, అనుభంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# దరఖాస్తులు కోరుతున్న అంధుల, బధిరుల ఆశ్రమ పాఠశాలలు

## వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్‌రెడ్డి

**సచివాలయం. ఏప్రిల్ 20. ప్రభాతవార్త.** ప్రభుత్వ అంధుల మరియు బధిరుల ఆశ్రమ పాఠశాలల మరియు ప్రభుత్వ బధిరుల జూనియర్ కళాశాలల యందు ప్రవేశం కొరకు 2023-24 విద్యా సంవత్సరమునకు అర్హత గల అంధ మరియు బధిరుల బాల బాలికల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మూడు అంధుల, మూడు బధిరుల ఆశ్రమ పాఠశాలలు, ఒక ప్రభుత్వ బధిరుల జూనియర్ కళాశాలలో 497 సీట్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. 1 నుండి 12 తరగతుల కొరకు ఆయా పాఠశాలల్లో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. బాలబాలికలు విద్యా సంవత్సరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు పాఠశాలలో చదవడానికి 5 సంవత్సరాలు వయస్సు పైబడి ఉండి ఆధార్ కార్డు, సదరం ధ్రువీకరణ పత్రంతో పాటు 3 పాస్ పోర్టు సైజు ఫోటోలు జతచేసి తమ వ్యక్తిగత దరఖాస్తులను ఆయా పాఠశాలలకు పంపవలసి ఉంటుందనా న్నరు. విద్యార్థినీ, విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో విలువైన సేవలను ఉచితంగా అందించడం జరుగుతున్నదని, వాటని అర్హత గల విద్యార్థులందరు తప్పక వినియోగించుకోవాలని సంచాలకులు కోరారు. ఈ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు, నోట్ రైటింగ్ బుక్స్, స్కూల్ డ్రెస్, ఉచిత భోజనం, వైద్యం, వసతి, కంప్యూటర్ ట్రైనింగ్ వంటి అంశాలతో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యను అందించి, అంద, బధిరుల విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడానికి విద్యను అందించడం జరుగుతుందన్నారు. విజయనగరం అంధుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకూ 41 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9494914959, 8317548039 విశాఖపట్నం అంధుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 46 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9494914959, 9014456753 హిందూపురం అంధుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 93 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 7702227917, 7780524716 విజయనగరం బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి వరకూ 15 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9440437628, 9000013640 బాపట్ల బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 150 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9491795728, 9949004094 ఒంగోలు బధిరుల ఆశ్రమ పాఠశాలలో 1 నుండి 10వ తరగతి వరకూ 127 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9441943071, 9985837919 బాపట్ల బధిరుల ఆశ్రమ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరలో బాలురు, బాలికలకు 25 ఖాళీలు ఉండగా, వివరాల కొరకు సెల్ నెంబర్లు - 9491795728, 9949004094 అర్హత గల విద్యార్థులందరు నిర్దేశించిన విధంగా దరఖాస్తులు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు బి.రవిప్రకాష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# లండన్‌లో హైదరాబాద్ యువతి మృతి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ఫస్ట్ టర్మ్ అయిపోయింది.. సెలవు తీసుకుని ఇంటి కొస్తానని చెప్పిన ఆ యువతి జీవితానికే శాశ్వతంగా సెలవు తీసుకుంది. నగరానికి చెందిన సాయితేజస్వీ కొమ్మారెడ్డి (24) లండన్‌లో దుర్మరణం చెందారు. ఒక్కగానొక్క బిడ్డ మృతి చెందడం, మృతదేహం రావడానికి సమయం పడుతుండటంతో నగరంలోని ఆమె కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. యాదాద్రి జిల్లా మోటకొండూరుకు చెందిన కొమ్మారెడ్డి శశిధర్‌రెడ్డి, జ్యోతి దంపతులు ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్‌లో ఉంటున్నారు. వీరి కుమార్తె తేజస్వీ సైదాబాద్‌లో ఇంజనీరింగ్ (సిఎస్ఇ) పూర్తి చేశారు. లండన్‌లోని క్రాన్‌ఫీల్డ్ యూనివర్సిటీలో మాస్టర్స్ చేయడానికి గతేడాది సెప్టెంబర్‌లో వెళ్లారు. ఈనెల 11న తన స్నేహితులతో కలిసి అక్కడి బ్రైటన్ బీచ్‌లో విహారయాత్రకు వెళ్లి సముద్రంలో కొట్టుకుపోయారు. వెంట ఉన్న సహ విద్యార్థులు ఎమర్జెన్సీ రెస్పాన్స్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడి బలగాలు గాలించి తేజస్వీని గుర్తించి ససెక్‌కౌంటీ హాస్పిటల్‌కు తరలించారు. ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆమె మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విషయంపై మంత్రి కెటిఆర్‌కు ట్వీట్ చేసిన తేజస్వీ బంధువులు మృతదేహం ఇక్కడకు తరలించడానికి సహకరించాలని కోరారు. బుధవారం మృతురాలి ఇంటికి వెళ్లిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు. మృతదేహం శుక్రవారం నాటికి నగరానికి చేరుకుం టుందని ఆమె కుటుంబీకులకు సమాచారం అందింది. "చనిపోవడానికి ముందురోజు తేజస్వి తల్లిదండ్రులతో విడియో కాల్‌లో మాట్లాడింది.




అవార్డు అందుకుంటున్న సవేరా ఆసుపత్రి ప్రతినిధులు

# అత్యుత్తమ సేవలను అందించడమే కిమ్స్ సవేరా సంకల్పం : మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త బ్యూరో** రోగులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యమని అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కిషోర్‌రెడ్డి పేర్కొన్నారు.
అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రికి ప్రతిష్టాత్మకమైన సౌత్‌జోన్ బి.కన్సార్టియం ఆఫ్ అక్రిడేషన్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ (కాహో) అవార్డు దక్కింది. కాహో 7వ అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కిమ్స్ సవేరా ఆసుపత్రి సేవలలో నాణ్యతకు పెద్ద పీట వేస్తున్నందుకు అవార్డును డైరెక్టర్ కిషోర్‌రెడ్డి అందుకున్నారు. ఫిజికల్ ఆడిట్ కోడ్‌లలో కనీసం 80 శాతం సాధించిన ఆసుపత్రులకు ఎస్ సర్టిఫికెట్లను అందిస్తారు. అయితే కిమ్స్ సవేరా 98 శాతం స్కోర్‌ను సాధించి అన్ని విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా అవార్డును సాధించి భారతదేశంలోనే ఈ అవార్డు పొందిన ఐదు ఆసుపత్రుల్లో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా కిమ్స్ సవేరా ఆసుపత్రి ఎండి కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోగులకు సురక్షితమైన, ఉత్తమమమైన నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా కిమ్స్ సవేరా పని చేస్తోందన్నారు. నోసోకో మియల్ ఇన్‌ఫెక్షన్లు నివారించడం, సురక్షితమైన చికిత్స అందించడం అతి పెద్ద సవాలుగా మారిందన్నారు. ఆసుపత్రిలో ఇన్‌ఫెక్షన్ రేటును తగ్గించడంలో సిఎస్ఎస్‌డి పోషించే కీలక పాత్రను మరీ ఎక్కువగా చెప్పలేమని అయినా ఇది పొంద వలసినంత గుర్తింపును పొందదన్నారు.
క్వాలిటీ పేషంట్ సేఫ్టీ విభాగాదిపతి డా.రవిశంకర్ మాట్లాడుతూ.. సిఎస్ఎస్‌డి విభాగం పరిధి గతంలో ఆటోక్లేవ్ యూనిట్ నుంచి బాగా విస్తరించిందనని సెరైల్ పరికరాలను సరఫరా చేయడంలో అంకిత భావంతో కూడిన పనితీరు ఉండేలా ఈ విభాగం జాగ్రత్త వహిస్తుందని తద్వారా ఆసుపత్రిలో ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా చూడడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.



# గంజాయివిక్రయిస్తున్న ముఠా అరెస్టు

**నెల్లూరుక్రైమ్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీ రాములు నెల్లూరుజిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గంజాయిని విక్రయిస్తున్న, అంతర్‌రాష్ట్ర ముఠాను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గురువారం నెల్లూరులోని ఉమేష్‌చంద్ర సమావేశమందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి మాట్లాడుతూ తమిళనాడులోని చెన్నై ప్రాంతానికి చెందిన కొంతమంది పాత నేరస్తులు ముఠాగా ఏర్పడి గంజాయిని కావలి ప్రాంతానికి చెందిన వారికి అమ్ముతున్నారన్న సమాచారంతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్దనుండి 52కిలోల గంజాయి,
ఒక షిఫ్ట్ డిజైర్ కారు, పది మొబైల్‌ఫోన్లు, 11మంది ముద్దాయిలను అరెస్టుచేసినట్టు తెలిపారు. వారివద్ద స్వాదీనం చేసుకున్న సొమ్ము విలువ షుమారు15లక్షల వరకు వుంటుందని తెలిపారు.

# చెత్తకుప్పల మధ్యలో మహానుభావుల విగ్రహాలు కొన్ని సంవత్సరాలుగా ఇదే వ్యవహారం!

**నందలూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** నందలూరు మండలంలో అరవపల్లె - బస్టాండ్ మధ్య ఏర్పాటు చేసిన డివైడర్లపై దేశ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని దాతల నుండి స్వచ్ఛంద సంస్థ కొన్ని విగ్రహాలను కొనుగోలు చేసింది. అక్కడవరకు భాగానే ఉంది. రోడ్డు పని పూర్తయ్యింది. డివైడర్‌లు ఏర్పాటు చేయడం జరిగింది కాని వాటిమీద విగ్రహాల ఏర్పాటు మాత్రం జరగలేకపోయింది. దీనికి ఎన్నో ఆటంకాలు, మతవాదులు ఏ విగ్రహం ముందు పెట్టాలా అనేదానిపైన కొన్ని సమస్యలు అయితే రాజకీయంగా పేరు సంపాధించాలని కొందరు వ్యక్తుల మధ్య తెచ్చిన విగ్రహాలు మరుగున పడిపోయాయి. నేటికి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా వాటికి చలనం లేక చెత్తబుట్టల మధ్య ఉండిపోయాయి. విగ్రహాలు తెచ్చిన సంస్థ ఏర్పాటు చేసే బాధ్యత మాదేనని చాటింపు వేసుకోవడం తప్ప వాటిని ఏర్పాటు చేసే పనిలో మాత్రం విజయం సాధించలేకపోయిందని ప్రజలు అంటున్నారు. డివైడర్లపైన విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు దాతలు సహకారం అందించినప్పటికి విగ్రహాల కొనుగోలు వరకు ఉన్న శ్రద్ధ వాటిని ఏర్పాటు చేసేందుకు లేకపోవడం ఏమిటో అని అర్థం కాని పరిస్థితి... విగ్రహాల కొనుగోలుకు ఏర్పాటైన కమిటి ఏర్పాటు విషయం తునాదునికల్లై ఎవరిపాటుకు వారు వెళ్లిపోవడంతో తెచ్చిన విగ్రహాలు మరుగునపడిపోయి అదోగతి స్థితిలో ఉన్నాయి. దీనిపైన కొంతమంది వ్యక్తులు ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో



ముందుకు వచ్చినప్పటికి దానిని అడ్డుకునేందుకు చాలామంది సిద్ధమయ్యారు. అందులో దాగి ఉన్న ఆంతర్యమేమిటో ఎవరికి అర్థం కావడంలేదు. మండలం అభివృద్ధి విషయంలో ఆమడ దూరంలో ఉన్నప్పటికి కనీసం విగ్రహాలు ఏర్పాటు చేసి అయినా గ్రామానికి కొత్తవెలుగు తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. రాజకీయాలపై ఉండే శ్రద్ధ మండల అభివృద్ధిపై ఉంటే చాలా బాగుంటుందని విమర్శిస్తున్నారు. అధికారపార్టీ నాయకులు వారి సొంత మైలేజ్ ఓట్ల కోసం చేసే ప్రయత్నాల్లో ఈ విగ్రహాలను మరుగునపడేశారని వాదన లేకపోలేదు. వారికి నచ్చితే ఏ పనైనా నిముషాల్లో చేస్తారని, అదే నచ్చకపోతే చిన్న పనిని కూడా కొన్ని సంవత్సరాలు మరుగునపడేలా చేస్తారని ప్రజలు విమర్శిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా మండలంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని, కనీసం చెత్తకుప్పలో పడిఉన్న విగ్రహాలు వెలికితీసి వారికి గౌరవం దక్కేలా చూడాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు.

# మరో 10నెలల్లో అధికారంలోకి వస్తాం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**ఆదోని రూరల్,ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కటింగుల మాస్టారు అని అలాగే ఆంధ్ర రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. 76వ రోజు యువగళం పాదయాత్ర గురువారం ఆదోని నియోజకవర్గంలో పెద్దపెండేకల్ గ్రామం నుంచి ప్రారంభమైంది. ఆదోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు,మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ,టిడిపి నాయకులు,కార్యకర్తలు నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. అరెకల్ మాజీ సర్పంచ్ రామకృష్ణ గ్రామంలో నారా లోకేష్‌కు గజమాలతో మంగళారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు నారా లోకేష్‌కు పూలవర్షం కురిపిస్తూ మంగళారతులతో స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిఎస్‌సి పూర్తి చేసిన వారికి డిఎస్‌సి పోస్టులు భర్తీ,వలసలను అరికట్టి ఉపాధి కల్పించాలని కోరారు. ఉమ్మడి రాయలసీమ కర్నూలుకు మేము అధికారంలోకి వస్తే అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు బాగా చదువుకుని ఎదగకుండ ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను ఈ కటింగుల మాస్టర్ విద్యార్థులకు వేయకుండ విద్యార్థులను నిరక్ష్యరాశులుగా చేస్తూ సంక్షేమ పథకాలకు బానిసలుగా ఉండే విధంగా చేస్తున్నారని ఈ ముఖ్యమంత్రికి విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో మన రాష్ట్రం ఉందని ఏపి రాజధాని ఏదో జగన్ చెబితే నేను రూ.లక్ష ఇస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రజలు పాలిచ్చే ఆవును వదులుకుని తన్నే గేదెను తెచ్చుకున్నారని రాష్ట్రంలో భాదలు పోవాలంటే బాబు ముఖ్యమంత్రి అయితేనే భాదలు పోతాయని మరో 10నెలల్లో మేం అధికారంలోకి వస్తాం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. నాగలాపురం బస్టాండ్ దగ్గర నాగలాపురం గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ లింగన్న,వెంకటేష్,నరసప్ప,సుధాకర్,మొలగవల్లి ఉరుకుందు,వడ్డే మహదేవ్,రామలింగ,భీమా,గ్రామస్తులు పూలవర్షంతో మంగళారతులతో ఘనస్వాగతం పలికారు. అలాగే పెద్దకడుబూరు క్రాస్ దగ్గర కపటి మాజీ సర్పంచ్ మాధవ,టిడిపి నాయకులు జీవన బాలస్వామి,శివకుమార్,బెళగల్ మహదేవ,శివవర్మ,తుకారాం,జగదీష్,గ్రామ నాయకులు పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అఖిల ప్రియ,టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు భాస్కర్‌రెడ్డి,దేవేంద్రప్ప,నాయకులు సోదీరవూఫ్, రామచంద్ర,గోపాల్,టిడిపి యువ నాయకులు మారుతి,చంద్ర,సిద్దార్థ,మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరుగుతున్న నిరుద్యోగం

## 9.9 నిరుద్యోగితగా పేర్కొన్న కార్మిక బలగం సర్వే నివేదిక

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణలో నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. చదువుకుని కార్మిక బలగంలో చేరాల్సిన యువత ఉపాధి, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. గత ఏడాది కాలంలోనే రాష్ట్రంలో నిరుద్యోగ సగటు 2.2 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాది జనవరినాటికి 7.7 శాతంగా ఉన్న నిరుద్యోగం డిసెంబరు నాటికి 9.9 శాతం పెరిగింది. జాతీయ స్థాయిలో నిరుద్యోగ సగటు 7.2 శాతం కన్నా తెలంగాణ నిరుద్యోగ సగటు 2.7 శాతం అధికమని కేంద్రం నిర్వహించిన కార్మిక బలగం సర్వే-2022 (పీఎల్ఎఫ్ఎస్)నివేదిక వెల్లడించింది. కాగా తెలంగాణ కన్నా నిరుద్యోగిత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఏడు ఉన్నాయి నిరుద్యోగిత ఎక్కువగా ఉన్న జాబితాలో రాజస్థాన్, జమ్మూకశ్మీర్, బీహార్, ఛత్తీస్‌గఢ్, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా అత్యధిక నిరుద్యోగ రేటు 13.7 శాతంతో రాజస్థాన్ తొలి స్థానంలో ఉండగా, 3.2 శాతంతో అతి తక్కువగా గుజరాత్ రాష్ట్రం ఉంది. జాతీయ సగటు 7.2 శాతంతో పోలిస్తే 13 రాష్ట్రాల్లో నిరుద్యోగిత ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మరోపక్క కార్మిక బలగం నుండి మహిళలు దూరంగా వెళుతున్నారు. ఉద్యోగాలు కోల్పోవడం, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వారి నిరుద్యోగ రేటు గణనీయంగా పెరిగింది. స్వయం ఉపాధి రంగాల్లోనూ పురుషులతో పోలిస్తే వారు వెనుకబడి ఉన్నారని ఈ సర్వేలో పేర్కొంది.

# 25 వరకు ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు

## లాసెట్‌కు 29 వరకు అవకాశం

## గడువు తేదీలను పొడిగించిన కన్వీనర్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువును పెంచారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఫైనల్ సెమిస్టర్, ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసిన వారు ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని కన్వీనర్ సూచించారు. ఇప్పటి వరకు ఎడ్‌సెట్-2023కి 21,456 దరఖాస్తులు వచ్చాయి.

### ఏప్రిల్ 29 వరకు లాసెట్, పీజీ లాసెట్‌కు గడువు

3, 5 సంవత్సరాల లాకోర్సులో.. అలాగే పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్-2023, పీజీ లాసెట్-2023 కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 29 వరకు అవకాశం కల్పించినట్టు లాసెట్, పీజీలాసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఉన్న గడువును ఈ నెల 29 వరకు పొడిగించినట్టు తెలిపారు. పొడిగించిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. రూ. 500 అపరాధ రుసుంతో మే 4 వరకు, రూ. 1000తో మే 8 వరకు, రూ. 2000తో మే 10 వరకు.. రూ. 4000 అపరాధ రుసుంతో మే 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 25న పరీక్షను నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు లాసెట్, పీజీ లాసెట్‌కు 35,072 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

## ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీ రద్దుతో

# ప్రభుత్వ కాలేజీ విద్యార్థులకు లాభం

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీని రద్దు చేయడంతో.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు లాభం జరిగే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఇంటర్‌లోని సబ్జెక్టుల్లో విద్యార్థులు సాధించిన మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇవ్వగా.. ఎంసెట్‌లో సాధించిన మార్కులకు 75 శాతం కలిపి ర్యాంకులను ప్రకటించే వారు. అయితే కార్పొరేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు సాధారణంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థుల కంటే ఎక్కువ మార్కులు ఇంటర్‌లో వస్తుంటాయి.. ఇద్దరి ఎంసెట్‌లో ఒకే మార్కులు వచ్చినప్పటికీ ఇంటర్ మార్కుల వెయిటేజీతో కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు ఎంసెట్‌లో మంచి ర్యాంకులు రావడం.. ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు తక్కువ ర్యాంకులు రావడం జరుగుతోంది. అలాగే ఎంసెట్ ర్యాంకులను నిర్ణయించే క్రమంలో దేశంలోని వివిధ బోర్డులు మార్కులను ప్రకటించడంలో ఆలస్యం కావడంతోపాటు.. ఆయా మార్కులను ఎంసెట్ అధికారులు సేకరించడం కూడా కష్టంగా మారుతోంది. దీంతోపాటు జేఈఈ మెయిన్‌తోపాటు, నీట్‌లోనూ ఇంటర్ మార్కుల వెయిటేజీని రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఎంసెట్‌కు ఇంటర్ మార్కుల వెయిటేజీని రద్దు చేస్తూ విద్యాశాఖ జీవో నంబర్ 18ని ఖజరీ చేసింది. కరోనా నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా.. 2020, 2021, 2022 ఇంటర్ మార్కుల వెయిటేజీని ఎంసెట్‌లో తొలగించారు.

ఈ యేడాది 2023లో తొలగిస్తూ.. ఇకపై శాశ్వతంగా ఎంసెట్‌లో ఇంటర్ మార్కుల వెయిటేజీని రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులో స్పష్టం చేసింది. ఇంటర్ మార్కులు సాధించడంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థుల కంటే వెనుకబడి ఉంటారు. కానీ ఎంసెట్‌లో మార్కులను సాధించే క్రమంలో వారితో పోటీపడే వారు ఎక్కువగానే ఉంటారు. ఇలాంటి వారికి ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజీ మార్కుల కారణంగా మంచి ర్యాంకులు రావడం.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులకు తక్కువ ర్యాంకులు రావడం ఇప్పటి వరకు జరిగింది. ఇకపై అలాంటిది జరగకుండా కేవలం ఎంసెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగానే ర్యాంకులను ప్రకటించే విధానం కాబట్టి.. ప్రైవేటు, కార్పొరేట్ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు మంచి పోటీని ఇచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థి సంఘాలు, అధ్యాపక సంఘాలు చెబుతున్నాయి.

# కొవిడ్ టైంలో ప్రాణాలకు తెగించి పనిచేసినా రోడ్డున పడేశారు



**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన తమను అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగించారని పేర్కొంటూ గాంధీ ఆసుపత్రి నాలగవ తరగతి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌ను కలిసి మొరపెట్టుకున్నారు.

### బిజెపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్‌కు గాంధీ ఆసుపత్రి ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మొర

### ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ వినతిపత్రం

గురువారం పార్టీ కార్యాలయానికి వచ్చిన పలువురు సిబ్బంది ఈ మేరకు బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కొవిడ్ సమయంలో ఏ ఒక్కరూ గాంధీ ఆసుపత్రిలో సేవలందించేందుకు సిద్ధంగా లేని సమయంలో తాము ముందుకు వచ్చి ప్రాణాలకు తెగించి ఉద్యోగాల్లో చేరి సేవలందిచామని పేర్కొన్నారు. అయినప్పటికీ తమ సేవలు అవసరం లేదని చెబుతూ గత నెలాఖరు నుంచి తమను ఉద్యోగాల నుంచి తొలగించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 244 కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.

# పిల్లల దత్తతకు హెల్ప్‌లైన్

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పిల్లలను దత్తతకు సంబంధించి తెలంగాణ మహిళా సంక్షేమ శాఖ ఒక హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పిల్లలను దత్తత తీసుకోవాలని భావిస్తున్న వారి కోసం ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా సంప్రదించవచ్చని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. సంతానం లేని తల్లిదండ్రులకు పిల్లలను దత్తత చేసేందుకు హైదరాబాద్ ఆ శాఖ కార్యాలయంలో ఈ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేశారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునేవారు 040-23748663, 23748664 నెంబర్లకు కాల్ చేసి వాటికి సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. పిల్లలను దత్తత చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, ఎటువంటి అర్హతలు, ధృవపత్రాలు ఉండాలో ఈ హెల్ప్ లైన్ ద్వారా వివరాలను అందిస్తారు. 5 ఏళ్లు దాటిన పిల్లలను దత్తత తీసుకునే వారికి , వారితో ఏ విధగా వ్యవహరించాలో తదితర సమాచారాన్ని హెల్ప్ లైన్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

# పేదరిక నిర్మూలన, సమసమాజ స్థాపనే ధ్యేయం

## - పేదలను కోటీశ్వరులను చేయడం, తెలుగు జాతిని ప్రపంచంలో నంబరు వన్ జాతిగా నెలకొల్పడమే సంకల్పం: చంద్రబాబు

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** పేదరిక రహిత సమాజ స్థాపనే ధ్యేయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. మార్కాపురంలో మహిళలతో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంతో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. పేద ప్రజలను కోటీశ్వరులను చేయడం, తెలుగుజాతీని ప్రపంచంలో నెంబరు వన్ జాతిగా నిల్పడమే తన ప్రధాన సంకల్పమని, ఈరెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించానని అన్నారు. ప్రపంచంలో తెలుగుజాతి ఎక్కడ ఉన్నా ఏ రంగంలో ఉన్నా నెంబరు స్థానంలో నిలవాలన్నదే తన తొలి సంకల్పమని, పేదలందరిని కోటీశ్వరులను చేయడమే రెండో సంకల్పంగా భావిస్తున్నానని అన్నారు. తెలుగు ప్రజల్లో ఉండే పేద వర్గాల వారు సంపన్నులు కావడం ద్వారా సమసమాజ స్థాపన సాధ్యమవుతుందని అన్నారు. అనుభవం, విజన్, టెక్నాలజీని వాడుకోవడం, సంపన్నులు తోటి వారిక సాయం చేయడం ప్రజల మద్దతుతో ఈ కలలను సాకారం చేసుకోవచ్చని చంద్రబాబు అన్నారు. ఐడియాలజీ కాన్సెప్ట్‌ను చంద్రబాబు వేదికపై సాధారణ మహిళలు, పిల్లలతో కలిసి విడుదల చేశారు. పేదవానికి అండగా, నిరుపేదలకు తోడుగా ఉండాలన్నదే తన ప్రధాన సంకల్పమన్నారు. తాను చేసే ప్రతి పని, ఆలోచన తన కోసం కాదని, ప్రజల భాగు, వారి భవిష్యత్తు కోసమేనని అన్నారు. విజన్ 2020 వల్ల హైదరబాద్ నగరం నేడు ధనిక రాష్ట్రాల్లో 65వ స్థానంలో నిలిచిందన్నారు. పేదలు కోటీశ్వరులు కాకూడదా, జగన్ ఒక్కడే కోటీశ్వరులు కావాలా వైసీపీ చెప్పే మాయమాటలు నమ్ముతారా అంటూ విమర్శనాస్త్రాలు సందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఒక్కడికే రూ.510కోట్లు ఆస్తి ఉండగా, దేశంలోని ముఖ్యమంత్రుల అందరి ఆస్తికూడా అంత లేదనిఅన్నారు. సంపదను సృష్టించి వనరులను సద్వినియోగం చేసుకుని అందరికి సమానంగా పంచాలన్నదే తన ప్రధాన ఆలోచన అని స్పష్టం చేశారు. గతంలో జన్మభూమి కార్యక్రమం ద్వారా సొంత గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామని, ఇప్పుడు ప్రణాళిక బద్ధంగా పని చేయడం ద్వారా ప్రజల జీవితాలను సమూలంగా మార్చుకోవడమే కాకుండా వెలుగు నింపడం సాధ్యమవుతుందని అన్నారు.



సంపన్నులు తమ కుటుంబ సభ్యులకు, తోటి వారికి చేయూతనివ్వడం ద్వారా తగు సాయం చేయడం ద్వారా వారిని ధనికులుగా మార్చి జీవితాల్లో పెద్దమార్పు తీసుకురావచ్చని అన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపన కోసం తాను నిరంతరం శ్రమిస్తానని, దీని కోసం 2024 అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తానని అన్నారు. ఆనాడు విజన్ 2020లో చెప్పిన సమయంలో దానిని అంతా అవహేళన చేశారని, 420 అంటూ విమర్శలు చేశారని, కాని కళ్ళ ముందు ఇప్పుడు ఫలితాలు చూస్తుంటే ఆత్మసంతృప్తిగా ఉందని అన్నారు. హైదరాబాద్ నగరంలో హైటెక్ సిటి, రింగ్ రోడ్డు, ఎయిర్‌ఫోర్ట్ వంటి వాటిని అభివృద్ధి చేశానని, కాని వాటిని నేను అభివృద్ధి చేశానని చెప్పుకోకపోయినా తనకు మాత్రం ఆత్మసంతృప్తి జీవితాంతం ఉంటుందని అన్నారు. ఆలోచన దృక్పధంతో ప్రణాళిక బద్ధంగా పనిచేయడం ద్వారా పేదలను ధనికులుగా చేస్తానని అన్నారు. టెక్నాలజీ ద్వారా ఒక కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని సంస్కరణల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తీసుకురావచ్చన్నారు. దేశ విదేశాల్లో ఉన్న వారు తమ వారిని పైకి తీసుకువచ్చేందుకు తమ వంతు సాయం చేస్తూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాను చేసేది చేస్తామని, తాను చేపట్టిన సంకల్పం నెరవేర్చుకునేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పేద వాడు పస్తులు ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఆనాడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రూపాయికే కిలో భియ్యం ప్రవేశపెట్టి ఆకలి మంటలు తీర్చారని అన్నారు. రైతులకు వ్యవసాయ గొట్టపు బావులు, ఉచిత విద్యుత్, సబ్సిడీ పథకాలు వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలకు రూపకల్పన చేసి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. భార్య లేకపోయినా భర్త లేకపోయినా అవసరాలు తీర్చే సాధనంగా సెల్‌ఫోన్ మారిందన్నారు.

# ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో తాగునీరు, మురుగునీటి నిర్వహణ బాధ్యతలు జలమండలికి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఉప్పల్ భగాయత్ లే అవుట్‌కి మంచినీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ నిర్వహణను జలమండలి త్వరలో చేపట్టబోతుంది. ఇందులో భాగంగా జలమండలి ఎండి దానకిషోర్ హెచ్ఎండిఏ అధికారులతో కలిసి గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. రానున్న మూడు సంవత్సరాల వరకు ఈ ప్రాంతంలో మంచినీటి సరఫరా, మురుగునీటి నిర్వహణను జలమండలి చేపట్టనుంది. దీనికి అయ్యే నిర్వహణ వ్యయాన్ని హెచ్ఎండిఏ భరించేలాగా ప్రతిపాదనలు రూపొందించాలని ఎండి అధికారులను ఆదేశించారు. నగరంలోని ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో ఫేస్ 1లో 413 ఎకరాలు, ఫేస్ 2లో 72 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్, మల్టీపర్పస్ లే అవుట్లను హెచ్ఎండిఏ గతంలో అభివృద్ధి చేసింది. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాలు మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల కోసం పైపు లైన్లతో పాటు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను సైతం నిర్మించింది. తాగునీటి అవసరాలు తీర్చేందుకు రెండు ఫేజుఈలలో మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు, మూడు సంపులను నిర్మించింది. అంతేకాకుండా పంప్ రూములను సైతం ఏర్పాటు చేసింది. అయితే వీటిని ఉపయోగించడం లేదు. హెచ్ఎండిఏ తాజాగా ఇక్కడ ప్లాట్లను వేలం వేయడంతో చాలా మంది వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. ఈ నేపథ్యంలో తాగునీటి, మురుగు నీటి పారుదల డిస్ట్రిబ్యూషన్ లైన్లు తదితర వాటిని ఉపయోగంలోకి తీసుకురావల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఎండి దానకిషోర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితుల అవగాహన కోసం ఇరు శాఖల అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇక్కడున్న డిస్ట్రిబ్యూషన్ లైన్ల ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసి, ఇరుశాఖల ఇంజనీర్లు మంచినీటి సరఫరా కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక తయారు చేసి నివేదిక సమర్పించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. పంపింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను సైతం త్వరగా పూర్తిచేయాలన్నారు. సివరేజి నిర్వహణ కోసం ఇప్పటికే నిర్మించిన భూగర్భ డ్రైనేజీని ఉపయోగంలోకి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో నివాసాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ఈ లే అవుట్ల కోసం ప్రత్యేక వేరువేరుగా మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించడానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌బాబు, ఆపరేషన్ డైరెక్టర్ స్వామి, సిజిఎం సుజాత, హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్‌రెడ్డి, ఎస్ఈ యూసుఫ్ హుస్సేన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీకి హైకోర్టులో న్యాయం జరుగుతుంది

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి హైకోర్టులో న్యాయం జరుగుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. సూరత్ సెసన్ కోర్టులో రాహుల్‌గాంధీ పిటిషన్‌ను తిరస్కరించిన విషయంపై స్పందించారు. మోడి ఇంటిపేరుపై రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగంపై పరువు నష్టం దావా కేసులో రెండేళ్ల శిక్ష వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సెషన్ కోర్డులో గురువారం రాహుల్‌గాంధీ పిటిషన్‌ను తిరస్కరించారు. అయితే హైకోర్టులో న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు.

### డిఎవి స్కూల్ ఘటనపై పోరాడిన

## కాంగ్రెస్ ఎస్సీ లీగల్ వింగ్ వైస్‌చైర్మన్‌కు ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం అభినందన

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** బంజారాహిల్స్ డిఏవి స్కూల్ నాలుగున్నర రెండు సంవత్సరాల పాపై లైంగిక దాడికి పాల్పడిన ప్రిన్సిపల్ డ్రైవర్‌కి న్యాయస్థానం 20 సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. ఈకేసులో కీలక పాత్ర పోషించి తల్లిదండ్రులను ధైర్యంగా ముందుకు నడిపించిన ఎస్సీ సెల్ లీగల్ వింగ్ వైఎస్ చైర్మన్, న్యాయవాది కాంపెల్లి ఉదయ్‌కాంత్‌ను ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం అభినందించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అభినందనలు తెలిపారు. ఇటువంటి దుర్ఘట నలు పునరుద్దరణ కాకుండా ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రీతం డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ నిర్లక్ష్యం ఉన్నప్పటికీ కోర్టు క్లీన్‌చీట్ ఇవ్వడం బాధకరం అన్నారు. ఇందులో ప్రాసిక్యూషన్ వైఫల్యం ఉందని చెప్పి కుటుంబానికి సరైన న్యాయం చేయాలని ప్రిన్సిపల్ కూడా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దుర్ఘటనపై వివక్ష చూపించడం వల్ల న్యాయస్థా నాలపై నమ్మకం కోల్పోతారన్నారు. బతికి ఉండాలంటే హైకోర్టు జోక్యం చేసుకుని ఆ కుటుంబాలను తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ నాయకుడు వెంకటరెడ్డి

# బిజెపి హటావో దేశ్‌కి బచావో

## రాజ్యాంగాన్ని విస్మరిస్తోన్న కేంద్ర ప్రభుత్వం

## మత రాజకీయాలను తిప్పికొడదాం: చాడ వెంకటరెడ్డి

**కోహెడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** బిజెపి హటావో దేశ్‌కి బచావో..కేంద్ర ప్రభుత్వం రాజ్యాం గాన్ని విస్మరిస్తున్నదని మతం పేరుతో పబ్బం గడుపుకుంటూ రాజకీయాలు చేస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంటకరెడ్డి అన్నారు. పల్లె పల్లెకు సీపీఐ అనే నినాదంతో ప్రజాచైతన్య యాత్ర 5వరోజు కోహెడ మండలానికి చేరుకుంది. కోహెడ మండల కేంద్రంలోని హైస్కూల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పార్టీ శ్రేణులు, ప్రజలు డప్పు చప్పుళ్లతో పాద యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కారు ధరలు విపరీతంగా పెంచి పేదల బతుకులు విఛ్చిన్నం చేస్తున్నదని కేంద్ర సర్కాను గద్దె దించాలన్నారు. కేంద్ర సర్కారు ప్రభుత్వరంగ సంస్థలను అదాని లాంటి బడా బాబులకు అమ్మడమే పనిగా పెట్టుకుందన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమవు తున్నదన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ప్రజాసమస్యలపై పోరాటం చేయడమే సీపీఐ లక్ష్యమన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డి తదితరులు మాట్లాడారు.

# కేంద్ర సర్వీసుల్లోకి ఎస్సీ సంక్షేమ కమిషనర్ యోగితా

**హైదరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తెలంగాణ ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా పనిచేస్తున్న యోగితారాణా కేంద్ర సర్వీసులకు వెళ్లనున్నారు. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర నియామకాల కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. 2003 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి యోగితారాణా గతంల వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గాను, నిజామాబాద్, హైదరాబాద్ జిల్లాలకు కలెక్టరుగా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో ఐఏఎస్ శిక్షణ పూర్తి చేశారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టరు, రంపచోడవరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. జమ్మూ రాష్ట్రానికి చెందిన యోగితారాణా భర్త మాణిక్కరాజ్ కణ్ణన్ కూడా ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహిస్తున్నారు. 2017 సంవత్సరంలో సంగారెడ్డి కలెక్టరు, అనంతరం తెలంగాణ అదనపు ఎన్నికల అధికారిగా పనిచేశారు.

# పవర్‌స్టార్ సూపర్ స్టైలిష్ పిక్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ కెరీర్‌లో మునుపెన్నడూ లేని విధంగా వరుస ఇనిమాలు చేస్తూ బిజీగాఉన్నారు. ఆయన హీరోగా యంగ్ టాలెంటెడ్ దర్శకుడు సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీ చిత్రం వీటిలో ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. పవన్‌కల్యాణ్ వీరాభిమానిసుజిత్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆటోమేటిక్‌గా అంచనాలు పెరిగాయి.. ఈచిత్రానికి సంబంధించి షూటింగ్ ముంబైలో శరవేగంగా జరగుతోంది.. పవన్‌కల్యాణ్ సూపర్ స్టైలిష్‌గా సెట్స్‌లోఉన్నటువంటి పిక్ ఒకటి మేకర్స్ తాజాగా విడుదల చేశారు.. తన స్వాగ్, డైనమిక్ ఎనర్జీని తీసుకొస్తున్న ఫొటో అంటూచెప్పుకొచ్చారు మేకర్స్.. ఓజీసెట్స్ నుంచి రిలీజైన ఈ ఫొటో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రిలీజైన కొద్ది సేపటికే వైరల్‌గా మారుతోంది.. సినిమాసెట్స్ మీదకు వెళ్లినప్పటినుంచి మేకర్స్ సరికొత్త అప్‌డేట్స్‌ను ఇస్తూనే ఉన్నారు.. ఈ వరుస అప్‌డేట్స్‌తో ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పవన్‌కల్యాణ్ సరసన ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. డివివి ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై డివివి దానయ్య నిర్మిస్తు న్నారు. సంగీత సంచలనం థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'సైంధవ్' నుంచి ఆసక్తికరమైన అప్‌డేట్



స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ తాజాగా విడుదలకాబోతున్న సల్మాన్‌ఖాన్ మూవీ కిసీ కా భాయ్ కిసీ కి జాన్..లో కన్పించబోతునానరు. ఆ తర్వాత నటుడు హిట్ ప్రాంచైజీ ఫేమ్ శైలేష్‌కొలను దర్శకత్వం లోసైంధవ్ అనే యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించను న్నారు.. సైంధవ్ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్‌గా ఎంపికైందనే విషయంతెలిసిందే.. ఇపుడు ఈచిత్రానికి సంబంధించి మరో కీలక అప్‌డేట్‌ను శుక్రవారం ప్రకటించనున్నట్టు మేకర్స్ తెలిపారు. రేణు అనే కీలకపాత్ర పోస్టర్‌ను శుక్రవారం యూనిట్ విడుదల చేయనుంది.. సైంధవ్ మిషన్‌లో రేణు కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు. ఈ రేణు పాత్రలో ఏ నటి నటిస్తోం ది..అనేది శుక్రవారం తెలియ నుంది.. ప్రస్తుతం ఈచిత్రం రెండు షెడ్యూల్ జరుపుకుం టోంది.. నిహారిక ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి సైంధవ్‌ను నిర్మిస్తు న్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈడిసెంబర్22న విడుదల కానుంది.

# 'బుట్టబొమ్మ' ముచ్చట్లు



స్టార్ హీరోయిన్ పూజాహెగ్డే.. తెలుగులో ఆమె కెరీర్ ఓ రేంజ్‌లోసాగుతోంది..అల్లు అర్జున్‌తోస్టార్ట్ చేసి టాలీవుడ్ స్టార్ హీరోలందిరకీతోనటించింది. ప్రస్తుతం సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో కలిసి ఓచిత్రంచేస్తోంది.. మహేష్ ఒక అద్భుతమైన నటుడిని చెబుతుంది.. మహేష్28లోసినిమాలో లుక్స్ చాలా కొత్తగా ఉంటాయని పేర్కొంది... ఇక ఎన్టీఆర్ గురించి ఆమె ఇంట్రెస్టింట్ కామెంట్ చేసింది.. ఎన్టీఆర్‌కు తెలుగు బాగా వస్తుందని, బాగా మాట్లాడుతారని, ఎంత పెద్ద డైలాగ్ అయినా సరే ఇలా చూసి అలాచెప్పేస్తారని చెప్పింది.. ఎన్టీఆర్‌తో సెట్‌లోఉంటే హుషారుగా ఉంటుందని పేర్కొంది.. ఇక బనీతోసినిమా చేయటం చాలా సరదాగాఉంటుందని పేర్కొంది..

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా.... టూ సోల్స్..



కథలో కొత్తదనం ఉండాలే కానీ ఆసినిమా విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు.. ఎలాంటి భారీ కాస్టింగ్ లేకుండానే కథనాన్ని ప్రేక్షకుడికి అర్ధమయ్యేలామలిచి ఎంతో మంది కొత్త దర్శకులు సక్సెస్ అయ్యారు. అదేబాటలో ఇపుడు యువ దర్శకుడు శ్రావణ్ ఓ సరికొత్త ఫీల్‌గుడ్ లవ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. టు సోల్స్.అనే డిఫరెంట్ టైటిల్‌తో తన దర్శకత్వంలో రూపొం దిన కొత్త సినిమాను విడుదలచేయబో తున్నారు.. పరమకృష్ణ పిక్చర్స్ అండ్ క్రియేషన్స్ బ్యానర్‌పై విజయలక్ష్మి వేలూరి నిర్మించిన ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్‌పనులు పూర్తి చేసుకుంది.. రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఏప్రిల్ 21న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈమేరకు ప్రమోషన్స్ లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. వెండి తెరపై ఓ డిఫరెంట్ లవ్‌స్టోరీని చూడొచ్చని మేకర్స్ అంటున్నారు. త్రినాథ్ వర్మ, భావన సాగిహీరోహీరోయిన్లుగా నటించారు.. రవితేజ మహదాన్యం, మౌమిక రెడ్డి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.. మనకు ఎదరయ్యే ఏ పరిచయం కూడ యాధృచ్ఛికం కాదు అనే కథా నేపథ్యంలోగతంలో ఎన్నడూ చూడని ఆసక్తికర ఎలిమెంట్స్ జోడించి ఈ సినిమాను రూపొందించారని టీజర్, ట్రైలర్ స్పష్టం చేశాయి.. రెండు ఆత్మల మధ్య జరిగే ప్రయాణాన్ని సగటు ప్రేక్షకుడికి ఇంట్రెస్టింగ్ అన్పించేలా తెరకెక్కించారని తెలుస్తోంది..




# 'సామజవరగమన' ఫస్ట్ సింగిల్

శ్రీ విష్ణుహీరోగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలోరూపందుతున్న ఫ్యామలీ ఎంటర్ టైనర్ సామజవరగమన... అనిల్‌సుంకర సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీ విష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.. ఇప్పటికే విడుదల



ైన సినిమా ఫస్ట్ గ్లింప్స్‌కు మం చి స్పందన వచ్చిది. సినిమా అవుట్ అండ అవుట్ ఫ్యామిలీ ఎంటర్ టైనరగా ఉండ బోతోందని భరోసా ఇచ్చింది.. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ వాట్‌టు డూ.. పాటను విడుదల చేశారు.. గోపీసుందర్ సంగీతం అందించారు.. శ్రీమణి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. జస్సీ గిఫ్ట్ ఈ పాటను ఆలపించారు.. ఈ పాటలో శ్రీవిష్ణు చేసిన మాస్ మూమెంట్స్ అలరించాయి.. దర్శకుడు అబ్బరాజుస్వయంగా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు.. మే 18న ఈచిత్రం వేసవి కానుకగా రాబోతోంది.

# 'ఉగ్రం' ట్రైలర్‌పై క్లారిటీ

టాలీవుడు టాలెంటెడ్ నటుడు అల్లరి నరేష్ హీరోగా చేస్తున్న తాజా చిత్రం ఉగ్రం.. మిర్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. దర్శకుడు విజయ్ కనకమేడల తెరకెక్కిస్తున్నారు. సాలిడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. అల్‌రెడీ అల్లరి నరేష్, విజయ్ కాంబోలో వచ్చిన నాంది మంచి హిట్ కావటంతో ఈసినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. పైగా టీజర్, పటలు కూడ ప్రామిసింగ్‌గా ఉండేసరికి ఇపుడు ట్రైలర్‌పై ఆసక్తి నెలకొంది.. ట్రైలర్ విడుదల తేదీపై మేకర్స్ ఇంట్రెస్టింగ్ వీడియోను విడుదల చేశారు. అల్లరి నరేష్ కెరీర్‌లో ఐకానిక్‌రోల్స్‌లో ఒకటైన





గాలిశ్రీను ఉగ్రంలోపోలీసు అయిన నరేష్ పాత్రను పరిచయం అయ్యి మాట్లాడితే ఎలా ఉంటుందో అన్నట్టుగా డిజైన్ చేసిన క్లిప్ వింటేజ్ అల్లరి నరేష్ కామెడీని చూపించింది..దీంతో ఈసినిమా ట్రైలర్‌ని ఈ ఏప్రిల్21న సాయంత్రం విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు..

# అల్లు అర్జున్ పుష్ప పార్ట్3 ఫిక్స్?




ఐకాన్‌స్టార్ అలు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శక త్వంలోప్రస్తుతం తెరకెక్కు తున్న పాన్‌ఇండియన్ మాస్ యాక్షన మూవీ పుష్ప 2 (ది రూల్).. ఇటీవల రిలీజ్ అయిన పుష్ప2 ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంది.. మూవీపై మంచి అంచనాలు పెంచేసింది.. మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈమూవీ వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం కన్పిస్తోంది... అయితే విషయం ఏంటంటే.. తాజాగా టాలీవుడ్ బజ్ ప్రకారం ఈ మూవీకి సీక్వెల్‌గా పుష్ప3 కూడ పక్కాగా రానున న్నట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ విషయంపై ఇండస్ట్రీ వర్గాలతోపాటు మీడియామాధ్యమాల్లో కూడ టాక్ వచ్చినప్పటికీ లేటెస్ట్ న్యూస్ ప్రకారం పుష్ప 3 కూడ మేకర్స్ లాక్ చేసినట్టు తెలిసింది. సుకుమార్ మూడవ పార్ట్‌ను మరింత అద్భుతంగా సిద్ధం చేయనున్నట్టు చెబుతున్నారు. దీనిపై అధికారిక సమాచారం రావాల్సి ఉంది.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ

స్టార్ భామ కాజల్ అగర్వాల్ తాజాగా కోస్టీచిత్రంతో ప్రేక్షకుల మందుకు వచ్చారు. తమిళంలో ఘోస్టీగా వచ్చిన ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది... అయితే ఇపుడు ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమ వుతోంది.. ఏప్రిల్ 23న జీ తెలుగులో ప్రసారం కానుం ది.. కళ్యాణ్ దర్శకత్వం వహించారు. సీడ పిక్చర్స్ నిర్మించింది.. ఈచిత్రంలో యోగిబాబు, రెడిన్ కింగ్స్లీ, రాధిక శరత్‌కుమార్, ఊర్వశీ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. సామ్ సిఎస్ సంగీతం అందించారు.




# అన్నీ మంచి శకునములే నుంచి గలగల ఏరులా పాట విడుదల

స్వప్న సినిమా ప్రొడక్షన్ హౌస్ కథల ఎంపికలో ఎంత జాగ్రత్త తీసుకుంటుందో సంగీతం విషయంలో కూడఅంతే జాగ్రత్త తీసుకుంటుంది . స వ్వప్న సినిమా వారి గత సినిమాలన్నీ మ్యూజికల్ హిట్ స.. ఇపుడు నందిని రెడ్డి దర్శకత వ్ంలో సంతోష్ శోభన్ కథానాయకుడిగా నటించిన చిత్రం అన్నీ మంచి శకునములే.. సినిమా కూడ థియేటర్లలోకి రాకముందే మ్యూజికల్ హిట్ అవుతోంది.. సినిమాలోని మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు



థర్డ్ సింగిల్ గల గల ఏరులా పాటని విడుదల చేశారు. ఈ డ్రీమీ నెంబర్ ప్లజంట్‌గా ప్రారంభ మైంది.. మిక్కీ జే మేయర్ తనదైన శైలిలో శ్రోతలని మెస్మరైజ్ చేసే నెంబర్‌ను కంపోజ్ చేశారు.. విభిన్న వాయిద్యాలతో పాటనుచాలా రిచ్‌గా ఆర్కెస్ట్రేషన్ చేశారు. రెహ్మాన్ లిరిక్స్ రాశారు.. నకుల్ అభ్యంకర్, రమ్య భట్ అభ్యంకర్ గానం మరింత ఆకర్షణ తీసుకొచ్చింది.. ఇటలీలోని కొన్నిఅంద మైన లోకేషన్లలో ఈ పాట చాలా ప్లజెంట్‌గా చిత్రీకరించారు.. సంతోష్ శోభన్, మాళవిక నాయకర్ ఉత్సాహంగా కన్పించారు. వారి కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. అన్నీ మంచి శకునములే చిత్రంలో రాజేంద్రప్రసాద్, రావు రమేష్, నరేష్, గౌతమి, సౌకార్ జానకి, వాసుకి పలువురు ప్రముఖ నటీనటులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. దావూద్ స్క్రీన్‌ప్లే అందించగా, లక్ష్మీభూపాల డైలాగ్ రైటర్, దివ్య వాజయ్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మే 18న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది..

# ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్

నాచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా కత్త దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన తాజా చిత్రం దసరా... భారీఅంచనాలతో రిలీజ్‌కు వచ్చిన ఈసినిమా నాని కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.. ఇక ఈసినిమా ఇప్పటికే పలు చోట్ల థియేట్రికల్ రన్‌ను విజయవంతంగా కొనసాగిస్తుండగా, గత కొన్ని రోజుల క్రితం అయితే ఈసినిమా ఓటిటి డెబ్యూపై



ఇంట్రెస్టింగ్ బజ్ వచ్చింది. దీంతో ఈసినిమా మేలో రావచ్చని టాక్ రాగా ఇపుడు అయితేఈ సినిమా అధికారిక డేట్ అయితే వచ్చేసింది.. ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ప్లిక్స్‌తో ఈసినిమా ఈ ఏప్రిల్ 27 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది.. దీంతో ఈసినిమా ఓటిటి రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్తే..ఈచిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు..

# పప్పుల్ని ఇలా తింటే మంచిదట !



మనం ఏది తిన్నా ఆరోగ్యం కోసమే! అయితే ఆహార పదార్థాల్ని తీసుకునే క్రమంలో కొన్ని కచ్చితమైన నియమాలు పాటిస్తేనే అందులోని పోషకాలు శరీరానికి అందుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పప్పుల్ని తీసుకునే విషయంలో కొన్ని అంశాలు దృష్టిలో పెట్టుకోవాలంటున్నారు. పప్పుల్లో ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలున్న వంటి పోషకాలే కాదు.. వీటి పనితీరుకు ఆటంకం కలిగించే యాంటీ న్యూట్రియంట్లు కూడా ఉంటాయి. ఇవి పోషకాల్ని శరీరం గ్రహించకుండా అడ్డుపడతాయి. తద్వారా అజీర్తి, కడుపుబ్బరం, గ్యాస్ట్రిక్ సమస్యలు.. వంటివి తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే ఈ సమస్యలు రాకూడదంటే పప్పుల్ని ఆహారంగా తీసుకునే క్రమంలో ఈ మూడు నియమాలు పాటించడం ముఖ్యమంటున్నారు నిపుణులు.

**మొలకెత్తించాలి? ....** చాలామందికి పప్పుల్ని నేరుగా వండుకోవడం లేదంటే వివిధ వంటకాల్లో భాగం చేసుకోవడం అలవాటు. కానీ ముందు వీటిని నానబెట్టి, మొలకలొచ్చాక వండుకునే వారు చాలా తక్కువమంది ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల యాంటీ న్యూట్రియంట్లను విచ్ఛిన్నం చేసే ఎంజైమ్‌లను ప్రేరేపించచ్చు. ఎందుకంటే పప్పుల్లో ఉండే పోషకాల్ని శరీరం



గ్రహించకుండా ఈ యాంటీ న్యూట్రియంట్లు అడ్డుపడతాయి. అదే నానబెట్టి, మొలకలెత్తించిన పప్పుల్లో వీటి శాతం తగ్గిపోతుంది. తద్వారా సూక్ష్మ పోషకాలు ప్రొటీన్.. వంటివి శరీరానికి అందుతాయి. అరుగుదల మెరుగుపడి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడచ్చు.

**వాటితో కలపండి !** పప్పుల్ని బియ్యంతో కంటే చిరుధాన్యాలు, కాయధాన్యాలతో కలిపి తీసుకోవడం వల్ల వాటిలోని సుగుణాలను శరీరం గ్రహించే సామర్థ్యం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఫలితంగా ఎముకలు దృఢంగా మారతాయి. శరీరంలో యాంటీ బాడీస్ ఉత్పత్తై రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది. అంతేకాదు. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోకుండా జాగ్రత్తపడచ్చు.

**ఇలా తీసుకోవచ్చు....** సాధారణంగా చాలామంది కంది, పెసర, శెనగ.. వంటి పప్పుల్నే రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటారు. కానీ మన దేశంలో ఎన్నో రకాల పప్పులు, కాయ ధాన్యాలు అందుబాటులో ఉన్నాయి కాబట్టి వారానికి కనీసం ఐదు రకాలనైనా ఆహారంలో భాగం చేసుకుంటే అటు వాటిలోని పోషకాలు శరీరానికి అందుతాయి. అలాగే వాటి రుచినీ అస్వాదించచ్చు. ఈ క్రమంలో వీటితో పచ్చళ్లు, ఇడ్లీ, దోసె, లడ్డూలు, హల్వా, పాపడ్, వంటి విభిన్న వంటకాల్ని తయారుచేసుకొని తినచ్చు. తద్వారా పొట్టలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది.. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

**ప్రయోజనాలెన్నో !....** పప్పుల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు.

- పప్పుల్లో ఎక్కువ మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కణాల్ని ఫ్రీరాడికల్ డ్యామేజ్ నుంచి రక్షిస్తాయి. తద్వారా జీవక్రియల పనితీరుకు ఆటంకం జరగదు. అలాగే రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుంది.
- పప్పుల్లో ఉండే పొటాషియం రక్తప్రసరణను అదుపులో ఉంచుతుంది. అలాగే శరీరంలో కొవ్వు స్థాయిలు తగ్గేలా చేసి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.



- కాయధాన్యాలు, పప్పులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ విలువ కలిగి ఉంటాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా జాగ్రత్త పడచ్చు.
- గర్భం ధరించిన మహిళలకు ఫోలికామ్లం చాలా అవసరం. ఇది బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేలా చేస్తుంది. కాబట్టి ఈ పోషకం ఎక్కువగా ఉండే పప్పులు, కాయధాన్యాలు గర్భిణులు ఎక్కువగా తీసుకోవడం మంచిది.
- వీటిలోని ఫైబర్, ప్రొటీన్లుకడుపు నిండుగా ఉండేలా చేసి ఆకలిని అదుపు చేస్తాయి. తద్వారా ఏది పడితే అది తినకుండా బరువును అదుపులో ఉంచుకోవచ్చు.
- ఇక పప్పులు, కాయధాన్యాలు గింజ ధాన్యాల్లో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో సహకరిస్తాయి. ❑

# చేనేత వస్త్ర రంగంపై మక్కువతో..

ఎన్ని ఫ్యాషన్లు పుట్టు కొచ్చినా, పాశ్చాత్య పోక డల ప్రభావం ఎంత ఉన్నా.. చేనేత వస్త్రాలతో వచ్చే కళ, అందమే వేరు! అయితే స్వచ్ఛమైన నూలుతో తయారవ్వాల్సిన దుస్తులు కాస్తా రసాయనమయం అవుతున్నాయి. మరోవైపు పత్తి సేకరించడం దగ్గర్నుంచి.. దాన్ని వస్త్రంగా మలిచేంతవరకు.. ప్రతిదీ యంత్రాల ద్వారానే జరిగిపోతోంది. తద్వారా చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. ఇలా మొత్తానికి మన ప్రాచీన చేనేత సంస్కృతి కనుమరుగైపోతోందన్న విషయాన్ని జీర్ణించుకోలేక పోయారు తమిళనాడులోని పొల్లాచ్చికి చెందిన విజయలక్ష్మి నాచియార్. చేనేత వస్త్ర పరిశ్రమకు పునర్వైభవం తీసుకురావాలని కంకణం కట్టుకున్న ఆమె.. తన భర్తతో కలిసి 'ఎథికస్ స్టూడియో'ను ప్రారంభించారు. పత్తి పండించడం దగ్గర్నుంచి వాటిని అంతిమంగా దుస్తులుగా మలచడం వరకు.. ప్రతి దశలోనూ పర్యావరణహిత మార్గాల్నే అనుసరిస్తున్నారామె. చీరచీరలో ఓ కథ దాగుందంటోన్న విజయలక్ష్మి. తమ చీరలు స్మృతీ ఇరానీ, సోనియాగాంధీ, సుధా మూర్తి.. వంటి ఎంతమంది ప్రముఖుల ఎనసు దోచుకున్నాయంటున్నారు.

విజయలక్ష్మి నాచియార్ తమిళనాడులోని పొల్లాచ్చిలో ఓ వ్యాపార కుటుంబంలో పుట్టి పెరిగారు. ముఖ్యంగా ఆమె కుటుంబంలో మూడు తరాల పూర్వీకులు పత్తి వ్యాపారంలో కొనసాగారు. ఇలా చిన్న వయసు నుంచి ఈ వాతావరణంలో పెరిగిన ఆమెకు చేనేత వస్త్ర రంగంపై మక్కువ పెరిగింది. అందుకే భవిష్యత్తులో ఇదే రంగంలో స్థిరపడాలని నిర్ణయించుకున్నారు విజయలక్ష్మి. ఈ క్రమంలోనే టెక్స్‌టైల్స్ విభాగంలో డిగ్రీ పూర్తిచేశారామె.

**అది జీర్ణించుకోలేకే....** విజయలక్ష్మి భర్త మణి చిన్నస్వామిది కూడా పత్తి వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబమే! అయితే ఒకానొక సందర్భంలో పత్తి ఉత్పత్తి దగ్గర్నుంచి.. దాంతో తయారయ్యే ఫ్యాబ్రిక్స్ దాకా.. ప్రతిదీ రసాయనమయం అవుతోందని, ప్రతి దశలోనూ మెషినరీ ఉపయోగించడంతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్న విషయం గుర్తించింది విజయలక్ష్మి. ఇలా ప్రాచీన చేనేత పరిశ్రమ అంతరించిపోవడం ఈ దంపతుల్ని ఆలోచనలో పడేసింది. ఎలాగైనా స్థానికంగా ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావాలని కంకణం కట్టుకున్న ఆమె. తన భర్తతో కలిసి 2008లో 'ఎథికస్ స్టూడియో' పేరుతో చేనేత వ్యాపారాన్ని ప్రారంభించారు. సేంద్రియ పద్ధతిలో పత్తి సాగు చేయడం, దాన్ని మిల్లుల్లో కాకుండా.. స్థానిక కార్మికులతో చేత్తో వడికించడం, సహజసిద్ధమైన రంగులద్దడం, ఇలా తయారైన ఫ్యాబ్రిక్‌తో చీరలు, ఇతర దుస్తులు నేయడం.. ఇలా ప్రతి దశలోనూ పర్యావరణహిత మార్గాల్నే అనుసరిస్తున్నారు విజయలక్ష్మి.

**ప్రతి దశా పార్యావరణహితమే ....** ' మన దేశంలో ప్రధాన కాలుష్య పరిశ్రమల్లో పత్తి ఒకటి. పత్తి వ్యాపార కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన మేము మళ్లీ ఇదే పొరపాటు చేయకూడదనుకున్నాం. అందుకే అటు పర్యావరణహితంగా, ఇటు చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే ముఖ్యోద్దేశంతోనే ఎథికస్‌ను ప్రారంభించాం. పత్తి పంటకు సేంద్రియ పద్ధతుల్లో సేకరించిన పత్తి గింజల్నే వాడతాం. మిల్లులో తయారయ్యే నూలు కంటే వడిచించడం అనేది చాలా ఆలస్యంగా జరిగే ప్రక్రియ. కానీ దాని అందం, ప్రత్యేకతే వేరుగా ఉంటుంది. మరోవైపు దీనివల్ల చేనేత కార్మికులకు ఉపాధీ దక్కుతుంది. అందుకే పత్తి గింజలు, పంట దగ్గర్నుంచి సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నాం. స్థానిక రైతులు, చేనేత కార్మికులతో పాటు కర్ణాటకలో పత్తి సాగు చేసే రైతుల్ని ఈ ప్రాసెస్‌లో భాగం చేస్తున్నాం. ఇక టై అండ్ డై కోసం కూడా సహజ సిద్ధమైన రంగుల్నే ఉపయోగిస్తున్నాం. తద్వారా ఆరోగ్యానికి, చర్మానికీ ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు'.. అంటూ తన చేనేత వస్త్ర వ్యాపారం గురించి చెప్పుకొచ్చారు విజయలక్ష్మి.

**చీర చీరకో కథ ....** ఇలా వడికించిన పత్తితో చేనేత చేరలే కాదు. స్టోల్స్, స్కార్ఫ్స్, దుపట్టాలు.. వంటివెన్నో తయారుచేస్తున్నారు విజయలక్ష్మి. ఇలా తన ప్రతి ఉత్పత్తిపై.. దానికి సంబంధించిన ఓ చిన్న కథను ట్యాగ్‌గా అటాచ్ చేస్తుంటారు. ఈ క్రమంలో దాని తయారీలో వాడిన పత్తి ఎక్కడ పండింది?. ఎవరు పండించారు?, ఆ ఉత్పత్తి నేయడానికి ఎంత సమయం పట్టింది? వంటి వివరాలన్నీ అందులో పొందుపరుస్తారు. 'కొన్నేల్ల క్రితం నేను, మావారు ముంబయిలో ఆర్నిథాలజీ (పక్షి శాస్త్రం) కోర్సు చేశాం. అక్కడ చుట్టుపక్కల రంగురంగుల పక్షులుండేవి. వాటిని చూసినప్పుడల్లా మనసు ఆహ్లాదంతో



నిండిపోయేది. ఇలాంటి మనసుకు హత్తుకునే రంగులతో చీరల్ని ఎందుకు నేయకూడదు? అనిపించింది అంతే.. ఆయా రంగుల థీమ్‌తో చీరల్ని రూపొందించాం. ఆ తర్వాత 'మద్రాస్ చెక్స్'



పేరుతో జామెట్రిక్స్ లైన్/యాంగిల్స్ /బ్లాక్స్ నేపథ్యంలో మరిన్ని దుస్తులు నేయించాం. స్ప్రింగ్/సమ్మర్ కలెక్షన్‌గా 'క్రాస్‌రోడ్స్' అనే థీమ్‌తో సరికొత్త చేనేత దుస్తుల్ని వినియోగదారులకు అందు బాటులోకి తీసుకొచ్చాం. అలాగే 'మ్యాచ్‌మేకర్', యాష్ చోప్రా సినిమాల్లోని ప్రేమను ప్రతిబింబించేలా 'లవ్' థీమ్‌తో, విక్టోరియన్ పువ్వులు/ఉద్యానవనాల నేపథ్యంలో 'బలద్ ఆఫ్ బ్లాసమ్స్' పేరుతో మరో కలెక్షన్.. ఇలా మేము రూపొందించే దుస్తుల్లో ఎన్నో కథలు దాగున్నాయి. అలాగే ప్రతి చీరకో ప్రత్యేకత ఉంటుంది. అంటున్నారు విజయలక్ష్మి.

**ప్రముఖులు మెచ్చిన బ్రాండ్ ....** ప్రస్తుతం 800 మందికి పైగా రైతులు, వందలాది చేనేత కార్మికులు, అనుభవజ్ఞులైన డిజైనర్లతో ఎథికస్ స్టూడియోను నడుపుతున్నారీ హ్యాండ్లూమ్ వారియర్. 'దుస్తులు ధరించడంతోనే సరిపోదు.. వాటితో మనసులో ఓ ఆహ్లాదకరమైన భావన కలగాలి. శరీరానికి సౌకర్యవంతంగానూ ఉండాలి. అందుకే మేము రూపొందించిన చీరలు స్మృతీ ఇరానీ, సుష్మా స్వరాజ్, సోనియాగాంధీ, సుధామూర్తి భోభా దే.. వంటి ఎంతోమంది ప్రముఖుల వార్డ్‌రోబ్‌లో చేరాయి'. అంటున్నారు విజయలక్ష్మి. ఇలా తన సంస్థ ద్వారా ఎంతోమంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తోన్న ఆమె. వాళ్ల పిల్లలకు ఉచితంగా విద్యను అందించడం కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్‌ని కూడా నడుపుతున్నారు. మరోవైపు పర్యావరణహితమైన పంటలు పండించడంలో రైతుల్ని నిష్ణాతుల్ని చేయడానికి వారిని ప్రత్యేక పర్యటనలకు కూడా తీసుకెళ్తున్నారు. ఇలా విభిన్న రకాలు తనలోని సేవా దృకత్పథాన్ని చాటుకుంటున్నారు విజయలక్ష్మి.

# సలామ్ రంజాన్ హలీమ్

హైదరాబాద్ పేరు చెప్పగానే గుర్తొచ్చేది బిర్యానీ అయితే ఈ రంజాన్ మాసంలో ఎక్కువ మందిని ఆకర్షించేది హలీమే. రుచి చూసిన వారెవరైనా దీనికి గులామ్ కావా ల్సిందే. చికెన్ మటన్‌లతో పాటూ శాకా హారులూ తినేలా వెజ్ హలీమ్‌నూ చేసుకోవచ్చు. అన్ని రకాలుగా అందరి నోటికీ సురులు అందిస్తోన్న హలీమ్‌కు సలామ్ చెప్పాల్సిందే!



## మటన్‌తో...

**కావాల్సినవి :** గోధుమలు-250 గ్రా.. బోన్‌లెస్ మటన్-300గ్రా.. నెయ్యి-100గ్రా.. ఉల్లిగడ్డలు-మూడు, నిమ్మకాయలు-రెండు, గరంమసాలా-రెండు పెద్ద చెంచాలు, ఉప్పు-రుచికి సరిపడినంత, పచ్చిమిర్చి-20 గ్రా.. అల్లం చిన్న ముక్క, వెల్లుల్లి రెబ్బలు-ఏడు, కొత్తిమీర-చిన్న కట్ట, జీడిపప్పు, బాదంపప్పు గుప్పెడు.

**తయారీ :** గోధుమలను శుభ్రంగా కడిగి రెండు గంటలపాటు పాపబెట్టాలి. తర్వాత పచ్చిమిర్చి, అల్లంవెల్లుల్లిని మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. తర్వాత మటన్‌ని శుభ్రంగా కడగాలి. అందులో గ్రైండ్ చేసి పెట్టుకున్న మిర్చీ పేస్ట్‌ను కలిపి గంటపాటు పక్కన ఉంచాలి.

- నాని గోధుమలు, మూటకట్టి, తగినన్ని నీళ్లు పోసి మూతపెట్టి ఉడికించాలి. నాలుగు కూతలు వచ్చాక మూత తీసి గోధుమ రవ్వ వేసి కలిపి మూత పెట్టాలి. మళ్లీ నాలుగు కూతలు వచ్చేవరకు ఉడికించాలి. పూర్తిగా చల్లారిన తర్వాత పోటీ మసాలా మూట తీసేసి ఈ మిశ్రమాన్ని మిక్సీలో వేసి గ్రైండ్ చేసుకోవాలి.
- పొయ్యి మీద పాన్ లేదా మందపాటి గిన్నె పెట్టి నూనె పోసి వేడి చేయాలి. ఇందులో మిగిలిన లవంగాలు, యాలకులు, దాల్చియన చెక్క, షాజీరా, అల్లంవెల్లుల్లి ముద్ద, మిగిలిన పచ్చిమిర్చి నూరి వేయాలి. 2. కొద్దిగా వేగాక కారం, మిరియాల పొడి, శొంఠి పొడి, గరంమసాలా వేసి వేయించాలి. ఆ తర్వాత కప్పు పెరుగు జత చేయాలి. ఇప్పుడు గ్రైండ్ చేసుకున్న చికెన్ మిశ్రమ, తగినంత ఉప్పు వేసి చిన్న మంటపై కలుపుతూ ఉడికించాలి లేదా పొయ్యి మీద ఇనుప పెనం పెట్టి దాని మీద ఈ గిన్నె పెడితే మాడకుండా నిదానంగా ఉడుకుతుంది.
- ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయలు, మిగిలిన కొత్తిమీర, పుదీనాను నూనెలో కరకరలాడేలా వేయించి పెట్టుకోవాలి. హలీమ్ మొత్తం ఉడికి మంచి వాసన వస్తున్నప్పుడు నెయ్యి కలిపి మరికొద్దిసేపు ఉంచాలి. మొత్తం ఉడికి నూనె, నెయ్యి కలిపి పైకి తేలుతుండగా దింపేసి సర్వింగ్ బౌల్‌లోకి తీసుకోవాలి. ఆ తర్వాత వేయించిన ఉల్లిపాయ, కొత్తిమీర, పుదీనా, కొద్దిగా నెయ్యి వేసి నిమ్మరసం పిండి సర్వ్ చేయాలి. ❑

మటన్ మిశ్రమానికి తగినంత ఉప్పు కలిపి బాగా మెత్తగా ఉడికించాలి. దీన్ని పప్పుగుత్తి లాంటి దాంతో అప్పుడప్పుడూ కలుపుతూ మెత్తగా అయ్యేలా చేయాలి.

- గిన్నెలో నెయ్యి వేసి వేడి చేయాలి. జీడిపప్పు, బాదంపప్పులను అందులో వేసి వేయించి తీయాలి. ఆ తర్వాత తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. దీంట్లోనే గరంమసాలా వేసుకోవాలి.
- . మొత్తగా ఉడకబెట్టిన హలీమ్ మిశ్రమాన్ని ఇందులో వేసి సన్నని మంటపై ఉంచాలి. నెయ్యి పైకి తేలిన తర్వాత దించేయాలి. అంతే రంజాన్ స్పెషల్ హలీమ్ రెడీ.

## చికెన్ హలీమ్...



**కావాల్సినవి :** జోన్‌లెస్ చికెన్-500 గ్రా.. గోధుమర్వ-250 గ్రా. శనగపప్పు, బియ్యం-పిడికెడు చొప్పున, పచ్చిమిర్చి-ఐదు అల్లంవెల్లుల్లి మెద్ద-రెండు ఎంచాలు, పసుపు-అరచెంచా, కారం-రెండు చెంచాలు, గరంమసాలా-చెంచా, మిరియాల పొడి, శొంఠి పొడి-అర చెంచా చొప్పున, పోట్లీ మసాలా- చిన్న ప్యాకెట్, పుదీనా, కొత్తిమీర- అర కప్పు చొప్పున, ఉల్లిపాయలు-రెండు, లవంగాలు, యాలకులు-ఎనిమిది చొప్పున, దాల్చిన చెక్క-నాలుగు ముక్కలు, షాజీరా-రెండు చెంచాలు, పెరుగు, కప్పు, ఉప్పు తగినంత, నూనె-పావు కప్పు, నెయ్యి-ఐదు పెద్ద చెంచాలు.

**తయారీ :** కుక్కర్లో శుభ్రం చేసుకున్న చికెన్ ముక్కలు, శనగపప్పు, బియ్యం, అల్లంవెల్లుల్లి ముద్ద, నాలుగు చొప్పున యాలకులు, లవంగాలు, దాల్చి చెక్క, షాజీరా, సగం పుదీనా, రెండు పచ్చిమిర్చి, కొత్తిమీర వేయాలి. ఇందులో సగం చెంచా పసుపు జత చేయాలి. ఈ మిశ్రమంలో పోట్లీ మసాలా ఒక సన్నని వస్త్రంలో

## చెలిచిట్కా



లోహంతో తయారైన టీ వడపోసే ఫిల్టర్ వాడుతున్నారా? ఒక్కోసారి దాని రంధ్రాలు పూడిపోతాయి. అలాంటప్పుడు దాని స్టావు మంట మీద కాసేపుంచి గట్టిగా విదిలిస్తే చాలు శుభ్రమైపోతుంది. ❑

# కురులకు కో వాష్ ..


అందమైన, ఆరోగ్యకరమైన కురుల కోసం ఎన్నెన్నో చేస్తాం! నూనె, షాంపూ, కండిషనర్.. కుదిరినప్పుడ గల్లా హెయిర్ ప్యాక్‌లు. ఇన్ని చేసినా.. చాలామందికి అసంతృప్తే! మాటిమాటికీ షాంపూ చేస్తోంటే కురులేమో నిర్జీవంగా తయారవుతాయి. దీనికి పరిష్కా రమే.. 'కో వాష్'. తారలు మెచ్చుతోన్న ఈ విధానమేంటి?

- షాంపూ చేశాక కండిషనర్ రాయడం తెలుసు. కో వాషింగ్‌లో షాంపూ ఊసే ఉండదు. జుట్టు చిక్కుల్లేకుండా చేసి, నీటితో తడిపి, కుదుళ్ల నుంచి వెంట్రుక కొనల వరకు కండిషనర్ పట్టించాలి. అయిదు నిమిషాలు తలంతా మర్దనా చేసి, గోరు వెచ్చని లేదా చల్లటి నీటితో కడిగేయాలంతే! షాంపూ చేసినపుడు దానిలోని రసాయనాలు తల మీది నూనెగ్రంథులపై ప్రభావం చూపడమే కాదు వెంట్రుకలు పొడి బారేలానూ చేస్తాయి. కండిషనర్ తలను శుభ్రం చేయడమే కాదు సీబమ్‌ను కోల్పోకుండా చూస్తుంది. దీంతో జుట్టు పట్టుకుచ్చులా, మెరుస్తూ కనిపిస్తుంది.
- తేలికైన ప్రక్రియే కదూ! అయితే మీ కండిషనర్‌లో ఆల్కహాల్, సిలికాన్స్, సల్ఫేట్స్, పెట్రోలియం, మినరల్స్ లేకుండా చూసుకుంటేనే ప్రయోజనకరం. అలాగే కోవాషింగ్‌కి హెవీ ఆయిల్స్ లేనివి ఎంచుకోవాలి. దీన్ని అన్నిరకాల కురుల వాళ్లూ ప్రయత్నిస్తున్నా.. కర్లీ, సెన్సిటివ్ జుట్టుకి ఎక్కువ అనుకూలం. త్వరగా జిడ్డుగా మారే వెంట్రుకలైతే దీన్ని ప్రయత్నించొద్దు.
- అయితే షాంపూ అవసరం ఒక లేదన్న మాట.. అనుకుంటున్నారా? మీరు పొరబడ్డట్టే! కండిషనర్ షాంపూకి పూర్తిగా ప్రత్యా మ్నాయం కాదు.దాని వాడకాన్ని తగ్గంచడమే. రోజూ ముఖాన్ని శుభ్రం చేస్తున్నా.. స్క్రబ్ రూపంలో లోతైన శుభ్రం చేస్తుంటాం కదా! అలా షాంపూ లోతైన శుభ్రతకు తప్పనిసరి. ప్రతి రెండుసార్ల కోవాష్‌కు ఓ సారి తప్పక షాంపూ చేసుకుంటే సరిపోతుంది. ❑

# జ్ఞానజ్యోతుల సత్సంగం

ఆధ్యాత్మికం

జనన మరణాలనే సంసార చక్రం నుంచి జీవిని దూరంచేసి మోక్షాన్ని ప్రసాదించే మార్గాల్లో సత్సంగం ఒకటి. సాధూనాం దర్శనం పుణ్యం స్పర్శనం పాపనాశనం, సంభాషణం కోటి



తీర్థం వందనం మోక్షసాధనం అంటోంది శాస్త్రం. అందుకు నిదర్శనమీ పురాణ కథ. ఒకసారి మహర్షి సత్సంగం గొప్పతన మేంటని విష్ణుమూర్తి అడిగాడు. అది తెలియాలంటే దండకారణ్యం వెళ్లి అప్పుడే గుడ్డు నుంచి రాబోతున్న పక్షినడుగు' అన్నాడు. నారదుణ్ణి వెళ్లి దాన్ని అడిగేలోపు అది తేరిపార చూసి గిలగిల కొట్టుకుని చనిపోయింది. జరిగింది చెప్పగా'ఆశ్రమంలో ఆవు ఈనబోతోంది. ఆ లేగదూరనడుగు' అన్నాడు విష్ణుమూర్తి. దేవర్షి అడగబోతే అది కూడా ప్రాణం విడిచింది. ఈసారి 'మహారాజుకు కొడుకు పుట్ట బోతున్నాడు. ఆ బాలుణ్ణి అడుగు అన్నాడు. అయ్యో రాకుమారుడు కూడా చనిపోతాడేమోనని షభయం కలిగినా వెళ్లి అడిగాడు. 'మహర్షీ! ఈ ప్రశ్న రెండుసార్లడగావు. పక్ష పిల్ల, దూడ రూపాల్లో ప్రాణాలు వదిలాను. మీ సంభాషణ వల్ల నాకు మరో జన్మలేదని అర్థమైంది. సతసంగమేంటే సత్యం, శాశ్వతం, పరిపూర్ణం. ది అంతటా వెలుగులు నింపుతుంది' అంటూ నారద మహర్షికి నమస్కరించాడు. ❑

# కలిసి ఆడుకోనివ్వండి..

బాల్యం పిల్లల భవిష్యత్తుని నిర్ణయిస్తుందంటారు మానసిక నిపుణులు. అయితే, ప్రస్తుతం అపార్ట్‌మెంట్ల సంస్కృతి, చదువుల ఒత్తిడి.. వారిని తోటివారికి దూరంగా, గ్యాడ్జెట్లకు దగ్గరగా పెరిగేలా చేస్తున్నాయి. ఇది చిన్నారుల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది అని హెచ్చరిస్తున్నారు. అలాకాకుండా ఉండాలంటే..

- ఒంటరిగా ఉండే పిల్లలు ఎక్కువ పేచీలు పెడతారంటున్నాయి కొన్ని అధ్యయనాలు. వీలైనంతవరకూ వారి ఆటపాటలు ఒంటరిగా కాకుండా తోటివారితో కలిసి ఉండేలా చూసుకోండి. మీ పనులు పూర్తి చేసుకోవడానికి వారి చేతికి ఫోనులు ఇచ్చేయకండి. ఇరుగుపొరుగున ఉన్న పిల్లల తల్లుల తో కలిసి మీ గడు గ్గాయిలను ఆడించడా నికి సమయం కేటా యించుకోండి. ఇంటి పనుల నిర్వహణలోనూ ఈ పద్ధతిని పాటించడం వల్ల విసిగిపోకుండా ఉంటారు. తోట వారితో ఆడుకోవడం వల్ల చిన్నారులూ ఉత్సాహంగా ఉంటారు.
- పిల్లలు.. స్నేహితులు ప్రభావంతో మాట వినరనీ, చెడిపోతారనీ భావిస్తారు కొందరు తల్లిదండ్రులు. వారిని ఇంటికే పరిమితం



చేస్తుంటారు. దాంతో టివి, ఫోనులతోనే కాలక్షేపం చేసేస్తారు. ఇలా చేయడం వల్ల నలుగురిలో ఎలా ఉండాలో, సమస్య వచ్చినప్పుడు తోటివారితో ఎలా సర్దుకుపోవాలో వంటివి అర్థం కావు. మంచి చెడులు చెబుతూ.. చక్కటి స్నేహాన్ని అలవాటు చేయండి. మీరూ వారతో కబుర్లు చెబుతూ.. గమనించండి. అవన్నీ మీ భయాలే అని అర్థమవుతాయి.

- అతి జాగ్రత్తో, గారాబమో.. పిల్లలకి ప్రతిదీ వారి అవసరానికంటే ముందే అందించాలని తహతహలాడి పోతుంటారు కొందరు తల్లిదండ్రులు. దీనివల్ల భవిష్యత్తులో ప్రతి పనికీ ఇతరుల మీద ఆధారపడే తత్వం అలవాటయిపోతుంది. ఇది వారి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అలాకాకుండా నలుగురిలో కలవడం నేర్చుకుంటే.. ఎవరేం చేస్తున్నారో, తమ ఉట్టూ ఉన్న పరిస్థితులు ఏంటో అర్థం చేసుకుని ప్రతిస్పందించగలుగుతారు. తమ కాళ్లపై తాము నిలబడగల ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకుంటారు. ❑

# మొహాలిలో చెలరేగిన ఆర్సీబీ

## 24 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

**మొహాలి, ఏప్రిల్ 20:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 27వ మ్యాచ్‌గా జరిగిన ఆర్సీబీ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ మ్యాచ్‌లో ఆర్సీబీ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొహాలి వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ అదిరిపోయే ఆటతీరు చూపించింది. పంజాబ్‌కింగ్స్‌పై బౌలింగ్; ఫీల్డింగ్‌లోకూడా మెరుపులు మెరిసిన ఆర్సీబీ 24 పరుగుల తేడాతో సులువుగా విజయం సాధించింది. మ్యాచ్‌లో గెలిచే అవకాశం ఉన్నా పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లు తడబడటంతో చేజార్చుకున్నారు. జట్టులో ఇద్దరు టాప్ ఆర్డర్ బ్యాటర్లు లేనిపరుగు కోసం ప్రయత్నించి రనౌట్ అయ్యారు. పేసర్ మహ్మద్‌సిరాజ్ నాలుగు వికెట్లు తీసి ఆర్సీబీ విజయంలో క్రియాశీలకంగా నిలిచాడు. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు జట్టు 174 పరుగులుచేయగా పంజాబ్‌కింగ్స్‌టీమ్ 18.2 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌట్ అయింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ బెంగళూరు టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. జట్టులో ఓపెనర్ డుప్లెసిస్ 84 పరుగులుచేసాడు. 56 బంతుల్లో ఐదు ఫోర్లు, ఐదుసిక్స్‌లు బాదాడు. తాత్కాలిక కెప్టెన్ విరాట్‌కోహ్లీ 59 పరుగులుచేసాడు. 47 బంతుల్లో ఐదు ఫోర్లు ఒకసిక్స్‌సాధించాడు. ఇద్దరూ మొదటి వికెట్‌కు 137 పరుగులుచేసినా తర్వాత వచ్చిన బ్యాటర్లు మాక్స్‌వెల్ పరుగులు బోణీచేయలేదు. దినేశ్‌కార్తీక్ ఏడు, లూమర్ ఏడు పరుగులుచేసారు. షబాజ్ అహ్మద్ ఐదుపరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. బెంగలూరు 174 పరుగులతోనే సరిపెట్టుకుంది. పంజాబ్‌కింగ్‌స బౌలర్లలో హర్‌ప్రీత్ రెండు, అర్షదీప్ ఎలిస్, చెరోవికెట్‌తీసారు.





# ఐపిఎల్‌లో కోహ్లీ అరుదైన రికార్డు

మొహాలి: ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ అరుదైన రికార్డు నమోదుచేసాడు. పంజాబ్‌కింగ్స్‌తో మొహాలి వేదికగా గురువారంజరిగిన మ్యాచ్‌లో 47 బంతులతో కోహ్లీ ఐదుఫోర్లు ఒకసిక్స్‌సాయంతో 59 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌కి ఆర్సీబీ కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన కోహ్లీ ఓపెనర్ డుప్లెసిస్84 పరుగులతోకలిసి తొలివికెట్‌కు 137 పరుగులు భాగస్వామ్యం కూడా తెచ్చాడు. దాంతో ఫస్ట్‌బ్యాటింగ్‌చేసిన బెంగళూరు టీమ్ నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసింది. మ్యాచ్‌లో హాఫ్‌సెంచరీ నమోదుచేసిన కోహ్లీ ఐపిఎల్‌లో 100 సార్లు 30కిపైగా స్కోరుచేసిన తొలిప్లేయర్‌గా నిలిచాడు. 2008 నుంచి ఐపిఎల్ జరుగుతుంటే ఈ 16 ఏళ్లలో ఏప్లేయర్‌కి కూడా ఈరికార్డుసాధ్యంకాలేదు. సుదీర్ఘ ఐపిఎల్ కెరీర్‌లో 229 మ్యాచ్‌లు ఆడిన విరాట్‌కోహ్లీ 129.63 స్ట్రైక్‌రేట్‌తో 6903 పరుగులుచేసాడు. ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాటర్‌గా కూడా కోహ్లీ రికార్డు సాధించాడు. 2008నుంచి ఆర్సీబీ టీమ్‌కి విరాట్‌కోహ్లీ ఆడుతున్నాడు. ఇలా ఒకే జట్టుకి 16 ఏళ్లపాటు ఆడిన ఏకైక ప్లేయర్‌గా ఇప్పటికే కోహ్లీకొనసాగుతున్నాడు. ఆర్సీబీ తరపున ఐదు సెంచరీలు బాదిన కోహ్లీ 603 ఫోర్లు, 229 సిక్సర్లు కొట్టాడు. అలాగే బౌలింగ్‌చేసి నాలుగు వికెట్లు కూడా తీయడం కొసమె రుపు.కానీ బెంగళూరు టీమ్‌కి టైటిల్‌ని మాత్రం అందించ లేక పోయాడు.



# సిఎస్కేతో అమీతుమీకి సన్‌రైజర్స్ సిద్ధం

## నేడు చేపాక్ స్టేడియంలో 29వ ఐపిఎల్ మ్యాచ్

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి పాలయిన సన్‌రైజర్స్‌జట్టు మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. శుక్రవారం చెన్నైలో చేపాక్‌మైదానం వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. రెండు వరుసోటములతో టోర్నీని ప్రారంభించిన సన్‌రైజర్స్ తర్వాత పంజాబ్‌కింగ్స్, కెకెఆర్‌జట్లను ఓడించింది. సొంతగడ్డపై ముంబయి ఇండియన్స్‌తోమ్యాచ్‌ను వైఫల్యాలతో చేజార్చుకుంది. ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ పటిష్టంగా కనిపిస్తోంది. ఇరుజట్లమధ్య హోరాహోరీ పోరు తప్పేలాలేదు. సన్‌రైజర్స్ జట్టులో స్టార్ ఆటగాళ్లు మొత్తం ఫామ్‌లోకి రావడం కలిసొచ్చే అంశం. పేలవ బౌలింగ్, మిడిలార్డర్ వైఫల్యం కనిపిస్తోంది. ముంబయితోమ్యాచ్‌చివరిలో ధారాళంగా పరుగులిచ్చుకోడం, బ్యాటింగ్‌చివరిలో ధీటుగా ఆడలేకపోవడం సన్‌రైజర్స్ కొంపముంచింది. జమ్ము ఎక్స్‌ప్రెస్ ఉమ్రాన్‌మాలిక్ రీ ఎంట్రీ ఇస్తున్నాడు. యార్కర్ల కింగ్ నటరాజన్‌పై వేటు పత్వదు.చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలం కావడంతో లోకల్‌భాయ్ వాషింగ్టన్‌సుందర్, మాయంక్ మార్కండేలు కొనసాగుతారు.నటరాజన్‌కు కూడా ఇది హోంగ్రౌండ్ అయినా పేలవమైన ఫామ్ఉండటం సమస్యగా మారింది నట్టూను కొనసాగిస్తే ఉమ్రాన్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. బౌలింగ్‌లో భువీ ఒక్కడే రాణిస్తున్నాడు. మార్కోజాన్సెన్ వికెట్లు తీసినా పరుగులు ఇచ్చేస్తున్నాడు. మయాంక్ మార్కండే గత మ్యాచ్‌లో ఒక్కవికెట్‌కూడా తీయలేదు. మయాంక్ అగర్వాల్ కూడా ఫామ్‌లోకి రావడంతో బ్యాటింగ్‌లో మార్పులు ఉండకపోవచ్చు. టాప్ ఐదు బ్యాటర్లలో ఏ ముగ్గురురాణించినా సన్‌రౌజర్స్‌కు తిరుగు ఉండదు. మయాంక్ అగర్వాల్, హ్యారిబ్రూక్, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్‌క్రమ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్, మార్కోజాన్సెన్, వాషింగ్టన్‌సుందర్, మయాంక్ మార్కంటే భువనేశ్వర్‌కుమార్ ఉమ్రాన్‌మాలిక్, టి టనరాజన్‌లుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అబ్దుల్ సమద్ కొనసాగుతాడు.

# బ్యాటింగ్ వైఫల్యమే ఓటమిని శాసించింది

## పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శామ్‌కరన్



**మొహాలి:** బ్యాటింగ్‌లో వైఫల్యంతోపాటు వర్షం వస్తున్నదన్న ఆలోచనతో మ్యాచ్‌లో తమ పతనం శాసించిందని పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ సామ్ కరన్ అన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో పేలవమైన బ్యాటింగ్‌తోపంజాబ్‌కింగ్స్ 24 పరుగులతేడాతో ఓటమిపాలయింది.మ్యాచ్ తర్వాత ఓటమి గల కారణాలను సామ్‌కరణ్ వెల్లడించాడు. కోహ్లీ, ఫాప్‌డుప్లెసిస్‌లు అద్భుత బ్యాటింగ్‌చేసారని కొనియాడాడు.మేం అద్భుతంగానే బౌలింగ్‌చేసాం. కానీ కోహ్లీ డుప్లెసిస్‌లు అసాధారణ బ్యాటింగ్‌చేసారు. అయితే మేం వారిని తక్కువ స్కోర్‌కే పరిమితంచేసాం. కానీ పేలవ బ్యాటింగ్‌తో ఓటమి పాలయ్యాం. ఆర్సీబీ బౌలర్లు మంచి బౌలింగ్‌చేసారు. దాంతో మేం వెంటవెంటనే వికెట్లు కోల్పోయామని రెండురనౌట్లు కూడా మా విజయావకాశాలను దెబ్బతీసాయని శామ్‌కరన్ చెప్పాడు. దీనికితోడు వర్షం వస్తుందన్న భయం కూడా ఓటమిని శాసించిందని వికెట్ బాగున్నప్పటికీ ప్రనాళికలకు తగ్గట్లు బ్యాటింగ్‌చేయలేకపోయామన్నాడు. మా బ్యాటింగ్‌తీరును విశ్లేషించుకోవాలని అన్నాడు. శనివారం ముంబైతో జరిగే మ్యాచ్‌తో మా సత్తాచూపిస్తామని, అక్కడ ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నామని, ముంబయి వికెట్ మా బౌలింగ్‌కు సరిపోతుందని శామ్‌కరన్ చెప్పాడు.

# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్‌కు ఆసీస్‌జట్టు ఖరారు



**మెల్‌బోర్న్:** ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్, యాషెస్ సిరీస్‌లో మొదటి 2 టెస్టులకోసం ఆస్ట్రేలియా సెలక్టర్లు 17 మందితోకూడిన జట్టునుప్రకటించారు. ఓవల్ వేదికగా జూన్ ఏడున ప్రారంభం కానున్న ప్రపంచ టెస్ట్ ఫైనల్‌కోసం ఎంపికచేసిన జట్టులో డేవిడ్ వార్నర్‌కు చోటు దక్కింది. గత ఫిబ్రవరిలో భారత్‌తో జరిగిన టెస్టుసిరీస్‌లో వార్నర్ మోచేతికి గాయం అయింది. ఆ గాయంనుంచి కోలుకున్న వార్నర్ ఇపుడు ఐపిఎల్‌లో వాడుతున్నాడు. మిచెల్‌మార్ష్, రెన్‌షాలకు కూడా స్థానం లభించింది. తల్లి అనారోగ్యంకారణంగా భారత్‌తో టెస్టుసిరీస్‌మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన పాట్‌కమిన్స్ భారత్‌తో జరగనున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆసీస్‌కు కెప్టెన్సీ తీసుకున్నాడు. ఆల్‌రౌండర్ మిచెల్‌మార్ష్‌ను నాలుగేళతర్వాత తొలిసారి టెస్టులకు ఎంపికచేసారు. గాయాలతో సతమతం అయిన మార్ష్ ఇటీవ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటడంతో డబ్ల్యుటిసి ఫైనల్‌తోపాటు యాషెస్ తొలిరెండు టెస్టులకోసం ప్రకటించిన జట్టులో ఉన్నాడు. అందరూ ఊహించినట్లే ప్రధాన ఆటగాళ్లను ఫైనల్‌కు ఆసీస్ ఎంపికచేసింది. డేవిడ్ వార్నర్, ఉస్మాన్‌ఖ్వాజాకు బ్యాటకప్ ఓపెనర్‌గామార్కస్ హ్యారీస్‌ను ఎంపికచేసారు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌తోపాటు మిచెల్‌మార్ష్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్‌బోలాండ్‌రూపంలోనలుగురు పేసర్లను ఎంపికచేసారు. కామెరాన్‌గ్రీన్, మిచెల్‌మార్ష్‌లాంటి ఆల్‌రౌండర్లతోపాటు నాథన్ లియన్, టాడ్‌మర్ఫీరూపంలో ఇద్దరుస్పిన్నర్లకు సైతం ఛాన్స్ ఇచ్చింది. జట్టులో ప్యాట్‌కమిన్స్ కెప్టెన్‌గా ఉంటాడు. స్కాట్ బోలాండ్, అలెక్స్‌కేరీ, కామెరాన్‌గ్రీన్, మార్కస్ హారీస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్‌హెడ్, జోష్ ఇంగ్లీస్, ఉస్మాన్‌ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియాన్, మిచెల్‌స్టార్క్, టాడ్‌మర్ఫీ, మాథ్యూరెన్‌షా, స్టీవ్‌స్మిత్ మిచెల్ స్టార్క్ డేవిడ్ వార్నర్లు జట్టులో ఉంటారు. భారత్‌తో టెస్టు ముగిసిన తర్వాత జూన్ 16నుంచి 20 తేదీల్లో తొలిటెస్టు జరుగుతుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ఈమ్యాచ్ ఉంటుంది. జూన్ 28 నుంచి జులై 2 తేదీలమధ్య లార్డ్స్‌వేదికగా రెండోటెస్టు ఉంటుంది. ఈ రెండుటెస్టులకు కూడా ఈ 17 మంది ఆటగాళ్లే ఉంటారు. యాషెస్ సిరీస్‌లో చివరిమూడు టెస్టులు హెడింగ్లీ,ఓల్డ్‌ట్రాఫర్డ్, ది ఓవల్ వేదికగా జరుగుతాయి.

# రెండోసారి తండ్రి అయిన సఫారీ మాజీక్రికెటర్

**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జాక్వెస్ కలిస్ రెండోసారి తండ్రి అయ్యాడు. భార్య చార్లీన్ పండంటి పాపాయికి జన్మనిచ్చింది. 47 ఏళ్ల కలిస్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించాడు. అందమైన అమ్మాయిని పరిచయం చేస్తున్నా చోలే గ్రేస్ కలిస్ ఈ ఉదయం 8.37 గంటలకు జన్మించింది. మాచిన్నారి రాకుమారి 2.88 కిలోల బరువుతో పుట్టింద.ఇ ఇప్పటికే తానుడాడీ చేతిని పట్టేసుకుంది. తల్లీకూతురు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. జోషీకితన చిట్టిచెల్లెలు ఎంతో నచ్చింది. మా హృదయాలు ఆనదంతంతో ఉప్పొంగుతున్నాయని కలిస్ ట్వీట్‌చేసాడు. తన భార్య కూతురితో కలిసి దిగిన ఫోటోలను అభిమానులకు పోస్టుచేసాడు. మరో రెండువారాల్లో మేం నలుగురుసభ్యులున్న ఫ్యామిలీగా మారుతున్నట్లు చెప్పాడు. తనభార్యకుమారుడితోకలిసి దిగినఫోటో ఇప్పటికే ఇన్‌స్టాలో పోస్టుచేసాడు. ఇప్పటికే కలిస్ దంపతులకు జోషువా హెన్నీ కలిస్ అనే కుమారుడున్నాడు.



# రెండో ఆపిల్ స్టోర్‌ను ప్రారంభించిన టిమ్ కుక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఆపిల్ భారత్‌లో రెండు అధీకృత విక్రయశాలను గురువారం ప్రారంభించింది. సిఇఒ టిమ్ కుక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేడ్రే బ్రియాన్‌తో కలిసి వినియోగదార్లకు స్వాగతం తెలిపారు. కుక్‌తో సెల్ఫీలు దిగేందుకు, ఆటోగ్రాఫ్‌లు తీసుకునేందుకు కస్టమర్లు పోటీ పడ్డారు. ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ఆపిల్ బికెసి పేరిట తొలి స్టోర్‌ను ఏప్రిల్ 18న ప్రారంభించిన విషయం విదితమే. ఢిల్లీ స్టోర్‌ను ఆపిల్ సాకేత్‌గా వ్యవహరిస్తున్నారు. దీన్ని సెలెక్ట్ సిటీ వాక్ మాల్‌లో ఏర్పాటు చేశారు. ఆపిల్ బికెసి తో పోలిస్తే ఢిల్లీలోని స్టోర్ విస్తీర్ణంలో సగం మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఆపిల్ సాకేత్‌లో 70 మంది నిపుణులైన ఆపిల్ ప్రతినిధులు కస్టమర్లకు సేవలు అందించనున్నారు. వీరు 18 రాష్ట్రాలకు చెందినవారు. అందరూ కలిసి మొత్తం 15 భాషల్లో మాట్లాడగలరు. స్టోర్ల ప్రారంభం నిమిత్తం ఏప్రిల్ 17నే భారత్ చేరుకున్న టిమ్ కుక్ మంగళవారం ఆపిల్ బికెసిని ప్రారంభించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ విపణి అయిన భారత్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు కుక్ తెలిపారు. దేశంలోని తమ కాంట్రాక్టు తయారీదార్ల వద్ద ఉద్యోగుల సంఖ్యను పెంచి 2 లక్షలకు చేర్చాలని ఆపిల్ నిర్ణయించినట్లు సమాచారం. తమ విడిభాగాల తయారీ సంస్థలను భారత్‌లో విస్తరించేందుకు ప్రభుత్వ మద్దతును టిమ్ కుక్ కోరినట్లు తెలిసింది. గత 15యేళ్లలో తమ వ్యాపారానికి చైనా ఎంత సహాయపడిందో, అదే తరహాలో భారత్ మార్కెట్ తమకు కలిసి వస్తుందని ఆపిల్ భావిస్తోంది.



# మైక్రోబ్లాగర్ 'కూ' లోనూ 30% ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** ఇప్పటి వరకు ఎలాన్ మస్క్ యాజమాన్యం లోని అమెరికా దిగ్గజ మైక్రో బ్లాగర్ ట్విట్టర్ వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి దీని భారత పోటీదారైన కూ కి కూడా వచ్చింది. వివరాల్లోకి వెళితే, దాదాపు మూడేళ్ల కిందట ప్రారంభమైన భారతీయ మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ కూ కష్టాలను ఎదుర్కొంటోంది. ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో నష్టాలు, నిధులు సేకరణలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే చేసేది లేక మూడో వంతు మంది ఉద్యోగులను తొలగించిది. ఈ నిర్ణయం వల్ల దాదాపు 260 మంది ప్రభావితమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గ్లోబల్ సెంటిమెంట్ వృద్ధి కంటే సామర్థ్యంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తుందని కూ ప్రతినిధి వెల్లడించారు. అయితే ప్రస్తుతం తొలగించబడిన ఉద్యోగులకు పరిహారం ప్యాకేజీతో పాటు, ఆరోగ్య ప్రయోజనాలు, కొత్త ఉద్యోగం కనుగొనేందుకు కంపెనీ మద్దతునిస్తోంది. సవాళ్లున్న పరిస్థితుల్లో సామర్థ్యాన్ని పెంచుకుంటూ ముందుకు సాగాలని ఈ భారతీయ సంస్థ భావిస్తోంది. గత సంవత్సరం ట్విట్టర్ కంపెనీని ఎలాన్ మస్క్ కొనుగోలు చేశాక భారీ మార్పులను ప్రవేశపెట్టారు. దీంతో చాలా మంది తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వచ్చింది. ఆ సమయంలో మాజీ ట్విట్టర్ ఉద్యోగులను నియమించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నమంటూ కూ సహ వ్యవస్థాపకుడు మయాంక్ బిదావత్కా ప్రకటించారు. అయితే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా తలకిందులయ్యాయని తెలుస్తోంది. దేశీయ మెసేజింగ్ మైక్రో బ్లాగర్ ప్రస్తుతం 6 కోట్ల డౌన్‌లోడ్‌లు ఉన్నాయని పేర్కొంది. వీలైనంత త్వరగా కంపెనీ లాభాల్లోకి రావాలని ప్రయత్నిస్తోంది. ఇతర సోషల్ మీడియా కంపెనీల్లో ఒక యూజర్‌కి అత్యధిక ఆదాయాన్ని కలిగి ఉన్న కంపెనీ తమదేనని పేర్కొన్నారు.




# వాణిజ్యం

## ఐటి మేజర్ స్టాక్స్ పతనం

**ముంబై, ఏప్రిల్ 20:** ఇటీవల ఐటిమేజర్లు టిసిఎస్, ఇన్ఫోసిస్ తమ నాలుగో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక మందగమనం ప్రభావం, సవాళ్లను ఈ ఫలితాలు చూపాయి. పైగా ఈ కంపెనీలకు అమెరికా, యూరప్ మార్కెట్ల నుంచే దాదాపు 95 నుంచి 97 శాతం ఆదాయం వస్తోంది. ఈ నెల 18 వరకు స్టాక్ ధరలను పరిశీలిస్తే గత యేడాదిలో ఇన్ఫోసిస్ స్టాక్ 22శాతం పతనం కాగా, టిసిఎస్ స్టాక్ దాదాపు 11 శాతానికి పైగానే పతనమైంది. ఈ క్రమంలో ఇతన ఐటి దిగ్గజాలను గమనిస్తే విప్రో 32శాతం, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు 4శాతం, టెక్ మహీంద్రా కంపెనీ షేర్లు 24శాతం మేర పతనమయ్యాయి. ఇలా టెక్ రంగంలోని పెద్ద కంపెనీల షేర్లు భారీ నష్టాలను ఇన్వెస్టర్లకు అందిస్తున్నాయి. ఈ క్రమంలో మిడ్ క్యాప్ ఐటి కంపెనీలు మాత్రం భారీ రాబడులను అందించాయి. ప్రధానంగా ఈ విభాగంలోని సిగ్నిటీ టెక్నాలజీస్ గడచిన 12 నెలలకాలంలో దాదాపు 68శాతానికిపైగా రాబడిని అందించి టాప్ గెయినర్‌గా నిలిచింది. గత సంవత్సరం ఏదో రోజున రూ.452.25గా ఉన్న ఈకంపెనీ షేర్లు ఏప్రిల్18న రూ.761.85 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో డి-లింక్ 64.50 శాతం, కెపిఐటి టెక్నాలజీస్ 57.90 శాతం, యాక్సెల్య సొల్యూషన్స్ ఇండియా 51.50 శాతం, న్యూక్లియస్ సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 35.20శాతం, సొనాటాసాఫ్ట్‌వేర్ 35.20 శాతం చొప్పున లాభపడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద ఐటి సంస్థల నుంచి వచ్చే ఆదాయాల్లో మృధుత్వం కారణంగా దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహంలో భాగంగా ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను నిఫ్టీ ఐటి, ఐటి ఇటిఎఫ్‌లతో సహా ఐటి రంగంలోని ఇతర ఎంపికల్లోకి మార్చడాన్ని పరిగణించవచ్చని ట్రేడ్‌ప్లస్ సిఇఒ తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో గందరగోళాలు ఉన్నప్పటికీ రాను న్న కాలంలో కంపెనీ షేర్లు మెరుగైన పనితీరును కనబరుస్తాయని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి తరుణంలో దేశీయ మార్కెట్‌పై దృష్టిసారించే మిడ్‌క్యాప్ ఐటి సంస్థల్లో పెట్టుబడి భవిష్యత్తులో మంచి ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు.



# కాగ్నిజెంట్ వేతనాల పెంపు..

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** కొత్త యేడాది ఉద్యోగులు కంపెనీలు జీతాల పెంపుపై ఎలాంటి ప్రకటన చేస్తాయా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అమెరికా, యూరప్‌లో ఆర్థిక సంక్షోభం కారణంగా ప్రముఖ భారతీయ ఐటి సర్వీస్ కంపెనీలన్నీ క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా, టిసిఎస్, ఇన్ఫోసిస్ సంస్థలు బెంచ్ ఉద్యోగుల సంఖ్య పెరగడాన్ని పెద్ద సమస్యగా చూస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని టెక్ కంపెనీలు మాత్రం ఉన్న ఉద్యోగులనే ఇంటికి పంపుతున్నాయి. అయితే ఇండియన్ ఐటి సంస్థలు మాత్రం ఇప్పటి వరకు అలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కాగ్నిజెంట్, తమ వద్ద పనిచేస్తున్న 3,00,000 మందికిపైగా ఉద్యోగులకు తక్షణమే జీతాలు పెంచబోతున్నామని కాగ్నిజెంట్ సిఇఒ రవికుమార్ తెలిపారు. అయితే ఇక్కడ మరో ఇబ్బంది ఏమిటంటే, అమెరికా దిగ్గజం యాక్సెంచర్ లేఆఫ్ ప్రకటన చేసింది. ఈ భారీ తొలగింపుల ప్రకటనలో ఎవరిని కంపెనీల ఇంటికి పంపుతుంది. ఎవరిని ఉంచుతుందని ఆందోళన చేస్తున్నారు. కానీ ఒక విధంగా జీతాల పెంపు ప్రకటన ఆందోళనకర ఆర్థిక పరిస్థితుల్లో ఊరటనిచ్చే ప్రకటనేనని కొంత మంది టెక్కీలు భావిస్తున్నారు. గడచిన 18 నెలల కాలంలో జీతాలను పెంచడం ఇది మూడోసారి కావడం విశేషం. కాగ్నిజెంట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ రెబెకా ష్మిత్ తన పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత వేతన పెంపు ప్రకటన వచ్చింది. ఈ క్రమంలో కంపెనీ అట్రిషన్ రేటు నాలుగవ త్రైమాసికంలో 28శాతం నుంచి 26శాతానికి తగ్గింది.




# పవార్‌తో అదానీ భేటీ

**ముంబై, ఏప్రిల్ 20:** వ్యాపారి గౌతమ్ అదానీ ఎన్సీపీ చీఫ్ శరత్ పవార్‌ను కలిశారు. వీరిద్దరూ ముంబైలోని పవార్‌కు చెందిన సిల్వర్ ఓక్ రెసిడెన్సీలో కలిశారు. అయితే ఈక్రమంలో వారిద్దరి మధ్య దాదాపు చర్చలు రెండు గంటల పాటు కొనసాగాయి. అసలు ఇందులో ఏం చర్చించారనే దానిపై దేశవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పవార్ అదానీ గ్రూప్‌కు అనుకూలంగి కీలక వ్యాఖ్యలు చేశారు. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు తాను వ్యతిరేకం కాదని అంటూనే సుప్రీంకోర్టుతో కమిటీ ఉంటే మంచిదంటూ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలవడం అటు రాజకీయంగానూ, ఇటు వ్యాపార వర్గాల్లోనూ ఆసక్తి కొనసాగుతోంది. ఇద్దరి మధ్య సమావేశం ఎందుకు జరిగిందో ఇంకా తెలియరాలేదు. గతంలో ప్రతిపక్షాలు టాటా–బిర్లాలను టార్గెట్ చేసేవని, ప్రస్తుతం అంబానీ–అదానీలపై ప్రస్తుతం వ్యాఖ్యలు చేస్తున్నారంటూ కామెంట్ చేశారు. అయితే దేశాభివృద్ధిలో టాటా, బిర్లాలు ఎంతగా తోడ్పడ్డారనే విషయం ప్రస్తుతం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకు అదానీ–అంబానీ గ్రూప్ షేర్లను వాడుతున్నారని తెలిపారు. అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ పెట్రో కెమికల్స్, ఇతర రంగాల్లో గణనీయమైన కృషి చేయగా, అదానీ గ్రూప్ పవర్, ఇతర రంగాల్లో చాలా కృషి చేసిందన్నారు. అయితే వీరు చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే సరైన సాక్ష్యాలతో రుజువు ప్రజాస్వామ్యంలో అవకాశం ఉండగా, ఎలాంటి ఆధారాలు చూపకుండా నిందించడం సరికాదన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకే అదానీకి వ్యతిరేకంగా హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్టును కాంగ్రెస్ పట్టుకుందన్నారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. దీంతో మూడు రోజులు వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఆరంభంలో లాభాల్లో దూసుకెళ్లిన సూచీలు తర్వాత అమ్మకాల ఒత్తిడితో చతికిలపడ్డాయి. చివరి వరకు ఊగిసలాట ధోరణిలోచలించాయి. చివరికి సెన్సెక్స్ 64.55 పాయింట్లు లాభపడి 59,632.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.70 పాయింట్లు లాభపడి 17,624.45 వద్ద స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 10 పైసలు పెరిగి రూ.82.51 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి, విప్రో, టిసిఎస్, టైటాన్ షేర్లు పుంజుకున్నాయి. హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.